

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 03, ఏప్రిల్ 2026 | 16 పేజీలు

రైతన్నల ఆశలన్నీ మొక్కజొన్న పంట పైనే..
యుద్ధం ప్రభావంతో ..
సీడ్ కంపెనీల ముఖం చాటు
జిల్లా వ్యాప్తంగా 41400 వేల ఎకరాల్లో వంటసాగు
ఇప్పటికే పోలీసులను ఆశ్రయిస్తున్న రైతన్నలు

2 లో



మక్కరైతు కుదేలు..

చిట్యాల, ప్రభాతవార్త : అమెరికా ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభా వం దేశంలోని రైతన్నలపై పడింది. దేశానికి అన్నం పెట్టే రైతన్నలు పంటల దిగుబడులు రాక అనేక కష్టాల్లోకి కూరుకు పోయాయి. ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కున్న రైతన్నలపై రెండు దేశాల మధ్య జరుగు తున్న యుద్ధ ప్రభావం తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాపోతున్నారు. యాసంగిలో రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎగుమ తులు లేవనే సాకుతో వ్యాపారస్తులు ధరలను తగ్గించి ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నా రని రైతన్నలు దిగాలవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ లో రైతన్నలు సాగుచేసిన పత్తి పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఆశించిన మేరకు దిగుబడులు రాలేదు. సాగు చేసిన పంటలకు పెట్టు బడులు రాక మరింత ఆర్థిక భారం పడిందని రైతులు వాపోతున్నారు.

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త : హన్మకొండ జిల్లా వడ్డేపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయలో ఏసీబీ అధికారు లు గురువారం సోదాలు నిర్వహించారు. సబ్ రిజిస్టర్ 1,2 చాంబర్లో రికార్డులు పరిశీలిం చా రు. 20మంది డాక్యుమెంట్ రైటర్స్ 70 డాక్యు మెంట్లు పట్టుకొని లైన్ లో వుండగానే సోదాలు ప్రారంబించారు. 200 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ పూర్తి అయిన డబ్బులు ఇవ్వలేదని గత నాలుగు నెలల నుంచి డాక్యు మెంట్లు ఇవ్వకుండా సబ్ రిజిస్టర్లు వేధిస్తున్న ఆరోపణలు ఉన్నాయి.

2 లో

రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

సాయంత్రం నుండి రాత్రి 10గంటల వరకు సోదాలు..

ఏజెంట్లను, సబ్ రిజిస్టర్‌లను ప్రశ్నించినట్టు సంచారం..
పూర్తి విచారణ అనంతరమే అధికారులపై చర్యలు

2లో

ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించాలి

వరంగల్ సిటి ప్రభాతవార్త : ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి పరిష్కరిం చేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నా రు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దేశాయి పేటలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న మంత్రి

2లో

ఓకేనా నాన్న...!

అస్వస్థతకు గురైన విద్యార్థిని పట్ల కలెక్టర్ ఓదార్యం.. తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థిని పట్ల ఓదార్యం చాటు కున్నారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించేందుకు గురువారం జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ రాహుల్ శర్మ పరీక్ష రాస్తున్నగాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి భా పులే గురుకుల పాఠశాల విద్యార్థిని కీర్తన శ్వాస తీసుకోవడం కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంటనే విద్యార్థిని వ్యక్తిగత సిబ్బందిని ఇచ్చి ప్రభుత్వ వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

మక్క రైతు కుదేలు....

రైతన్నల ఆశలన్నీ మొక్కజొన్న పంట పైనే..

యుద్ధం ప్రభావంతో .. సీడ్ కంపెనీల ముఖం చాటు

జిల్లావ్యాప్తంగా 41400 వేల ఎకరాల్లో వంటసాగు

ఇప్పటికే పోలీసులను ఆశ్రయిస్తున్న రైతన్నలు

చిట్యాల, ప్రభాతవార్త : అమెరికా ఇరాన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం దేశంలోని రైతన్నలపై పడింది. దేశానికి అన్నం పెట్టే రైతన్నలు పంటల దిగుబడులు రాక అనేక కష్టాల్లోకి కూరుకుపోయాయి. ఆర్థిక సంక్షోభంలో ఇరుక్కున్న రైతన్నలపై రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావం తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని వాపోతున్నారు. యాసంగిలో రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎగుమతులు లేవనే సాకుతో వ్యాపారస్తులు ధరలను తగ్గించి ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నా రని రైతన్నలు దిగాలవుతున్నారు. జిల్లావ్యాప్తంగా ఖరీఫ్ లో రైతన్నలు సాగుచేసిన పత్తి పంటలు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఆశించిన మేరకు దిగుబడులు రాలేదు. సాగు చేసిన పంటలకు పెట్టుబడులు రాక మరింత ఆర్థిక భారం పడిందని రైతులు వాపోతున్నారు. గత ఏడాది మిర్చి పంటలకు ఆశించిన మేరకు ధర లభించకపోవడంతో ఈసారి మిర్చి పంటల విస్తీర్ణాన్ని రైతులు తగ్గించారు. తగ్గించిన మిర్చి పంటలకు సైతం నల్లి దాటికి పంటలు దెబ్బతిన్నాయి. తదనంతరం పత్తి పంటలను తొలగించిన రైతన్నలు వ్యాసంగి కోసం మొక్కజొన్న పంటలను సాగు చేశారు. జిల్లావ్యాప్తంగా 41400 ఎకరాల్లో మొక్కజొన్న పంటను రైతులు సాగుచేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉండగా మండల వ్యాప్తంగా 9700 ఎకరాల్లో వివిధ రకాల మెయిల్, ఫిమేల్ , లోకల్ మొక్కజొన్న విత్తనాలను వివిధ కంపెనీల ప్రతినిధులు ప్రచార ఆర్భాటాల తో విక్రయించారు. ప్రైవేటు కంపెనీల ప్రచారాలను నమ్మిన రైతన్నలు మొక్కజొన్నలను కొనుగోలు చేసి సాగు చేశారు. కొన్ని మెయిల్, ఫిమేల్ కంపెనీల ప్రతినిధులు ఉచితంగా మొక్కజొన్న విత్తనా లు ఇస్తామని, పెట్టుబడుల సైతం చెల్లిస్తామని నమ్మబలికి పంటల సాగు కు పురమాయించారు. నమ్మిన రైతన్నలు ఆరుగాలం కష్టపడి మొక్క జొన్న పంటలను పండించారు. పంటలు చేతికి వచ్చే సమయానికి ప్రైవే టు కంపెనీలు , కంపెనీల ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు యుద్ధం సాకుతో ముఖం సాటేయడంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమి ట్టాడుతున్నారు. దీంతో కొన్ని కంపెనీల విత్తనాలను సాగుచేసిన రైతులు పోలీస్ స్టేషన్ లను ఆశ్రయించారు. ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా కంపెనీలు చేతులు ఎత్తేసారని, తమకు న్యాయం చేయాలని పోలీసులను రైతులు వేడుకుం టున్నారు. అయితే రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ ప్రభావంతో, కిరోసిన్, గ్యాస్, పెట్రోల్ కొత్త వల్ల పంటల ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయని, రైతన్నలను మాయమాటలతో కంపెనీల ప్రతినిధులు మభ్యపెట్టడం పరిపాటిగా మారింది. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మొక్కజొన్న పంటలన్నీ కోతకు వచ్చాయి. కొంతమంది రైతులు పంటలను కోసి చేళ్లలోనే వదిలివేశారు. అయితే కంపెనీ లకు సంబంధించిన ప్రతినిధులు, డిస్ట్రిబ్యూటర్లు రైతుల వద్దకు వచ్చి పంటలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని రైతులు తెలిపారు. తుఫాను హెచ్చరికలతో పంటలు చేలలో ఉండడం తో రైతన్నలకు కంటిమీద కునుకు లేకుండా పోతుంది. కొన్ని కంపెనీలకు సంబంధించిన పంటలను స్వయంగా డిస్ట్రిబ్యూటర్ల ఆధ్వర్యంలో పంటలను పోసే షరతులు ఉన్నట్లు చెబుతున్నారు. మొక్కజొన్న కంకులు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి వచ్చినప్పటికీ కంపెనీల ప్రతినిధులు అడ్రస్ లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యుద్ధ ప్రభావం ఎవరి మీద పడబో దని, అలాంటి పరిస్థితులు గోచరించకుండా చర్యలు తీసుకోవాలని ప్రభు త్వాలు చెబుతున్నప్పటికీ ఆ స్థాయిలో చర్యలు చేపట్టకపోవడం విమర్శ లకు తావిస్తుంది. ఇంత తంతు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించు కోకపోవడం విమర్శలకు తావిస్తుంది. కంపెనీ ల, కంపెనీ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపి రైతులు ఉత్పత్తి చేసిన ప్రతి మొక్కజొన్న గింజలను కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని రైతన్నలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని వాపోతున్నారు.

ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించాలి

అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

దేశాయి పేటలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న మంత్రి

వరంగల్ సిటి ఎప్రిల్2 ప్రభాతవార్త : ప్రజల సమస్యలను గ్రామ స్థాయిలోనే గుర్తించి పరిష్కరించేందుకు గ్రామ సభలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నా రు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్వహించిన గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ కావేటి కవిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటికి తగిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నారని మంత్రి గుర్తుచేశారు.వథకాల అమలులో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని మంత్రి అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న సేవలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షిస్తూ,నిర్లక్ష్యం వహించే వారిపై చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.పట్టణాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, తడి-పొడి చెత్తను వేరు చేయాలని సూచించారు.శానిటేషన్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు.నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం వినూత్న సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుండటం ఆనందదాయకమని తెలిపారు.ముఖ్యంగా మహిళల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడే మహాలక్ష్మి పథకం, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు మహిళలకు ఉపయోగకరమని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా క్యాం టీన్లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సుల నిర్వహణలో అవకాశాలు కల్పిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ డా. సత్య శారద మాట్లా డుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళి కలో భాగంగా ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. మార్చి 6 నుండి 15 వరకు శానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహించామని, వాటర్ ట్యాంక్‌ల శుభ్ర పరిచే కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఏప్రిల్ 6 నుండి జూన్ 12 వరకు చేపట్టబోయే కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి,డి ఆర్ ఓ విజయలక్ష్మి, బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్,జడ్పీ సీఈఓ రామిరెడ్డి,సిఎంహెచ్ఓ డా. రాజారెడ్డి,డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, సమ్మయ్య (అడ్మిన్), ఎంహెచ్ఓ డా. రాజేష్, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓకేనా నాన్న...!

అస్వస్థతకు గురైన విద్యార్థిని పట్ల కలెక్టర్ ఓదార్యం

తన వాహనంలో ఆసుపత్రికి తరలించిన కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థిని పట్ల ఓదార్యం చాటు కున్నారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించేందుకు గురువారం జిల్లాలోని గణపురం మండలం చెల్పూర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలకు వెళ్లిన కలెక్టర్ రాహుల్ శర్మ పరీక్ష రాస్తున్నగాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి భా పులే గురుకుల పాఠశాల విద్యార్థిని కీర్తన శ్వాస తీసుకోవడం కోసం ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న కలెక్టర్ వెంటనే విద్యార్థిని వ్యక్తిగత సిబ్బందిని ఇచ్చి ప్రభుత్వ వాహనంలో ఆస్పత్రికి తరలించారు. అనంతరం విద్యార్థి చికిత్స పొందుతున్న చెల్పూర్ పిహెచ్సీకి వెళ్లి కీర్తన ఆరోగ్య వివరాలను ఓకేనా నాన్న అంటూ అడిగి తెలుసుకున్నారు. ఒక్కో ఏఎన్ఎం, ఆశను సహాయంగా ఏర్పాటు చేసి విద్యార్థి పరీక్ష పూర్తి చేసేంత వరకు వెంట ఉండి ఆశ్రమ పాఠశాలకు పంపించాలని ఆదేశిం చారు. అస్వస్థతకు గురైన విద్యార్థి పట్ల కలెక్టర్ రాహుల్ శర్మ చూపించిన మానవీయకోణం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

సాయంత్రం నుండి రాత్రి 10గంటల వరకు సోదాలు..

ఏజెంట్లను, సబ్ రిజిస్టర్‌లను ప్రశ్నించినట్టు సంచారం..

పూర్తి విచారణ అనంతరమే అధికారులపై చర్యలు

హన్మకొండ బ్యూరో. ప్రభాత వార్త : హన్మకొండ జిల్లా వడ్డేపల్లి సబ్ రిజిస్టర్ కార్యాలయలో ఏసీబీ అధికారులు గురువారం సోదాలు నిర్వహించారు. సబ్ రిజిస్టర్ 1,2 చాంబర్లో రికార్డులు పరిశీలించారు. 20మంది డాక్యూమెంట్ రైటర్స్ 70 డాక్యుమెంట్లు పట్టుకొని లైన్ లో వుండగానే సోదాలు ప్రారంబించారు. 200 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ పూర్తి అయిన డబ్బులు ఇవ్వలేదని గత నాలుగు నెలల నుంచి డాక్యుమెంట్లు ఇవ్వకుండా సబ్ రిజిస్టర్లు వేధిస్తున్న ఆరోపణలు ఉన్నాయి. నేరుగా రిజిస్ట్రేషన్ కు వెళ్లిన కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 45,500 రూపాయలు ఏజెంట్ల వద్ద ఏసీబీ అధికారులు పట్టుకున్న సమాచారం. కొంతమంది ఏజెంట్లకు సబ్ రిజిస్టర్ సూచన మేరకు 1లక్ష రూపాయలు మరియు 50,000 రూపాయలు ఇవ్వమని మెసేజ్ ఉన్నట్లు సోదాల్లో బయట పడ్డట్టు తెలిసింది. రాత్రి 10 దాటిన సోదాలు కొనసాగుతున్నాయి. ఇట్టి దస్తావేజుల విషయంలో అధికారులకు డాక్యుమెంట్ రైటర్ల మధ్య సామాజిక మాధ్యమాల్లో జరిగిన చర్చ అనుమానాస్పద వ్యవహారాల విచారణపై అనుమానాలు వ్యక్తం చేశారు. డాక్యుమెంట్ రైటర్ల వద్ద దొరికిన నగదు అనుమానస్పద దస్తావేజులు స్వాదీనం చేసుకున్నారు. విచారణ తధనంతరం సంబంధిత అధికారులపై శాఖపరమైన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

పవన సుతునికి పంచామృతాలు, పాలాభిషేకాలు

కొండగట్టులో ఘనంగా హనుమాన్ చిన్న జయంతి

15 వేల మందితో గిరి ప్రదర్శనలు

అంజన్న సన్నిధిలో వేలాదిగా దీక్షా స్వాముల మాల విరమణలు

మల్యాల/ ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో గురు వారం హనుమాన్ చిక జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహిం చారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక అలంకరణ జరిపి పంచామృత అభిషేకాలు నిర్వహించారు, అంతేకాకుండా శ్రీ స్వామి వారికి తమల ఆకు, పూల ఫల పండ్ల తో అలంకరించి విశేష పూజల నిర్వహించారు, జయంతి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం నుండే భక్తులు దర్శనాలకు బారులు తీరి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, మరోవైపు పౌర్ణమి పురస్కరించుకొని కొండ కింద గల ఆంజనేయ స్వామి విగ్రహం నుండి 15,000 మంది భక్తులతో 39 వ గిరి ప్రదక్షణ ఘనంగా నిర్వహించారు, గిరి ప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుండి భక్తులు దీక్ష స్వాములు మహిళలు కూడా పాల్గొన్నారు, శ్రీరామ జయ రామ నగర సంకీర్తన లతో వీరంతా కొండపైకి చేరుకుని స్వామివారి సన్నిధిలో దర్శనాలు చేసుకున్నారు, ఇదిలా ఉండగా జయంతి ఉత్సవాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, మూడు రోజులపాటు నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని నలుమూలల నుండి హనుమాన్ దీక్షలు స్వీకరించిన భక్తులు తమ దీక్షల విరమణకు అంజన్న సన్నిధికి భారీ సంఖ్యలో చేరుకుంటున్నారు, అంజన్న జయంతి రోజే మాల విరమణ చేసుకుంటే శ్రేష్టమని 11, 21, 31 రోజుల దీక్షలు చేపట్టిన భక్తులు మాల విరమణ కు అంజన్న సన్నిధిలో తమ మొక్కలు చెల్లించుకొని దీక్షలు విరమించేందుకు బాల స్వాములు, దీక్షలు చేపట్టి న స్వాములు పాదయాత్రలతో కొండగ ట్టుకు చేరుకుంటున్నారు, ఈ సందర్భంగా ప్రత్యేకించి ఏర్పాటు చేసిన మాల విరమణ కేంద్రంలో స్వామివారి సన్నిధిలో దీక్షలు నిర్వహించుకుంటున్నారు, కాగా జయంతికి వచ్చే భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, మంచినీరు అందిస్తున్న యి, వేల సంఖ్యలో భక్తులు కొండపైకి చేరుకోవడం తో కరీంనగర్ జగిత్యాల ప్రధాన మార్గాలన్ని రద్దీగా మారాయి, కొండపైన ఆల్నయలో కూడా భక్తుల రద్దీ తో ఆలయ పరిసరాలన్నీ రద్దీమయమ య్యాయి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టారు,

లేడీ డాన్ బారినుండి కాపాడాలని రైతు కుటుంబం వేడుకోలు

నల్లబెల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మహబూబాబాద్‌లో ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ పెట్టుకోవడం కోసం అప్పు తీసుకున్నందుకు వడ్డీలకు వడ్డీ చక్ర వడ్డీల పేరుతో మోసం చేసి నా భూమిని కాచేయడానికి ప్రయత్నిస్తూ నన్ను నా కుటుంబాన్ని వేధిస్తున్నదని, ఆమె వలన ఇదివరకే అనేక కుటుంబాలు వీధిన పడ్డాయనీ లేడీ డాన్ గా పేరొందిన మహిళనుంచి ప్రాణాపాయం ఉన్నదనీ ఆమె బారినుండి కాపాడాలని నల్లబెల్లి మండలం లెంకపల్లి గ్రామ యువరైతు కొనకటికి రమేష్ కుటుంబం సిపిఐ నేత చింతకింది కుమారస్వామిని డిహెచ్ పిఎస్ నాయకులు పరికి కోర్నేలులను కలిసి వినతిపత్రం అందజేశారు. 2024 జులైలో మహాబూబాబాద్ లో ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ పెట్టడానికి పెట్టుబడి కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్న క్రమంలో సిబిల్ స్కోర్ లేనందున బ్యాంకు ఋణం రాలేదన్నారు. బిజెపిలో ఉన్న తనకు బుధరావుపేటకు చెందిన తోటి కార్యకర్త గుజ్జా సురేష్ తన పిన్ని గుజ్జా సుజాత నర్సంపేట గారిని కలిస్తే తనకు తెలిసిన వారినుంచి అప్పు ఇప్పిస్తుందనీ చెప్పినందున సురేష్ తో కలిసి గుజ్జా సుజాత ఇంటికి వెళ్లి విషయం చెప్పగా తనకు తెలిసిన వ్యక్తి దగ్గర 10లక్షలు ఇప్పిస్తానని అందుకు స్థిరాస్తి మార్టిగేజ్ చేయాలని చెప్పిందన్నాడు. అందుకు ఒప్పుకొని తనపేర ఉన్న రెండు ఎకరాల పది గుంటల భూమిని జులై

2024లో నల్లబెల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో గౌరవెల్ళి విఘ్నేశ్వర రావు పేరు మీదా మార్టిగేజ్ చేయించుకొనీ కమీషన్ కింద లక్ష రూపాయలు, మార్టిగేజ్ ఫీజు కింద లక్ష రూపాయలు చూసుకుని ఎనిమిది లక్షలు మాత్రమే తనపేరు మీదా ఉన్న బ్యాంక్ అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేసిందన్నాడు. నెలకు 30వేల చొప్పున వడ్డీ కట్టించుకొంటూ రెండు నెలలకే మళ్ళీ పది లక్షల రూపాయలు కావాలని అప్పు ఇచ్చిన వ్యక్తి అడుగుతున్నాడనీ, నీ దగ్గర డబ్బు లేకపోతే వేరే వ్యక్తి దగ్గర 20 లక్షల రూపాయలు ఇప్పిస్తా పది లక్షలు బాకీ పోతే ఇంకో పది లక్షలు తీసుకోవచ్చన్నది. అందుకోసం మార్టిగేజ్ రిలీజ్ చెసుకొని పట్టా భూమిని ట్రాన్స్ ఫర్ చేయాలని ఒత్తిడి తెచ్చింది. గత్యంతరం లేక అందుకు ఒప్పుకుంటే సెప్టెంబర్ 2024 లో మళ్ళీ తహిసిల్దార్ ఆఫీసుకు వచ్చి మార్టిగేజ్ రిలీజ్ చేసి అదే గౌరవెల్లి విఘ్నేశ్వర రావు పేరు మీదా, పట్టా ట్రాన్స్ఫర్ చేయించుకొన్నారు. మళ్లీ కమీషన్ కింద, రిజిస్ట్రేషన్ ఫీజు కింద రెండు లక్షలు ఉంచుకుని ఎనిమిది లక్షలు మాత్రమే ఇచ్చి 20లక్షలకు 6 రూపాయల వడ్డీ చొప్పున నెలకు 1,20,000/చెల్లించాలనీ తర్వాత కండీషన్ పెట్టి ఇప్పుడు వడ్డీలు పెనాల్టీలనీ నేను కట్టిన సుమారు 9 లక్షలు పోగా ఇంకా 68 లక్షలు ఇవ్వాలనీ లేకపోతే భూమిని అమ్మేస్తాఅనీ బెదిరిస్తున్నారు. ఇటీవల గ్రామ సర్పంచ్ ఇంటి దగ్గరకు పిలిపించగా నాభార్య పురుగుమందు తాగి ఆత్మహత్యా ప్రయత్నం కూడా చేసిందన్నారు. ఇచ్చిన 16 లక్షలకు మూడు, ఆరు, పది రూపాయల వడ్డీ చొప్పున లెక్క చేసి అప్పు తక్షణమే తీర్చాలనీ లేకుంటే భూమి అమ్మేస్తా అంటూ బెదిరిస్తున్నదనీ వాపోయారు. కార్లలో రౌడీలను తీసుకుని వస్తుందనీ ఈమె నుంచి నాకు నా కుటుంబానికి ప్రాణాపాయం ఉన్నదనీ, ఈమె బారిన పడి ఇదివరకే పలువురు ఇబ్బందుల పాలయ్యారనీ ,ఈ లేడీ డాన్ బారినుండి రక్షించాలనీ కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. ఎవరైనా చట్టప్రకారం అప్పు వడ్డీతో సహా వసూలు చేసుకోవచ్చు, కానీ దురుద్దేశంతో మోసపూరితంగా కూడినట్టు అర్థం అవుతున్న ఈ వ్యవహారంలో లీగల్ గా పోలీస్ కంప్లైంట్ ఇవ్వాలనీ, ఈలోగా సదరు గుజ్జా సుజాత గానీ ఆమె అనుచరులు కానీ రమేష్ కుటుంబంపై ఎలాంటి దౌర్జన్యానికి దిగినా అనైతిక చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడ్డా రమేష్ కుటుంబానికి అండగా ఉంటామనీ హామీ ఇచ్చారు. స్థానిక పోలీసు అధికారితో మాట్లాడుతాననీ హామీ ఇచ్చారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి అందాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని బచ్చన్నపేట, పోచన్నపేట గ్రామపంచాయితిలతో పాటు 26 గ్రామాలలో పరిధిలోగల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎడివో అంబికసోని, ఎంపిడివో మమత హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణమాఫీ, రైతుబీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీలేని రుణాల వివరాలు, కొత్త రేషన్‌కార్డులు, పాస్‌బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్యసేవలు తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తివివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈసందర్భంగా ప్రజలసమస్యలను అధికారులు నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలో

ప్రజలు తమసమస్యలను ఎంపిడివో దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామఅభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో 26గ్రామపంచాయితీల సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

నర్మెట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

ఉరివేసుకుని యువతి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నర్మెట మండలకేంద్రంలో గురువారం నెలకొంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చేర్యాల మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన తరిగొప్పుల హారిక(22) అదే గ్రామానికిచెందిన అనుముల రాకేష్‌రెడ్డి అనే వ్యక్తిని సంవత్సరం నుంచి ప్రేమించి ఇరువురు కూడా హైదరాబాద్‌లో కలిసి ఉండి గత మూడునెలల క్రితం స్వగ్రామానికి రాగా, ఇరు కుటుంబాలు మాట్లాడుకున్న అనంతరం ఇద్దరుకూడా వేర్వేరుగా ఉండాలని ఆ తరువాత పెళ్లిచేస్తామని చెప్పగా ప్రస్తుతం ఇద్దరు కూడా వేర్వేరుగా ఉంటున్నారని తెలిపారు. కాగా, గతనెల 28న రాకేష్‌రెడ్డి పురుగులమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ 30వ తేదీన మరణించాడు. ఈవిషయం తెలిసిన హారిక నర్మెట మండలకేంద్రంలోని తన అమ్మమ్మ కొన్నె లక్ష్మీ ఇంటివద్దకు వచ్చిఉంటుండగా గురువారం రేకల ఇంట్లోగల పైకప్పుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలు హారిక రాకేష్‌రెడ్డి మరణించడం జీర్ణించుకోలేక మనస్థాపంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలు తల్లి కవిత ఫిర్యాదు మేరకు ఎస్ఐ నగేష్ కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

కొడకండ్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

సంక్షేమపథకాలు అందరికి చేరాలనే గొప్ప ఆశయంతో రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలను నిర్వహిస్తుందని సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం ఆమె అధ్యక్షతన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు పార్టీలకతీతంగా పారదర్శకంగా అందించాలని అధికారులను కోరారు. పథకాలురాని అర్హులు తిరిగి నమోదు చేసుకోవాలని కోరారు. త్వరలో ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్‌లు గ్యాస్‌సబ్సిడీ ఇతర పథకాలురాని అర్హుల జాబితాను సిద్ధంచేసుకొని స్థానిక ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి సహకారంతో గ్రామ ప్రజల్లో అర్హులైన అందరికీ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ లక్ష్మీనరసింహస్వామి, ఎంపీడీవో నాగశేషాద్రి సూరి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎండీ షన్న, ఏఎంసీ డైరెక్టర్‌లు దేశగని నాగరాజు, బత్తుల వెంకన్న, వలబోజు రమేష్, వార్డ్ సభ్యులు, వివిధశాఖల అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు-ధారుణాలు

అభివృద్ధే లక్ష్యంగా గ్రామ సభలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నెలకొన్న సమస్యలపై చర్చిస్తూ అభివృద్ధే లక్ష్యంగా మండలంలో గురువారం చేపట్టిన గ్రామ సభలు ఎంతో ఉత్సాహంగా కొనసాగాయి. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఉదయం నుండే గ్రామ సభల సందడి నెలకొంది. ఇందుకు నూతన పాలకవర్గంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం రావడంతో కోలాహలంగా మారింది. కాగా మండల కేంద్రం చెన్నారావుపేటలో గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌళిక వసతులు ఏర్పాటు, తదితర అనేక అంశాలపై నేరుగా ప్రజలతో చర్చించి అభిప్రాయాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. అభివృద్ధిలో ప్రజల అభిప్రాయానికి తగిన ప్రధాన్యత ఇస్తామన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో గ్రామంలో మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్ధిదారుల ఎంపికలో అభ్యంతరాలను స్వీకరించారు. కాగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.బాలకృష్ణ, తహసీల్దార్ అబీద్‌అలీ, వైద్యాధికారిని సరోజ, విద్యుత్ ఏఈ సంపత్, ఉపసర్పంచ్ దొంతి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బత్తుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

గట్టమ్మ వద్ద పేకాట స్థావరాలపై దాడి.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త:

జిల్లాలోని గట్టమ్మ పరిసర ప్రాంతాల్లో అక్రమ పేకాట స్థావరాలపై పోలీసులు దాడి నిర్వహించారు. ఎస్పీ బి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.1,200 నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు, పేకాట సామగ్రిని కూడా జప్తు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ఉపేందర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడైనా అక్రమ పేకాట నిర్వహించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. దాడిలో సివిల్, టీజీఎస్పీ పోలీసులు పాల్గొన్నారు.

-పోలీసుల భారీ బందోబస్తు..:

జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆధ్వర్యంలో ఐపిఎస్ పండరి చేతన్ నితిన్, సిఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్ఐలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. హనుమాన్ ఏక్తా యాత్ర ప్రధానంగా హిందూ ధర్మ పరిరక్షణ యువతలో ఐక్యతను పెంపొందించడం లక్ష్యంగా సాగింది. కులమతాలకు అతీతంగా భక్తులందరూ కలిసి మెలిసి ఈ వేడుకను జరుపుకున్నారు

గోమాతను జాతీయ మాతగా గుర్తించాలి

బచ్చన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

గోమాతను జాతీయ మాతగా (జంతువుగా) గుర్తించాలని గో గౌరవ ప్రచారయాత్ర గో ప్రముఖ్ భూనేటి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న గోమాత ఆరాధన దినోత్సవం సందర్భంగా గోమాతను జాతీయ మాతగా (జంతువుగా) గుర్తించాలని, దేశంలోని అన్ని రాష్ట్రాలు, మండలాల్లోని తహసీల్దార్లకు విజ్ఞాన పత్రాలు అందించాలని సాధు, సంతులు నిర్ణయించినట్లు గో ప్రముఖ్ భూనేటి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం బచ్చన్నపేట మండలకేంద్రంలో ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రముఖసాదు సత్పురుషుల మార్గదర్శకత్వంలో గోమాత సురభి, నందిబాబా ఆధ్వర్యంలో గోహత్య నిరోధక చట్టం కఠినంగా అమలు చేయాలని దేశనేతలకు విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట గోప్రముఖులు మేకల శ్రీనివాస్, పోచంపల్లి రజిత, కొడూరి కార్తిక్ చారి, కొండ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

పలిమెలలో ఘనంగా గ్రామ సభలు

పలిమెల, ఏప్రిల్ 02, ప్రభాత వార్త:

ప్రభుత్వ లక్ష్యం.. ప్రజల ముంగిటకే పాలన. ఇందులో భాగంగా పలిమెల మండలంలోని ఎనిమిది గ్రామ పంచాయతీల్లో 'ప్రజాపాలనప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా సాగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు, మండల ప్రత్యేకాధికారుల అధ్యక్షతన ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలు ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాయి.

సందడిగా గ్రామ సభలు.....

తెలంగాణ గీతంతో ఆరంభం.....

ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలకు ప్రజలు భారీగా తరలివచ్చారు. సర్పంచుల స్వాగత ప్రసంగంతో మొదలైన ఈ కార్యక్రమాల్లో, తెలంగాణ రాష్ట్ర

అధికారిక గీతం "జయ జయహే తెలంగాణా" ఆలపించడంతో సభల్లో ఉత్తేజం నిండింది. గ్రామాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు, ప్రజలకు మధ్య ప్రత్యక్ష చర్చ సాగింది.

లబ్ధిదారుల జాబితా వెల్లడి....

పారదర్శకతకు పెద్దపీట....

గ్రామ సభల్లో పారదర్శకతకు ప్రాధాన్యమిస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారి వివరాలను ప్రత్యేకాధికారులు బహిరంగంగా చదివి వినిపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందన్న భరోసాను అధికారుల బృందం కల్పించింది.

లబ్ధిదారుల మాట.. ప్రభు త్వానికి బాట.....

సంక్షేమ పథకాల ద్వారా తమ జీవితాల్లో వచ్చిన మార్పు లను లబ్ధిదారులు ఈ సందర్భంగా సభా ముఖంగా పంచుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సాయం తమ కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక గ్రామ సభల్లో మండల ప్రత్యేకాధికారి డి.క్రాంతి కిరణ్ గారితో పాటు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్పంచులు, ఇతర సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

రెడ్డిపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

పథకాలపై ప్రజలకు అవగాహన

కల్పించిన సర్పంచ్ సగులం అనసూయ నరసింహ

మహాముత్తారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రెడ్డిపల్లి గ్రామంలో గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సగులం అనసూయ నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రస్తుతం గ్రామంలో అమలవుతున్న వివిధ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు వివరించారు. అర్హులైన లబ్ధిదారుల పేర్లను సభలో చదివి వినిపించారు. పథకాల అమలులో పారదర్శకత ఉండాలనే ఉద్దేశంతోనే ఈ జాబితాలను బహిరంగంగా చదువుతున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నూతన సంక్షేమ పథకాలు, వాటికి ఉండాల్సిన అర్హతలు మరియు దరఖాస్తు చేసుకునే విధానంపై గ్రామస్తులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడూ ప్రభుత్వ ఫలాలను అందుకునేలా చూడటమే తమ లక్ష్యమని ప్రజాప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సురేందర్, పంచాయతీ కార్యదర్శి గౌసొద్దీన్ పాల్గొని ప్రభుత్వ మార్గదర్శకాలను వివరించగ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

మన్య సూక్త హోమం పూర్ణ హుతితో

హనుమాన్ చిన్న జయంతి సమాప్తం

చందన అభిషేకం నిర్వహించిన మాడుగుల బాపు శర్మ

మహాదేవపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని. వీర హనుమాన్ ఆలయంలో విజయోత్సవ వేడుకలు అర్చకులు మాడుగుల బాపు శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అర్ధరాత్రి 12 గంటలకు స్వామివారికి చందన అభిషేకం చేశారు. ధ్వజరోహణతో ప్రత్యేక హోమం పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు, మన్య సూక్త హోమం పూర్ణహుతితో హనుమాన్ చిన్న జయంతి విజయవంతంగా సమాప్తం అయింది మహోత్తర పుణ్య కార్యక్రమములో మాడుగుల పవన్ శర్మ, రామగుండం లచ్చన్న శర్మ, హనుమాన్ మాల దారులు, గ్రామ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో

సంక్షేమ పథకాలపై అవగాహన

మద్దులపల్లి సర్పంచ్ ఎల్పుల సరి

మహాదేవపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి, కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, గురువారం గ్రామసభను ఘనంగా నిర్వహించారు, గ్రామసభలో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలపై. ప్రజలకు అవగాహన కల్పించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 గ్యాస్ సిలిండర్, సన్న రకం పత్తి కొనుగోలుకు బోనస్, చేయూత పెన్షన్లు, గృహజ్యోతి పథకం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కొత్త రేషన్ కార్డులు వంటి సంక్షేమ పథకాలపై గ్రామస్తులకు సర్పంచ్ ఎల్పుల సరిత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు దేవిక, శ్రావణి, మన్నక్క, తేజస్విని, పంచాయతీ కార్యదర్శి పి స్వాతి, పాఠశాల ఉపాధ్యాయులు సదయ్య, జీపీఓ రఘు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఆశ వర్కర్ స్వరూప అంగన్వాడి టీచర్లు శ్రీకళ, వివో ఏ మొండయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సూరారం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

మహాదేవపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం సూరారంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి సంబంధించిన. పలు పనులకు తీర్మానం చేశారు. సర్పంచ్ శంకరమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు సంక్షేమ పథకాలు 99 రోజుల ప్రణాళికలో భాగంగా, రైతు భరోసా పథకం ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఫ్రీ బస్సు, 500 గ్యాస్, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, సన్న వడ్లకు 500బోనస్. గృహ జ్యోతి పథకం 200 యూనిట్లు కరెంట్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు, కొత్త రేషన్ కార్డులు ఇంటర్మీడియట్ వరకు మధ్యాహ్న భోజన పథకం దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రెట్రోఫీడేట్ మోటార్ ఏజెంట్ వాహనాల ప్రజా పాలన ప్రభుత్వంపంపిణీ చేస్తుందని సర్పంచ్ అన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్ల చిన్నన్న, వార్డు సభ్యులు ఆర్డబ్ల్యుసి ఏఈ, పంచాయతీ సెక్రెటరీ అంజలి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి

మహాదేవపూర్ , ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామ పంచాయతీలో ప్రత్యేక గ్రామ సభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మక పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా చూడటమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీలో పారదర్శకత ఉండాలని, ఏ ఒక్క అర్హుడు కూడా నష్టపోకూడదని అధికారులకు సూచించారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం వివిధ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్థితిగతులు, కొత్తగా చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా చాలీసా పారాయణం

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

భూపాలపల్లి భక్తాంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి పురస్కరించుకొని స్వామివారికి అన్నప్రసాదం, 108 చాలీసా పారాయణం హనుమాన్ భక్తుడు ఘనంగా జరిపారు.. ఈ కార్యక్రమంలో మాలాధారణ కమిటీ స్వాములు నాగపూరి సమన్న గౌడ్, రామగిరి సదానంద గౌడ్, కోటేశ్వర్, వేణుగోపాల్, ప్రవీణ్, పవన్, సదానందం, కంకణాల రవీందర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి సందీప్ ,రమేష్, ఆలయ ఈవో మహేష్ ఆలయ ప్రధాన అర్చకులు రాధాకృష్ణమాచార్యులు, మురళీ కృష్ణమాచార్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ మాల ధారణ చేసే స్వాములకు ప్రతిరోజు అన్నదాన బిక్ష కార్యక్రమం చేపడతామని దాతలు ఈ కార్యక్రమానికి సహకరించి దేవుని కృపకు పాత్రులు కాగలరని ఈ సందర్భంగా మాట్లాడారు.

కన్నుల పండుగగా శివ పార్వతుల కళ్యాణ వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ వేడుకలు బుదవారం రాత్రి కన్నుల పండుగగా జరిగాయి. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో, శివపార్వతుల కళ్యాణం చేయించారు. ఇందుకోసం భక్తులు అధిక సంఖ్యలో తరళివచ్చి కళ్యాణ వేడుకలో పాల్గొని

మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో ప్రజలంతా ఎప్పుడు సు:ఖశాంతులతో ఉండాలని వారు వేడుకున్నారు. అనంతరం గ్రామంలోని

ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయ దారుల సంఘంలోని 106మంది సభ్యులు, దాతలు సేకరించిన రూ.లక్ష 21వేలు, 4.75 కిలోలతో మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మేరకు ఆలయ చైర్మన్ వట్టే రవికిరణ్‌రెడ్డి ఆధ్వర్యంలో న్విహించగా గ్రూప్ అడ్మిన్, ఫౌండర్ పులిదేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

-అలరించిన ప్రభబండ్లు....

కాగా కళ్యాణ వేడుకలు జాతర సందర్భంగా ప్రభబండ్లు సందడి చేశాయి. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు వట్టె తిరుపతిరెడ్డి, యువ నాయకుడు వట్టె శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో ప్రభబండిని ఏర్పాటు చేయగా మాజీ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డిలు ప్రారంభించారు. వీరి వెంట ఆ పార్టీ నాయకులుతు తదితరులు పాల్గొన్నారు. అలాగే సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేక పోతుల ప్రభబండి ఎంతగానో ఆకట్టుకుంది. సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పరికి మధూకర్

ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్, కుక్కల అశోక్, భూక్య కిషణ్ తదితరుల ఆధ్వర్యంలో గుడి చుట్టు ప్రభబండిని ప్రదర్శించారు.

నిర్మానుషంగా బోడమాణిక్యతండా

-సంచలనంగా మారిన ఇంటిముందు శవాల పూడ్చివేత

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నిత్యం వ్యవసాయ పనులతో సందడిగా ఉండే మండలంలోని బోడమాణిక్యంతండా ఒక్కసారిగా నిర్మాణుశంగా మారిపోయింది. బుదవారం అర్ధరాత్రి వరకు కొనసాగిన ఉత్కంఠ శవాల పూడ్చివేతతో ముగిసిపోగా ఈ ఘటన పెను సంచలనాన్ని రేకెత్తించిందని చెప్పవచ్చు. మండలంలోని బోడమాణిక్యతండా గ్రామానికి చెందిన స్రవంతితో పాటు ఇద్దరు కుమారులు

హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో మృతిచెందిన విషయం తెలిసిందే. ఇందుకు భర్త ప్రవీణ్ ప్రధాన కారకుడంటూ మృతురాలి బందువులు ఆగ్రహానికి గురయ్యారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న తమ కూతురును అన్యాయంగా పొట్టన పెట్టుకున్నాడంటూ మండలంలోని పదహారుచింతల్‌తండా బందువులు, స్థానికులు బోడమాణిక్యతండాలోని ప్రవీణ్ ఇంటికి నిప్పంటించిన విషయం తెలిసిందే.

-సంచలనంగా మారిన శవాల పూడ్చివేత....

కాగా ఈ ఘటనతో ఒక్కసారిగా బోడమాణిక్యతండాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోస్టుమార్టం అనంతరం శవాలను తండాకు తరళించే ప్రయత్నంలో అడుగడుగున ఉద్రిక్తత నెలకొంది. నిందితుడికి తగిన గుణపాఠం చెప్పాలని, అలాగే మరెవ్వరు కూడా ఇలాంటి ఘటనలు జరగకూడదని ఉద్దేశంతో ఆగ్రహించిన పదహారుచింతల్‌తండా వాసులు బోడమాణిక్యం తండాకు తరళివచ్చారు. రాత్రికి రాత్రే ఇంటి ముందు రెండు గొయ్యిలను తీశారు. పెద్ద ఎత్తున పోలీసులు వచ్చి నివారణ చర్యలు చేపట్టినప్పటికి

ప్రయోజనం లేకుండా పోయింది. అర్ధరాత్రి పోలీసుల కళ్లల్లో కారం చల్లి ఇద్దరు చిన్నారులను ఇంటి ముందు తీసిన గొయ్యిలో పూడ్చేశారు. అలాగే మృతురాలి స్రవంతి శవాన్ని సైతం సమీపంలోని వ్యవసాయ భూమిలో దహనసంస్కారాలు నిర్వహించారు.

-భయం గుప్పెట్లో తండావాసులు....

గతంలో ఎన్నడులేని విధంగా ఇంటి ముందే

చిన్నారులను పూడ్చివేయడంతో తండా వాసులు భయాందోళనకు గురయ్యారు. సందడిగా ఉండాల్సిన తండా ఒక్కసారిగా బోసిపోయింది. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఏ ఒక్కరు కూడా కనిపించకుండా పోయారు. అభం శుభం లేని చిన్నారులు ఇలా బలైపోయారని మరికొంత మంది ఇలా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదేమైన చిన్నారులు దైవసమానులుగా భావించి పూజలు చేయాలి తప్పా పూడ్చివేసినంత మాత్రాన భయపడాల్సిన అవసరం లేదని పేర్కొంటున్నారు. నింధితుడి కుటుంబానికి జీవితాంతం ఇదొక గుణపాఠంగా ఉండాలనే ఉద్దేశంతో ఇలా చేసి ఉంటారని చర్చించుకుంటున్నారు.

-పారిశుద్య పనులు చేపట్టిన గ్రామపంచాయతీ....

ఈ ఘటనతో స్థానిక గ్రామ పంచాయతీ వెంటనే అప్రమత్తమైంది. ఈ మేరకు గ్రామ సర్పంచ్ బోడ ఉమ మోహన్ నాయక్ పంచాయతీ కార్యదర్శి రంజిత్‌ల ఆధ్వర్యంలో నివారణ చర్యలు చేపట్టారు. ఇంటి పరిసర ప్రాంతాలతో పాటు ఆ విధిలో మొత్తం బ్లీచింగ్ ఫౌడర్ చల్లించి శానిటేషన్ నివారణ పనులు చేపట్టారు. ఈ ఘటన జరగడం ఎంతో దురదృష్ట కరమని బాధితులకు అండగా నిలవాల్సిన సమయం వచ్చిందని వారు పేర్కొన్నారు.

కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని శ్రీఆదర్శ విద్యానికేతన్ పాఠశాల ప్రిన్సిపాల్ అక్కపెల్లి సాంబశివుడు అన్నారు. మండలంలోని తిమ్మంపేట ఆదర్శ విద్యానికేతన్ పాఠశాలలో 30మంది విద్యార్థులకు గురుకుల సీట్లలో 27మంది విద్యార్థులు సీట్లు సాధించార న్నారు. అనంతరం విద్యార్థులను అభినందించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయి వెళ్లి పాటలను బోధించాలన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దండు కర్ణాకర్, దండు రాజు, మచ్చిక రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారులకు ఇచ్చిన హామిని నెరవేర్చాలి

నల్లబెల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ మలిదశ ఏర్పాటు ఉద్యమకారులను ఆదుకొని అన్ని విధాలుగా సహకరిస్తామని హామి ఇచ్చిన నేపథ్యంలో ఆ హామిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మళి దశ ఉద్యమకారులు గ్రామ సభలో అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికలకు ముందు తెలంగాణ ఏర్పాటు కోసం అనేక ఉద్యమాలు చేసి లాటి దెబ్బలు, కేసుల పాలై సైతం తెలంగాణ రాష్ట్రం సిద్దించిన తర్వాత అప్పటి ప్రభుత్వం విస్మరించిందని గొప్పలు చెప్పి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొంటూ 250 గజాల ఇంటి స్థలాన్ని నెలకు రూ.25వేల రూపాయల పెన్షన్ అందజేయడంతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తామని నమ్మబలికి హామీలు ఇచ్చిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాల కాలం పూర్తయిన ఉద్యమకారులను విస్మరించడం శోచనీయమన్నారు గ్రామ సభలో ప్రభుత్వానికి చేరే విధంగా మండల ప్రత్యేకాధికారి పి.శ్రీపతి(జిల్లా మత్స్యశాఖాధికారి), స్థానిక తహసీల్దార్ కృష్ణలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలనాటి ఉద్యమకారులు వేముల రాజు, తంగెళ్ల భాస్కర్, తడుక అశోక్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి అడ్డా కాంగ్రెస్ ప్రభుత్వమే

ఖానాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అభివృద్ధికి అడ్డా అంటే కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని బుదరావుపేట గ్రామంలో గురువారం 99 రోజుల ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుందని రాభోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని అన్నారు. నిరుపేదలకు ఇండ్ల మంజూరి చేస్తూ రేషన్ కార్డు లేని వ్యక్తులకు రేషన్ కార్డులను ఇస్తూ మరెన్నో బృహత్తర కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల అండదండలు ఎప్పటికి ఉంటాయని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వడ్డీలేని రుణాలను మంజూరి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల కోసం రైతు భరోసా లాంటి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. గత కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను ఇతర ప్రభుత్వాలు కాపీ కొట్టాయని హామీలు మేమే అమలు చేస్తున్నామని గొప్పలకు పోయారే తప్పా వారు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, జిల్లా మైనార్టీ అధికారి రమేష్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, బుదరావుపేట సర్పంచ్ రాణి, తహసీల్దార్ రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై దాడి

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్యదర్శిపై దాడి జరిగిన సంఘటన మండలంలోని కందిగడ్డతండా గ్రామంలో గురువారం నెలకొంది. స్థానికులు, బాధితుడి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇదేతండాలో వాంకుదోతు మధు పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. కాగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సభలు నిర్వహించాల్సి ఉంది. కాగా సమయానికి రాకుండా గ్రామ సభకు ఆలస్యంగా వచ్చాడంటూ ఇదే తండాకు చెందిన కృష్ణ అనే వ్యక్తి దాడి చేయడం జరిగిందన్నారు. కాగా దాడికి పాల్పడిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలిని కార్యదర్శి పోలీసులతో పాటు, ఎంపిడివోకు ఫిర్యాదు చేశారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంఆర్వో ముస్కు సమ్మక్క అన్నారు. మండలంలోని వెంకటాపురం దుగ్గొండి, తిమ్మంపేట నాచినపల్లి, శివాజీనగర్, బొబ్బిరోనిపల్లి బిక్కాజిపల్లి, మందపల్లి గ్రామాల్లో గురువారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. అర్హులైన నిరుపేదలందరికి పథకాలను అందేలా చేస్తామన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజల ఐక్యమత్యంతో గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లెక్కల అరుందతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సర్పంచ్‌లు పొగాకు శోభ వెంకటేశ్వర్లు, కామిశెట్టి ప్రశాంత్, మోడెం శ్రీలత మల్లేషం, పెండ్యాల రాజు, శంకేషి కమలాకర్, సుకినె నాగరాజు, బండారి రమేష్, మారేడుగొండ శ్రీమాలత, రాజేశ్వరచారి, ఉపసర్పంచ్ భాస్కర్, అనుమాండ్ల దిలీప్‌రెడ్డి, శత్రజ్ఞ, హింగోలి రాజేశ్వర్‌రావు, ఊరటి మైపాల్‌రెడ్డి, రామారావు, పంచాయతీ కార్యదర్శులు వైనాల యాదగిరి, శశిధర్, యాదలక్ష్మి, నూనె వేణుప్రసాద్, ఏపీవో శ్రీనివాస్, కూనూరి సతీష్, రడం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతికి జిల్లా ఎస్పీ కి ఆహ్వానం

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,

డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్,జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జయంతి పోస్టర్లను అందజేసి ఆవిష్కరణ నిర్వహించారు. ఏటూరునాగారం వై జంక్షన్‌లో ఏప్రిల్ 14 సాయంత్రం 4 గంటలకు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరారు.ఎస్పీ మాట్లాడుతూ

జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంబేద్కర్ ఆశయాల ప్రచారం లక్ష్యమని కమిటీ తెలిపింది.ఉత్సవాల్లో భాగంగా వాలీబాల్ టోర్నమెంట్, సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతుల పంపిణీ, ప్రసంగాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 14, 15, 16 తేదీల్లో కార్యక్రమాలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు చిలువేరు అన్నమయ్య, కార్యదర్శి వేంపల్లి శంకర్, కోశాధికారి పరికి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

వెంకటాపురం ప్రభాత వార్త

,గ్రామసభ అనంతరం విద్యుత్ శాఖ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు వెంకటాపురం పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ ప్రాంతంలో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్ఫార్మర్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తున్న అసిస్టెంట్ లైన్మెన్ ఫరీద్‌ను అభినందించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఓవర్‌లోడ్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తూ వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఈ ఉమారావును ప్రత్యేకంగా ప్రశంసించారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, చైర్మన్ చిడం మోహన్రావు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకలు

గ్రామసభలో అధికారులను నిలదీసిన ప్రజలు.

వెంకటాపురం ప్రభాత వార్త,

వి.ఆర్.కే.పురం: గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సర్పంచ్ డి. రమ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు ఇవ్వలేదని గ్రామస్థులు అధికారులను నిలదీశారు.హౌసింగ్ ఏఈ జాషువాను వార్డ్ మెంబర్ బద్ది ప్రశాంత్ ప్రశ్నిస్తూ, పూరి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులకు ఇళ్లు ఇవ్వకుండా అవకతవకలు జరిగాయని ఆరోపించారు. దీనిపై స్పందించిన ఏఈ, రెండో దశలో గ్రామసభ నిర్వహించి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఇతర సమస్యలపై కూడా గ్రామస్థులు స్పందిస్తూ, పంట పొలాలకు రహదారుల లేమితో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్లు నిర్మించాలని కోరారు. గోదావరి వరదల వల్ల వందల ఎకరాలు నష్టపోతున్నాయని, కరకట్ట నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో తాహసిల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో జుమ్మిలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలంటే, ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలి.

అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట

ప్రతి మహిళను మహిళా సంఘాలలో చేర్పించాలి.

మంత్రి సీతక్క

ములుగు బ్యూరో ప్రభాతవార్త

గ్రామాలు అభివృద్ధిలో కావాలంటే గ్రామంలోని ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని, ప్రతి మహిళను మహిళా సంఘాలలో చేర్పించడానికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్కఅన్నారు.గురువారం ములుగు మున్సిపాలిటీలోని ఆరవ వార్డు లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సందర్భంగా గత రెండు సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను తీర్చేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు.నూతనంగా ఏర్పడిన ములుగు మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడానికి కోటి 25 లక్షల రూపాయలతో ప్రత్యేక వాహనాలను కొనుగోలు చేయడమే, కాకుండా 50 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం పనులను ఈనెల 15 నుండి ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టడం హర్షించదగ్గ విషయమని, వారి వేతనాల పెంపు కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతున్నదని తెలిపారు. అన్ని రంగాలలో మహిళలు ప్రాతినిధ్యం వహించేందుకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాల వారికి 57 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, మరో 43 వేల కోట్ల రూపాయల రుణాలను అందించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, పలు రకాల పెన్షన్లు పొందని నిరుపేదలు దరఖాస్తు చేసుకోవాలని, ప్రతి కుటుంబంలోని మహిళ సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. మహిళా సంఘాల సభ్యురాలకు వైద్య పరీక్షలు నిర్వహించడం కోసం ఒక్కొక్క మహిళకు 5 వేల నుండి పదివేల రూపాయల విలువ గల వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి సంఘ సభ్యురాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సంఘంలోని సభ్యురాలు రుణాలు పొంది మరణించిన పక్షంలో రెండు లక్షల రూపాయల రుణాలను ప్రభుత్వం మాఫీ చేస్తున్నదని, ఇప్పటివరకు 41 కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేయడం జరిగిందని వివరించారు. బ్యాంకు తరహాలోనే స్త్రీ నిధి, సర్ప్ సంస్థలు పనిచేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయం చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ములుగు వార్త

బహుజన వీరుడు పాపన్నకు ఘన నివాళి

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,ఏప్రిల్ 2

ములుగు జిల్లా సంక్షేమ భవనంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి డా. కె. కొమురయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ కుటుంబంలో జన్మించిన పాపన్న గౌడ్ ధైర్యసాహసాలతో మొఘల్ సామ్రాజ్యాన్ని సవాలు చేసి, గోల్కొండ కోటపై బహుజన జెండా ఎగరవేసి సుమారు 7 నెలలు పాలించిన తొలి బహుజన నాయకుడని కొనియాడారు. దాదాపు 30 సంవత్సరాలు స్వరాజ్యాన్ని నిలబెట్టిన తెలంగాణ బహుజన ముద్దుబిడ్డగా చరిత్రలో నిలిచారని పేర్కొన్నారు.కార్యక్రమంలో పులి నర్సింగం గౌడ్, ముంజాల బిక్షపతి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. బీసీ వెల్ఫేర్ శాఖ సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు, విలేకరులు హాజరయ్యారు.

99 రోజుల ప్రణాళికతో ప్రజా సమస్యల పరిష్కారం

మంత్రి సీతక్క

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.ములుగు మున్సిపాలిటీ ఆరవ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్రతి మహిళను మహిళా సంఘాల్లో చేర్పించాలని సూచించారు. మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తూ, వడ్డీ లేని రుణాలు, సంక్షేమ పథకాల లబ్ధిని అందిస్తున్నామని పేర్కొన్నారు.మున్సిపాలిటీలో రూ.1.25 కోట్లతో పారిశుద్ధ్య వాహనాలు కొనుగోలు చేయడంతో పాటు రూ.50 కోట్లతో సీసీ రోడ్లు, సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. పారిశుద్ధ్య కార్మికుల వేతనాల పెంపుపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మీసేవ సేవలకు తాత్కాలిక విరామం

జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త, ఏప్రిల్ 2

సర్వర్ నిర్వహణ పనుల కారణంగా మీసేవ ఆన్లైన్ సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.ఏప్రిల్ 3 రాత్రి 10 గంటల నుంచి ఏప్రిల్ 5 ఉదయం 8 గంటల వరకు నిర్వహణ పనులు కొనసాగనున్నాయి. ఈ సమయంలో డిజిటల్ లావాదేవీలు, వెబ్ పోర్టల్ సేవలు నిలిచిపోతాయని వెల్లడించారు.సర్వర్ పనితీరు మెరుగుదల, భద్రతా వ్యవస్థల బలోపేతం కోసం ఈ చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన సేవలను ముందుగానే వినియోగించుకోవాలని సూచించారు.నిర్వహణ పూర్తయ్యాక సేవలు సాధారణ స్థితికి చేరుకుంటాయని తెలిపారు.

వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

గోవిందరావుపేట : ప్రభాతవార్త.

మండలంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో గత సంవత్సరం ఏప్రిల్ 7న కురిసిన భారీ వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలు నష్టపోయారని చెల్లించాలని, తాహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా గురువారం నాడు మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు ఎకరాకు 10000 ఇవ్వాలని ధర్నా చేశారు. ఈ ధర్నాను ఉద్దేశించి తుమ్మల వెంకటరెడ్డి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ, 2025 ఏప్రిల్ లో కురిసిన భారీ వడగండ్ల వాన కు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం ఏప్రిల్ మే నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 55

కోట్లు విడుదల చేసింది ములుగు జిల్లాకు ఐదు కోట్ల 72 లక్షలు విడుదలైనట్టు పేర్కొన్నారు కానీ సంవత్సరమైనా రైతులకు ఖాతాలో నష్టపరిహారం డబ్బులు జమ కాలేదు కానీ కొన్ని జిల్లాలకు నష్టపరిహారం డబ్బులు చెల్లించినట్టు పత్రికలో వచ్చింది మరి మన జిల్లా లో వచ్చి న నష్టపరిహారం డబ్బులు ఏమైనట్లు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు రైతులు ఆరుగాలం కష్టపడి ఎకరాకు 30000 పైగా పెట్టుబడి పెట్టి తీరా కోసే సమయంలో వడగండ్లవాన తో నష్టం జరిగిందని పేర్కొన్నారు ఇప్పటికైనా రైతులను మభ్యపెట్టి చర్యలు మానుకోవాలని ప్రభుత్వం తక్షణమే రైతు ల ఖాతాలలో నష్టపరిహారం జమ చేయాలని పేర్కొన్నారు జిల్లాలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్ని గ్రామాలు తిరిగి నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు ప్రభుత్వ విడుదల చేసినడబ్బులు కూడా రైతులకు ఎందుకు అందలేదు మంత్రిగారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు లేనియెడల రైతుల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గుండు రామస్వామి తీగల అది రెడ్డి సోమ మల్లారెడ్డి పాపయ్య పెళ్లి సర్పంచ్ ధారావత్ రాకేష్ లక్ష్యపురం ఎక్స్ సర్పంచ్ లౌడియ వాగనాయక్ రైతులు ఏనుగ యాదిరెడ్డి తుమ్మల సుధాకర్ రెడ్డి పాల్వాయి సాయిబాబా గాదె మురళి రవి చందర్ రాజిరెడ్డి మోహన్ రెడ్డి గుండు లెనిన్ కడారి నాగరాజు కేతన్ సూర్యనారాయణ లక్ష్మణ్ నాయక్ సామా చిట్టిబాబు కాపకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

పసర తై బజార్ వేలం.. 499999

ఇంచార్జ్ ఎంపీడీవో మమత

గోవిందరావుపేట ప్రభాతవార్త.

పసర గ్రామపంచాయతీ తైబజార్ వేలం 4,99,999/ రూపాయలకు ఖరారు అయినట్లు ఎంపీడీవో మమత తెలిపారు.గురువారం పసర గ్రామపంచాయతీలో 202627 గాను తై బజార్ వేలంపాట ఇంచార్జ్ ఎంపీడీవో మమత ఆధ్వర్యంలో పసర గ్రామ సర్పంచ్ భూక్యా సుమలత, ఉప సర్పంచ్ సంజన రెడ్డి ల ఆధ్వర్యంలో నిర్వహించినారు.కూరగాయల మార్కెట్ వేలంపాట ముద్దబోయిన రాజు 499999 రూపాయలకు వేలం పాడి దక్కించుకున్నాడు.ఇట్టి కార్యక్రమంలో కార్యదర్శి సతీష్, కుమార్,శ్వేత, అంజుమ్, సీతయ్య,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటాపూర్ లో వరుస దొంగతనాలు

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

: మండల కేంద్రమైన వెంకటాపూర్ గ్రామంలో వరుస దొంగతనాలు జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అందులో భాగంగానే మండల కేంద్రానికి చెందిన అబ్బురబోయిన శ్రీనివాస్ ఇంటిలో బుధవారం తెల్లవారుజామున ఇద్దరు వ్యక్తులు వచ్చి దొంగతనానికి పాల్పడినట్లు తెలిసింది. కమ్మలు, బుట్టలు, పట్టగొలుసులు, మొత్తం లక్ష రూపాయల విలువగల బంగారు వస్తువులు అపహరించకపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో కూడా మేడారం జాతరకు గ్రామస్తులు పోయిన సందర్భంలో వెంకటాపూర్ లోని కడవాడ లో దొంగతనాలు జరిగినట్లు సమాచారం. అంతేకాకుండా మిషిన్ భగీరథకు సంబంధించిన పైపులు, నల్లాల ట్యాప్ లు, వందలు కొద్ది సామాన్లు చోరీ జరిగినట్లు తెలిసింది. ఈ రెండు మూడు నెలల కాలంలో సుమారు 5 దొంగతనాలు జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఇట్టి విషయమై ఎస్సై చల్ల రాజు ను వివరణ కోరగా దొంగతనాలు జరిగిన విషయం తెలిసిందని దర్యాప్తు చేస్తున్నమని తెలిపారు.



ప్రభుత్వ పథకాల అమలుతో పేదల జీవితాలలో కాంతి వెలుగులు

మహిళా సాధికారతకు చిహ్నం

మహిళా సమాఖ్య భవనం.

ఐక్యత ప్రతిరూపంగా మహిళా సంఘాలు.

ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి.

వ్యాపారాలు చేసే మహిళలకు

వడ్డీ లేని రుణాల మంజూరు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను

వేగవంతంగా పూర్తి చేసుకోవాలి

కుటుంబాన్ని పోషించే స్థాయి కి మహిళలు ఎదగాలి.

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::

ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా పేదల జీవితాలలో వెలుగు కాంతులు వేళ్లు విరుస్తున్నాయని, మహిళా సాధికారతకు సమాఖ్య భవనాలు చిహ్నంగా ఉంటాయని, రాష్ట్రంలోని మహిళా సంఘాలు ఐక్యతకు ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.గురువారం వెంకటాపూర్ మండల కేంద్రంలోని పి వి కన్వెన్షన్ హాలు లో ప్రజాపాలన ... ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క హాజరు అయ్యారు. రాష్ట్ర గీతం తో గ్రామ సభ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై రాష్ట్ర ముఖ్య మంత్రి గారి ప్రసంగాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వినిపించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క

మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజల జీవితాలలో వెలుగులు వెల్లి విరుస్తున్నాయని తెలిపారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం సాధించిన విజయాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గూర్చి గ్రామాలలో ఉండే ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ ఇల్లు వడ్డీ లేని రుణాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకాలు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని 4 లక్షల 70 వేల మహిళా సంఘాల వారికి వడ్డీ లేని రుణాలను అందించి వివిధ వ్యాపారాలు చేసుకోవడానికి ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, వ్యాపారంలో భాగస్వాములైన మహిళలు ఆర్థికంగా ఎదుగుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ముగిసిన మేడారం మహా జాతర సందర్భంగా 560 మంది మహిళలకు 6 వందల కోట్ల రూపాయలను వడ్డీ లేని రుణాలు అందించగా పక్షం రోజులలోనే మూడు కోట్ల 50 లక్షల రూపాయల ఆదాయాన్ని ఆర్థించారని తెలిపారు. ప్రస్తుత కాలంలో కల్తీ పాలు అమ్మకాలు జరుగుతున్న ఈ సందర్భంలో స్వచ్ఛమైన పాలు అందే విధంగా రానున్న రోజులలో మహిళా సంఘాల వారికి గేదెలను పంపిణీ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, సేకరించిన పాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో సద్వినియోగం చేసుకుంటుందని అన్నారు.ప్రభుత్వం నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమానికి శ్రీకారం చుడుతుందని, అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్న పిల్లల కోసం ఖిచిడి ముద్దఖి అనే పేరుతో అల్పాహార పథకాన్ని ప్రభుత్వం త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనుంది తెలిపారు.గతంలో మహిళల సంఘాల సభ్యులు సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించుకోవాలంటే సరైన చోటు ఉండేది కాదని, మహిళలు పడుతున్న ఇబ్బందులను గమనించిన ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల ద్వారా మహిళా సంఘాలకు భవనాలు నిర్మించడం జరుగుతుందని,నిర్మించే భవనం కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, గ్రామాలలోని వేలమంది మహిళల ఆర్థిక ఎదుగుదలకు, చర్చలకు వేదికగా నిలుస్తుందని రాబోయే కొద్ది నెలల్లోనే ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేసి, మీ అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు. పొదుపు సంఘాల మహిళలందరూ భవనాలలో ఆర్థిక లావాదేవీల గురించి చర్చించుకుంటూ మరిన్ని నూతన వ్యాపార యూనిట్లను ప్రారంభించడానికి ముందుకు రావాలని సూచించారు.మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, పొదుపు సంఘాల ద్వారా గ్రూపులుగా ఏర్పడి, ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారాలు స్థాపించాలని, మహిళా సంఘాల సభ్యులకు కుట్టు మిషన్ల శిక్షణ, స్వయం ఉపాధి కోర్సులను, కంప్యూటర్ కోర్సులు కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వతంత్రులుగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం వెంకటాపూర్ మండలానికి చెందిన 31 కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు వెంకటాపూర్ గ్రామంలో శెట్టి జయ సదానందం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి హాజరయ్యారు.వెంకటాపూర్ మండల కేంద్రంలో ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ అంచనా విలువ రూ॥ 10 లక్షల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణము పనులకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ సర్పంచ్ సుగుణ, తహసిల్దార్ గిరిబాబు ఎంపీడీవో రాజు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి, నివాళులు అర్పించిన గౌడ కులస్తులు.

..కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా గూడూరు గ్రామ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యుల సమక్షంలో పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రవి, దిలీప్ లు మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, గౌడ్ కులానికి చెందిన వారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు అని తెలిపారు. ఆయన చేసిన త్యాగాలు ఎప్పటికీ మరచిపోలేమని అన్నారు. ఆయన ఆశయాలను నెరవేర్చడానికి కృషి చేస్తామని తెలిపారు.సర్వాయీ పాపన్న గౌడ్,గౌడ్ కులానికి చెందిన వారికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు. ఆయన గౌడ్ కులానికి చెందిన వారి హక్కుల కోసం పోరాడారు. ఆయన చేసిన కృషి ఫలితంగా గౌడ్ కులానికి చెందిన వారికి గుర్తింపు లభించిందని అన్నారు.

ఆయన సేవలను గూడూరు గ్రామ కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు, యువజన సంఘం సభ్యులు, గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు కొండపాక రవి, యువజన సంఘం అధ్యక్షుడు జక్కు దిలీప్, గీత పారిశ్రామిక సంఘం, యువజన సంఘం సభ్యులు బయగాని సురేందర్, నర్మెట శ్రీనివాస్, జక్కు వీరస్వామి, పిల్లల వెంకటేశ్వర్లు, పిల్లల రాజు, జక్కు రజనీకాంత్,భయగాని సుధీర్, భయగాని సుమంత్, తాళ్లపల్లి ప్రశాంత్, పొన్నం రాజు, బండి అఖిల్, జక్కు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

మూడు నెలల బియ్యం పంపిణీ సరే..

.సమయపాలన పాటించని రేషన్ షాపు డీలర్లు

ఏప్రిల్ 02 హనుమకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

వేసవి నీవైద్యంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు గురి కావద్దని సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఏకకాలంలో పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇందుకు విరుద్ధంగా రేషన్ షాప్ డీలర్లు సమయపాలన పాటించకుండా తమ ఇష్టానుసారంగా షాపులను తెరవడంతో గంటల తరబడి షాపుల ముందు నిలబడిన లబ్ధిదారులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. వివిధ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న నిరుపేదలు బియ్యం కోసం ఉదయం 7 గంటల నుండే షాపుల ఎదుట సంచులను క్యూ లైన్ లో పరిచి నిరీక్షణలో ఉంటున్నారు. అయినప్పటికీ డీలర్లు 10:30 గంటలైనా షాపులు తెరవకపోవడంపై లబ్ధిదారులు అసనం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 7 గంటల నుండే ఎండలు మండిపోవడంతో సకాలంలో బియ్యం తీసుకుని తమ తమ విధులకు హాజరు కావాలని లబ్ధిదారుల ఆత్రుతతో ఉన్నప్పటికీ డీలర్ల నిరక్ష్యం వల్ల విధులకు హాజరు కాలేని పరిస్థితుల నెలకొన్నాయని లబ్ధిదారుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 14 మండలాలకు గాను 414 రేషన్ షాపులు ఉన్నాయి. ఇందులో మొత్తం 2, 55, 2 85 రేషన్ కార్డులో గాను ఒక్కొక్క అలబిదారునికి 6 కిలోల గాను మూడు నెలలకు 18 కిలోలు ఇవ్వనున్నారు. మొత్తం లబ్ధిదారులకు 7, 6 5, 8 55 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. గత వర్షాకాలంలో ప్రకృతి విపత్తులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జూన్, జూలై, ఆగస్టు నెలలకు

సంబంధించిన కోటాను ఒకేసారి పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అదే తరహాలో ఈ వేసవిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం మూడు నెలల కోటాను పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇలాంటి విషయంలో డీలర్లు తమ వ్యక్తిగత పనులకు ఇచ్చిన సమయం లబ్ధిదారులకు ఇవ్వడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వేసవిని దృష్టిలో ఉంచుకొని సకాలంలో లబ్ధిదారులకు బియ్యం అందించాలని కోరుతున్నారు.రేపటి నుండి ఆకస్మిక తనిఖీలు డీ,ఎస్,ఓ మహమ్మద్ వాజిద్.వేసవి నేపథ్యంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ ఉదయం 8 గంటల నుండి 11:30 వరకు చేయాలి. మళ్లీ సాయంత్రం 4 గంటల నుండి 7:00 వరకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. రేషన్ షాపుల సమీపంలో ఎండ నుండి ఉపశమనం పొందేందుకు లబ్ధిదారులకు నీడ సౌకర్యాన్ని కల్పించాలి. అదేవిధంగా తాగునీటి సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలి. పంపిణీ జరిగిన బియ్యం మొత్తాన్ని ఈ నెలాఖరులోనే మూడు నెలల బియ్యాన్ని లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలి. శుక్రవారం నుండి సిబ్బంది ద్వారా తనిఖీలు నిర్వహించి సమయపాలన పాటించని డీలర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది

గ్రామ సభలు: గ్రామాల అభివృద్ధికి దన్నుగా

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాయి. గురువారం కమలాపూర్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి నివేదికలో భాగంగా కమలాపూర్ లో ఎంపీడీవో బాబు, అంబాల గ్రామంలో ఎంపీ ఓ చేతన్ రెడ్డి, గూడూరులో మండల తహసిల్దార్ సురేష్ స్పెషల్ ఆఫీసర్ లు, ఇతర అధికారుల సమక్షంలో అన్ని గ్రామాలలో గ్రామ సర్పంచ్ ల ఆధ్వర్యంలో, గ్రామసభలు నిర్వహించారు.గూడూరు గ్రామంలో, సర్పంచ్ వనజ కళాధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామ సభలో ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని గూడూరు గ్రామంలో, గ్రామ పంచాయతీ నివేదికను సభలో కార్యదర్శి జ్యోతి వివరించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ మండల తహసిల్దార్ సురేష్ ఇప్పటివరకు గ్రామంలో రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇండ్లు, వితంతు పెన్షన్, కళ్యాణ లక్ష్మి, ఇతరత్రా పథకాలలో లబ్ధి పొందిన వారి పేర్లు తెలిపి వివిధ ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. అనంతరం లబ్ధి పొందిన వారిచే వారి యొక్క అభిప్రాయాలను వారి ద్వారా సభలో మాట్లాడించడం జరిగినది. అనంతరం సర్పంచ్ వనజ కళాధర్ మాట్లాడుతూ, గ్రామంలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి పనులను వివరించారు. రాబోయే కాలంలో కూడా ప్రతి వీధిలో అభివృద్ధి పనులను చేపడతామన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి కోసం

కొత్త బోరుబావుల మంజూరు వంటి అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చొరవ తీసుకొని ముందుకెళ్తామన్నారు.మండల తహసిల్దార్ సురేష్ మాట్లాడుతూ, కరెంట్ బిల్లు గృహ జ్యోతి లో లబ్ధి పొందని వారు ఉంటే విద్యుత్ శాఖ వారి సహకారంతో వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కొత్త రేషన్ కార్డులు ఇప్పటివరకు పొందినవారు మీ సేవలో వెంటనే దరఖాస్తు చేసుకొని కొత్త రేషన్ కార్డులను పొందాలని సూచించారు.గ్రామసభలో వార్డు సభ్యులు, అధికారులు, గ్రామస్తులు వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు. వారి అభిప్రాయాలను తీసుకొని కొన్ని విషయాలను గ్రామ సభలో కార్యదర్శి జ్యోతి తీర్మానం చేసి గ్రామ సభలో వెల్లడించారు.గ్రామ సభలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ వనజ కళాధర్ కోరారు. గ్రామసభలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామంలో ఇతర అధికారులు, అంగన్వాడి టీచర్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వివిధ శాఖల అధికారులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శం

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

ఏప్రిల్ 02 హన్మకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శమని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టర్ డీఆర్ఓ సత్యపాల్ రెడ్డితో కలిసి సర్వాయి పాపన్న చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూపీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్యుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆమె కొనియాడారు. సర్వాయి పాపన్న భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి

ప్రజారాజ్యాన్ని నిర్మించారన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీ బీ సీ డీ ఓ గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కౌకొండ గ్రామంలో క్రికెట్ సంబరాలు..

యువతలో ఉత్సాహం

నడికూడ,ఏప్రిల్ 02 (ప్రభత వార్త):

మండలం కౌకొండ పంచరాయి గ్రౌండ్ లో పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి ఫౌండేషన్ ఆర్గనైజర్ చందా కుమారస్వామి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు శరీరకంగా ఎంతో ఉపయోగపడతాయని క్రీడలతో యువకుల కు ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని ఆయన తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ కుమార్, కౌకొండ గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ లీగ్ నిర్వహకులు శనిగరపు సుహిదర్ చంద్ర, రామంచ రాజేందర్, మండల నాయకులు నల్లేల లింగమూర్తి, తిప్పర్తి సాంబశివారెడ్డి పాలకుర్తి సదానందం,పోచంపల్లి రఘుపతి, పురేళ్ళ భాస్కర్,పులిగిల్లా ఉప సర్పంచ్ రాసమళ్ళ మల్లికార్జున్ కౌకొండ ఉప సర్పంచ్ రాజు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీటీసీ మేకల సతీష్, భాషబోయిన ఐలయ్య, రఫీ తిప్పర్తి ప్రశాంత్ రెడ్డి గుడికందుల శివ కోడెపాక నరేష్ టిఆర్ఎస్ పార్టీ మండల స్థాయి నాయకులు యూత్ గ్రామ పెద్దలు యువకులు, క్రికెట్ టోన్మెంట్ క్రీడాకారులు పాల్గొన్నారు

బస్ భవన్ బ్లాక్ ను కాపాడుకుందాం రండి

తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య పిలుపు

ఏప్రిల్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

: బస్ భవన్ లో ఖిఎఖి బ్లాక్ ను కాపాడుకుందాం రండి అని తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య నాయకులు కె. రాజిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆర్టీసీ లోని అన్ని కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శులకు లేఖ ద్వారా తెలియజేస్తూ "ఎ" బ్లాక్ ను కాపాడుకునేందుకు అందరూ ఐక్యము కావలసిన అవసరం ఉందని, కాబట్టి అన్ని కార్మిక సంఘాల నాయకులు ఒకే తాటిపై వచ్చి " ఎ " కాపాడటానికి ముందుకు రావాలని అన్నారు. బస్సు భవన్ లోని తి బ్లాక్ ను ఆర్టీసీ యాజవ న్యాం లెటర్ లేకుండా తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలంగాణ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు కెటాయించడం, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా దౌర్జన్యంగా అక్రమంగా బస్సు భవన్ లోని "ఎ" బ్లాక్ ను ఆక్రమించడాన్ని అన్ని కార్మిక సంఘ లాలు తీవ్రంగా ఖండించడాన్ని స్వాగతిస్తునా ్నముఅన్నారు.

ఈ ఒక్క వి షయంలో నైనా అ న్ని కా ్మ క సంఘాలు ఏకతాటిపైకి వచ్చి పోరాటం చెయ్యాలి అని పిలుపునిచ్చారు. ఏ ఒక్క జేఏసీ కానీ, లేదా ఏ ఐని, ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తే చిత్తశుద్ధి లేని ఉద్యమంగా భావించవలసి ఉంటుంది.ఒక్కొక్కరు పోవడానికి ఏమైనా ఇబ్బంది ఉంటే ఏ యూనియన్ కు సంబంధం లేని తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమాఖ్య తరపున మీ అందరకి అంగీకార యోగ్యం అయినచో మధ్యవర్తిత్వం వహించి పిలుప డానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఈ ఐక్యత రాబోవు కాలానికి పునాదిగా నిలిచి, రాబోవు కాలంలో విశాల ఐక్యతకు నాంది పలకాలని హృదయపూర్వక కోరుకుంటున్నాము అని తెలంగాణ కార్మిక సమాఖ్య నాయకులు కె. రాజిరెడ్డి, ఎస్.సాయిరెడ్డి, బోయ యాదయ్య, వి.ఎస్ గౌడ్, మహ్మద్ ఖాన్, ఎన్.వి.కె.రెడ్డి లు ఒక ప్రకటనలో తెలియజేశారు

తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి ఎప్రిల్2 ప్రభాతవార్త

పీడితులు,బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించ వచ్చని నిరూపించిన తొలి బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కలెక్టర్ డా సత్య శారద అన్నారు.గురువారం వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద,అదనపు కలెక్టర్ లు ,గౌడ సంఘాల ప్రతినిధుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సత్య శారద

మాట్లాడుతూ సర్వాయి పాపన్న భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసి తెలంగాణ గడ్డపై దళిత బహుజన మైనార్టీలతో కలిసి ప్రజారాజ్యాన్ని నిర్మించారన్నారు. ఆధిపత్యాన్ని ఎదిరించి బహుజన రాజ్య స్థాపన చేసిన సర్వాయి పాపన్న అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల శ్రీ రామ్ గౌడ్, కల్లెపు ప్రణీత్ గౌడ్,గౌడ సంఘం ప్రతినిధులు డా. చిర్ర రాజు గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, గట్టు రమేష్ గౌడ్,బండారి జనార్దన్ గౌడ్, జనగాం వెంకటేష్వర్లు గౌడ్,శ్రీ పతి గోపి గౌడ్,బుర్ర శ్రీనివాస్ గౌడ్, గైని సాంబయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శనీయం

ఇల్లందలో ఘనంగా పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

వర్ధన్నపేట/మార్చి 02 ప్రభాత వార్త

రాచరికపు వ్యవస్థ నీడలో జమిందార్లు,జాగీర్దారుల అరాచకాలను సహించలేక... మొగలాయిల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొని సామాన్య ప్రజల హక్కులను కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని వర్ధన్నపేట ఎస్సై మేరుగు రాజు అన్నారు. గురువారం బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలం ఇల్లంద గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు, కళ్ళు గీతా కార్మిక సంఘం వరంగల్ జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూరయ్య గౌడ్ ఆధ్వర్యంలో పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానిక్తి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎస్సై మెరుగు రాజు హాజరై గౌడ సంఘం అధ్యక్షులు సమ్మట సూరి గౌడ్ , ఉపాధ్యక్షులు సట్ల సూరయ్య గౌడ్, పోశాల వెంకన్న గౌడ్, గౌడ సంఘం సభ్యులతో కలిసి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేద, బడుగు బలహీనవర్గాలపై జరిగిన అన్యాయాల పైన విరోచిత పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడని కొనియాడారు.గెరిల్లా పోరాటంతో గోల్కొండ కోటను జయించిన వీరుడు పాపన్నగౌడ్ అని, బహుజనుల అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన పాపన్నగౌడ్ ఆదర్శప్రాయుడని, ఆయన సేవలు చిరస్మరనీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు మడ్డి రాజయ్య గౌడ్, సట్ల నరసింహులు గౌడ్, సట్ల లక్ష్మీ నారాయణ గౌడ్, సమ్మెట యాకయ్య గౌడ్, పెద్దగోని కవి రాజు గౌడ్, సట్ల సుభాష్ గౌడ్, సట్ల సాయిలు గౌడ్, సమ్మట వెంకటేశ్వర్లు గౌడ్, సమ్మెట శ్రీరాములు గౌడ్,బాలగాని రాజు గౌడ్,బత్తిని రాజ బాబు గౌడ్,సట్ల అనిల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

మామునూరు ను అసెంబ్లీ నియోజకవర్గంగా చేయాలి

ప్రజా పాలనలో అధికారులకు గ్రామ ప్రజల వినతి

వరంగల్ సిటి ఎప్రిల్2 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మామునూరును అసెంబ్లీ నియోజక వర్గంగా చేయాలని సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర విజయ్ ప్రభుత్వ అధికారులను కోరారు.ఖిలా వరంగల్ మండలం 43 వ డివిజన్ మామునూరు గ్రామంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖి గ్రామ సభ నిర్వహించారు.అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా అన్ని అర్హతలు ఉన్న మామునూరు అసెంబ్లీ నియోజకవర్గం చేయాలని ఎర్ర విజయ్ కోరారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మామునూరు మండల సాధన సమితి ఆధ్వర్యంలో మామునూరును నియోజకవర్గ కేంద్రం చేయాలని గ్రామస్తులు ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. అలాగే మామునూరు ను మండల కేంద్రం చేయాలి. మామునూరు ఎయిర్ ఫోర్టులో స్థానికులకు అర్వహత ను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వినతి పత్రాల్లో కొరారు.ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ విక్టర్, ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక స్పెషల్ ఆఫీసర్ గఫూర్,ప్రభుత్వ అధికారులు సలీం,రోజ్ మేరీ కల్పన,మాచర్ల యాదగిరి,గంట సత్యనారాయణ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, బండి సాంబయ్య యాదవ్, నోముల రాజముత్తారెడ్డి, ఈద ప్రభాకర్,ఊరుకొండ రమేష్,బొప్పరాజు ప్రభాకర్, మడిపల్లి నాగేందర్,నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందలో వైభవంగా హనుమాన్ జయంతి శోభాయాత్ర

వర్ధన్నపేట/ ఏప్రిల్ 02 ప్రభాత వార్త

వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత వేడుకగా జరిగాయి. గురువారం శ్రీ ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర గ్రామ పుర వీధులలో ఘనంగా సాగింది. గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ల నరసింహ స్వామి, ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద వేడుకలు మొదలయ్యాయి. స్వామివారి పంచలోహ విగ్రహానికి అర్చకులు పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం విగ్రహాన్ని

అలంకరించి శోభాయాత్రను వైభవంగా ప్రారంభించారు.

మారుమోగిన జై హనుమాన్ నినాదాలు

గ్రామ పురవీధుల గుండా సాగిన ఈ యాత్రలో మహిళలు, యువకులు, పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు చేసిన ఖిజై హనుమాన్ఖి నినాదాలతో ఇల్లంద గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. యువత ఉత్సాహంగా పాల్గొని యాత్రను విజయవంతం చేశారు.

ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగు రాకేష్ రెడ్డి, ఎస్.ఐ సాయిబాబు,పి.ఏ.సి.ఎస్ మాజీ ఛైర్మన్ రాజేష్ ఖన్నా, బీజేపీ నాయకులు అడుప రాజు , శ్రీ ఛత్రపతి యూత్ సభ్యులు సంపత్ జోగుల, బేతి ప్రసన్న, రాము, అనిల్, రాజు, శివ, మహంత్, వెంకట రమణ, సాయి, అభి, శ్రవణ్, నాగరాజు, బిట్టు, విష్ణు, నిఖిల్, రతన్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

కొనాయిమాకుల గ్రామ సభలోపాల్గొన్న కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త

వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని కొనాయి మాకుల గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో ముఖ్య అతిథి గా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. వీరిని గ్రామ సర్పంచి వజ్ర రాజు, గీసుగొండ ఎమ్మార్వో , ఎంపీఓ లు పూల బొకేలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కుడాచైర్మన్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పౌరుడికి న్యాయం జరగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ 99 రోజుల ప్రగతి ప్రణాళికను రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల బాగస్వామ్యం పెంచి,ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గ్యాస్ సిలిండర్, పెన్షన్లు, గృహ జ్యోతి, కళ్యాణ లక్ష్మీ మ్మ వివిధ పథకాలపై చర్చించి,లబ్దిదారుల నుండి అభిప్రాయాలను సేకరించారు.ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన ఖి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకంఖి ఇంటర్మీడియెట్ వరకు అల్పాహార పథకం, దివ్యాంగులైన ఇంటర్మీడియెట్ విద్యార్థులకు రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్డ్ వాహనాల పంపిణీ ల గురించి, వివరించారు. గ్రామానికి కావాల్సిన మౌలిక వసతుల గురించి చర్చించి నమోదు చేశారు. ఈ ప్రణాళికలో భాగంగా గ్రామానికి వర్తించే పలు కీలక అంశాలను ప్రజలకు వివరించారు: పారిశుద్ధం పరిసరాల పరిశుభ్రత ను ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా చేపట్టింది.విద్య, వైద్య రంగాల బలోపేతం ,రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల లభ్యత ,వ్యవసాయ సంబంధిత సమస్యల తక్షణ పరిష్కారం గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు స్కిల్ ట్రైనింగ్ , ఉపాధి అవకాశాలు కల్పించడం. గ్రామీణ యువత పెడదోవ పట్టకుండా డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక అవగాహన. ప్రభుత్వం చేపడుతున్న ఈ బృహత్తర కార్యక్రమంలో గ్రామ ప్రజలంతా భాగస్వాములై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, ప్రజా సభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి, వార్డు సభ్యులు, మండల ప్రత్యేక అధికారి డి సురేష్, ఎం ఆర్ ఓ రియాజుద్దీన్, ఎం పి ఓ పాక శ్రీనివాస్, ఏవో హరిప్రసాద్ బాబు, డి ఈ .రవి ,ఏపిఎం ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈగ శ్రీహరి పదో వర్ధంతి నాటక రంగానికి ఆయన సేవలు చిరస్మరణీయం

వర్ధన్నపేట/మార్చి 02 ప్రభాత వార్త

భారతీయ నాటక కళా సమితి వ్యవస్థాపక సభ్యులు స్వర్గీయ ఈగ శ్రీహరి పదో వర్ధంతి సందర్భంగా గురువారం వర్ధన్నపేట భారతీయ నాటక కళా సమితిలో ఆయనకు ఘన నివాళులర్పించారు. కళా సమితి కార్యవర్గ సభ్యులు, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నాటక కళా రంగానికి శ్రీహరి అందించిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. నాటక రంగాన్ని బతికించడమే కాకుండా, ఎంతోమంది యువ కళాకారులకు ఆయన స్ఫూర్తిగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కళాకారుడు చిత్తశుద్ధితో కృషి చేయడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళా సమితి అధ్యక్షులు మహమ్మద్ అప్సర్ పాల్గొని, శ్రీహరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నాటక రంగం ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని, ఆయన జ్ఞాపకార్థం కళా సమితి మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

పూర్తయిన ఇండ్లలో గృహప్రవేశం చేయాలి

- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

మంజూరైన ప్రతీఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ఏప్రిల్, మే ఈ రెండు నెలల వర్కింగ్ సీజన్‌లోనే మొదటి విడత ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గం రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలపాలని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గృహ నిర్మాణశాఖ అధికారులకు సూచించారు. గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఘనపూర్ నియోజకవర్గానికి సంబంధించి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై మండలాల వారీగా గృహ నిర్మాణ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలుసుకొని, అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే వెంటనే గృహ ప్రవేశం చేయించాలన్నారు. రోజుకు రెండు గ్రామాల చొప్పున కార్యాచరణ ప్రణాళికతో ఇళ్ల నిర్మాణాలను పర్యవేక్షించాలన్నారు. 15రోజులలో మరోసారి సమీక్షా సమావేశ ఉంటుందని ఆ సమావేశానికి

పూర్తి స్థాయి నివేదికతో రావాలని సూచించారు. మే 31డెడ్‌లైన్‌గా పెట్టుకొని మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లనిర్మాణం పూర్తి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మాట్లాడుతూ పేదల గృహ స్వప్నాన్ని సాకారం చేయడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని తెలిపారు. పనుల పర్యవేక్షణను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతీదశలో బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో గృహనిర్మాణ పీడీ మాతృనాయక్, ఆయా మండలాల ఏఈలు, పాల్గొన్నారు.

ప్రజాసేవలో నిబద్ధత - పారదర్శకతకు ప్రాధాన్యం

- ట్రైనీ గ్రూప్-I అధికారులతో సమావేశం

- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజాసేవలో నిబద్ధత, పారదర్శకతే ప్రాధాన్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ట్రైనీ గ్రూప్-1 అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు అందరూ తమవిధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సమావేశంలో ముఖ్యంగా ట్రైనీఅధికారులు నేర్చుకున్న పలుఅంశాలపై చర్చించారు. అధికారులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిజాయితీతో పనిచేయాలని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టంచేశారు. అలాగే జీవితంలో ఇంతటితో ఆగిపోకుండా మరింత ఉన్నతస్థాయికి చేరుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ప్రధానంగా కృత్రిమమేధ, డిజిటల్ సాధనాల వినియోగంతో పనితీరును సులభతరం చేయాలని సూచించారు. కార్యాలయాల్లో పారదర్శక విధానాలు అమలు చేయడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంపొందించాలని తెలిపారు. అంతేకాకుండా, అధికారుల ప్రవర్తనలో నిజాయితీ, సమగ్రత

ఉండాలని, సరైన నిర్ణయాలపై నిలబడాలని సూచించారు. అదే విధంగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమాజానికి మంచి సేవలు అందిస్తూ, తమ జీవన ప్రగతిలో అభివృద్ధి చెందాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ సాధనాల ద్వారా పనితీరును వేగవంతం చేయాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాల పెంపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో డీఆర్డీఓ వసంత, అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, డీపీఎంలు, పాల్గొన్నారు.

గంగాపురంలో మద్యం విక్రయిస్తే రూ.50వేల జరిమానా..!

బచ్చన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

తమ గ్రామంలో ఈనెల 10నుంచి మద్యపాన నిషేధం అమలు చేస్తున్నట్లు బచ్చన్నపేట మండలం గంగాపూర్ గ్రామసర్పంచ్ జిల్లెల్ల భాస్కర్‌రెడ్డి ప్రకటించారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99లో కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో మెజార్టీ ప్రజల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మద్యపాన విక్రయాలవల్ల ఎన్నో కుటుంబాలు తాగుడుకు బానిసై, చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు. అందులో భాగంగానే ప్రజలంతా ఏకతాటిపైకి ముందుకు వచ్చి, గ్రామంలో

మద్యపాన నిషేధానికి నడుంబిగించారని ఆయన వెల్లడించారు. గ్రామసభ తీర్మానం కాదని గ్రామంలో మద్యం విక్రయించిన వారికి పంచాయతీ ఆధ్వర్యంలో రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా మద్యం విక్రయిస్తున్న వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టిస్తే రూ.5వేల నజరానా అందిస్తామని వెల్లడించారు. గ్రామాభివృద్ధికి ప్రతీఒక్కరూ కలిసిరావాలని ఆయన పిలుపు ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందించేలా కృషి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో అత్యధిక నిధులు తీసుకువచ్చి గ్రామంలో దశల వారిగా సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిలుకర కుమారస్వామి, వార్డు సభ్యులు అనసూయ, రాధిక, రవళిక, మమత, కవిత, భారతమ్మ, తిరుపతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, ప్రజలు, మహిళలు,యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలుపర్చాలి

జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా

తరిగొప్పుల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం తరిగొప్పుల మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ముందుగా రాష్ట్రగీతాన్ని ఆలపించి అనంతరం వివిధశాఖల అధికారులు వారిపరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల తీరును క్షుణ్ణంగా సభకు వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, వ్యవసాయ పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ

ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజనపథకం ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీఅర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోసిన్, మండలప్రత్యేక అధికారి రాణాప్రతాప్, గ్రామ సర్పంచ్ జ్యోతిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

జనగామ వార్త

పాపన్నగౌడ్ పోరాటం చిరస్మరణీయం

జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

సామాజిక సమానత్వం, న్యాయంకోసం సర్దార్‌సర్వాయిపాపన్నగౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయం అని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా తెలిపారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయంకోసం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. పాపన్నగౌడ్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమనిఆయన ఆశయాలను ప్రతీఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ సేవలను స్మరించుకోవడం ద్వారా సమాజంలో మంచివిలువలు పెంపొందుతాయని కలెక్టర్ తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బంది కూడా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎన్.ఎల్. నరసింహరావు, ఏబీసీడీఓ రవీందర్, డీఎల్పీఓ (ఇంచార్జి)వెంకట్ రెడ్డి, దిశ కమిటీ సభ్యులు బక్క శ్రీనివాస్, బీసీ కుర్మ సంఘం జనరల్ సెక్రటరీ జోయ మల్లేష్, వైద్యులు బిక్షపతి, బీసీ జేఏసీ అధ్యక్షులు, వసతిగృహ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు

జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లపై డీసీపీ రాజమహేంద్రనాయక్ తో కలిసి కులసంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 5న బాబుజగ్జీవన్ రామ్ జయంతి అలాగే 14వ తేదీన బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్లు పక్కాగా ఉండాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లు సమాజ సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలను గుర్తు చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వారి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎస్సీ సంక్షేమఅధికారి విక్రమ్, ఆర్డీఓ గోపీరాం, మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కులసంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో ఘనంగా ఏక్తాయాత్ర..

జనగామ టౌన్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

హనుమాన్ ఏక్తా యాత్ర గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. భక్తుల జయ జయ ధ్వానాలు, కాషాయ జెండాల రెపరెపలమధ్య పట్టణ వీధులన్నీ హనుమాన్ నామస్మరణతో మారుమోగాయి. రైల్వే స్టేషన్‌దగ్గరలో వున్న హనుమాన్ మందిరం వద్ద ప్రారంభమైన ఏక్తాయాత్ర నెహ్రూ పార్కు నుండి బస్టాండ్ వరకు కొనసాగింది. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది యువకులు, భక్తులు ఈ యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ కాషాయ కండువాలు ధరించి భక్తి భావంతో కదిలారు. యాత్రలో ఏర్పాటుచేసిన భారీ హనుమాన్ విగ్రహం, కళాకారుల వేషధారణలు , డిజెపాటల మధ్య యువత నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్థానిక వ్యాపారులు, ప్రజలు యాత్రకు పూలమాలలతో స్వాగతం పలికారు.

పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాము

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ అన్నారు. గురువారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 25వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఒక ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలును,అభివృద్ధిని నేరుగా

ప్రజల వద్దకు చేర్చేందుకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వార్డుల్లో నెలకొన్న డ్రైనేజీ, మట్టి రోడ్ల, మంచినీటి సరఫరా,విద్యుత్ దీపాలు,పరిసరాల పరిశుభ్రత వంటి మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి పెడతామని అతి త్వరలోనే సమస్యలన్నింటిని కూడా పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు తెలియజేశారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ హామీ ఇచ్చారు. 25వ వార్డుకు ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు.అనంతరం వార్డు ప్రజలతో పలు సమస్యలపై చర్చించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కటా ప్రభాకర్,వార్డు ముఖ్యులు కీసర నరేందర్, కీసర వెంకటేశ్వర్లు, కాటా అఖిల్,కీసరి రాజీవ్,నల్గొండ వంశీ,స్వామిశెట్టి శేఖర్,శోభన్ బాబు,చీకటి శివమణి,మున్సిపల్ అధికారులు,వార్డ్ ఆఫీసర్, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు,మహిళా సంఘాలు సభ్యులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రజలందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని 10వ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ అన్నారు. గురువారం ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు వార్డు అభివృద్ధిని నేరుగా ప్రజల వద్దకు చేర్చేందుకు అదే విధంగా ప్రజా సమస్యలు నేరుగా అధికారులకు తెలుపుటకు సమస్యల పరిష్కారానికి ఈ వార్డు సభ ఉపయోగ పడుతుందని అన్నారు. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రజలు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు, వార్డుల్లో నెలకొన్న డ్రైనేజ్‌మట్టి రోడ్ల, మంచినీటి సరఫరా,విద్యుత్ దీపాలు,పరిసరాల పరిశుభ్రత

వంటి మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు తెలియజేశారు. వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా ప్రయత్నం చేస్తానని తెలియజేశారు. వార్డు అభివృద్ధికి వార్డు ప్రజలు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే వార్డు అభివృద్ధి, పరిశుభ్రంగా ఉంటుంది అని అన్నారు. వార్డులో చెట్లను పెంచాలని,అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని అన్నారు. 10 వార్డుకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు. అనంతరం వార్డు ప్రజలతో పలు సమస్యలపై చర్చించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ కాటం భాస్కర్, డీఎల్‌పీవో రాజీవ్ కుమార్, వార్డు ఆఫీసర్ మహమ్మద్ రహీం పాషా, పల్లె దవాఖాన డాక్టర్ భావన, విద్యుత్ లైన్ మెన్ రాజు, ఆర్‌పి సువర్ణ, బీసీ హాస్టల్ వార్డెన్ భాస్కర్, వార్డు సభ్యులు కొలువుల వెంకట్, అరెపెల్లి బాబు, లక్క రాజు, ఆవుల శ్రీకాంత్, పున్నం రాజు, ఎడెల్లి అశోక్, మామిడాల సదాలక్ష్మి, ఉదయగిరి నాగమణి, సరిత వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పల్లె సీమలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలు

నల్లబెల్లి ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పల్లె సీమలే దేశ ప్రగతికి పట్టుకొమ్మలని నాడు పెద్దలు చెప్పిన విధంగా ప్రతి గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రజా పాలనలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొండాయిలపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ ఎరుకల స్వప్న నరేష్ అధ్యక్షతన జాతీయ ఉపాధి హామీ పనుల నిధుల నుండి సిసి రోడ్డు పనులను చిట్యాల తిరుపతిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రత్యేక దృష్టితో నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాలు రాజకీయాలకు అతీతంగా సమగ్ర అభివృద్ధి చెందుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో కనీస వసతుల కల్పన పక్కా రోడ్ల ఏర్పాటే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆయన గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కేవలం రెండున్నర సంవత్సరాలలో అభివృద్ధి చెందిందని.ఇందుకు నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిస్వార్థ సమర్థ పాలనే అన్నారు. సంక్షేమ పథకాలు రాజకీయాలకు అతీతంగా అమలు కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక

ఉపసర్పంచ్ నాగిరెడ్డి.మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పెంతల కొమర రెడ్డి బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబ రఘుపతి మండల కార్యదర్శి జిల్లా.మునీందర్ నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్ నాయకులు డేగల కృష్ణ ఎరుకల రవి కార్యకర్తలు గ్రామస్తులు ప్రతాపరెడ్డి లక్ష్మణ్ రెడ్డి. కొనగాని అనంతరాములు.కొనకటి రమేష్. వీరస్వామి.కీసరి రామ.పెంతల విజయ. తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డా కాంగ్రెస్ ప్రభుత్వమే

-ఎమ్మెల్యే మాధవరెడ్డి

ఖానాపురం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అభివృద్ధికి అడ్డా అంటే కాంగ్రెస్ ప్రభుత్వమే అని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని బుదరావుపేట గ్రామంలో గురువారం 99 రోజుల ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేరుస్తూ ప్రజల మన్ననలను పొందుతుందని రాభోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం

ఖాయమని అన్నారు. నిరుపేదలకు ఇండ్ల మంజూరి చేస్తూ రేషన్ కార్డు లేని వ్యక్తులకు రేషన్ కార్డులను ఇస్తూ మరెన్నో బృహత్తర కార్యక్రమాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల అండదండలు ఎప్పటికి ఉంటాయని అన్నారు. మహిళల అభివృద్ధి కోసం మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి వడ్డీలేని రుణాలను మంజూరి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల కోసం రైతు భరోసా లాంటి కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. గత కాంగ్రెస్ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలను ఇతర ప్రభుత్వాలు కాపీ కొట్టాయని హామీలు మేమే అమలు చేస్తున్నామని గొప్పలకు పోయారే తప్పా వారు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, జిల్లా మైనార్టీ అధికారి రమేష్, డీఎంహెచ్‌వో సాంబశివరావు, బుదరావుపేట సర్పంచ్ రాణి, తహసీల్దార్ రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట వార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ అన్నారు. గురువారం ఏకో క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ పర్యావరణ పరిరక్షణ సంస్థ అనుబంధంగా, తెలంగాణ నేషనల్ గ్రీన్ క్రాప్స్ సౌజన్యంతో విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు మిల్లెట్స్, ఫ్రూట్ సలాడ్ వినియోగం – ప్లాస్టిక్ నిషేధం – జూట్ బ్యాగుల తయారీ – పేపర్ వినియోగ ప్రాధాన్యత వంటి అంశాలపై గురువారం ప్రత్యేక అవగాహన వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను అలవరచుకోవడంతో పాటు, ప్రకృతికి మేలు చేసే జీవనశైలిని స్వీకరించాలన్నారు. మిల్లెట్స్ వినియోగం ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో, ప్లాస్టిక్ వినియోగం ప్రకృతికి అంతే నష్టం కలిగిస్తుందన్నారు. ప్రకృతిలో దొరికే సేంద్రియ ఆహారాలపై విద్యార్థులు తమ బాధ్యతగా గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో చైతన్యాన్ని పెంచి సమాజ మార్పుకు దోహదపడతాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ఒక రోజు పాటించే కార్యక్రమం కాదు, అది ప్రతి రోజు పాటించాల్సిన జీవన విధానమన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జామినేషన్ కంట్రోలర్ ఎస్ కమలాకర్, స్టాఫ్ సెక్రటరీ రహీముద్దీన్ తో పాటు అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

నర్సంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని 17వ వార్డు కౌన్సిలర్ సలావుద్దీన్ఆయుబ్‌ఖాన్ అన్నారు. గురువారం వార్డు పరిధిలోని షాదీఖానలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, మౌళిక వసతులు ఏర్పాటు, తదితర అనేక అంశాలపై నేరుగా ప్రజలతో చర్చించి అభిప్రాయాలను తీసుకున్నారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ వార్డు అభివృద్ధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామన్నారు. అభివృద్ధిలో ప్రజల అభిప్రాయానికి తగిన ప్రధాన్యత ఇస్తామన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో వార్డులో మౌళిక వసతులు కల్పిస్తామన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల లబ్ధిదారుల ఎంపికలో దరఖాస్తులను స్వీకరించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ కాట శ్రీనివాస్, పట్టణ మైనార్టీ ఉపాధ్యక్షుడు నిజాంమసూద్‌అలీబేగ్, ఆర్పీ చైతన్య, డ్వాక్ర గ్రూప్ అధ్యక్షురాలు అబేద, ఆశా వర్కర్ కొమురమ్మ, వార్డు సభ్యులు గుడికందుల సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి

చెన్నారావుపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో మృతురాలి కుటుంబానికి గ్రామ సర్పంచ్ దారావత్ రమేష్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి చేశారు. గ్రామంలోని ఎస్సీ కాలనికి చెందిన చింతల రేఖ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు గ్రామ సర్పంచ్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే తమవంతు సహాయంగా యాభై కిలో బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానికులు, మంద విజయ్, లావుడ్య చందులాల్, మంద చిన్ను, జన్ను రాంబాబు, గుగులోతు కిరణ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు రోడ్డుపై వంటావార్పు

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

ఆర్టిజన్ ఆన్ మ్యాస్ కార్మికుల ధర్నా ఉధృతం సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకువెళతాం డిమాండ్ చేసిన కార్మికులువిద్యుత్ సర్కిల్ కార్యాలయం వద్ద వంట వార్పు నిర్వహించిన ఆర్టిజన్, ఆన్మాన్ కార్మికుల ధర్నా కార్యక్రమం ఉధృతంగా కొనసాగింది. టీవీఏ జేఏసీ చైర్మన్ నాగుల తిరుపతి రెడ్డి కన్వీనర్లు మొత్కూరి. కోటి, తిప్పరపు రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెండు డివిజన్ల నుండి సుమారు మంది కార్మికులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా జేఏసీ కన్వీనర్ యల్లా సురేందర్ రెడ్డి హాజరైనారు. విద్యుత్ సంస్థలో ఒకే సర్వీస్ రూల్స్ ఉండాలని తెలిపారు ఆర్టిజన్ కార్మికులకు ఒక సర్వీస్ రూల్స్ ఓఎన్ఎమ్ కార్మికులకు ఒక సర్వీస్ రూల్స్ అమలు పరుస్తున్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన తెలంగాణ విద్యుత్ సంస్థలో ఈ విధానం నడుపుతున్నారు. తక్షణమే విద్యా అర్హతను బట్టి ఆర్టిజన్ కార్మికులు అందర్ని ఏపీఎస్ఈబి రూల్స్ తో కన్వర్జన్స్ చేయాలని డిమాండ్ చేశారు అలాగే తెలంగాణాలో రెండు డిస్కాంలు ఉన్నాయి. ఒకటి. ఎస్పీడీసీఎల్ రెండవది ఎన్పీడీసీఎల్ ఎస్పీడీసీఎల్ లో అన్మాన కార్మికులను ఆర్టిజన్ గా గుర్తించారు. ఎస్పీడీసీఎల్ లో గుర్తించలేదు ఇది ఎక్కడి న్యాయం ఎస్పీడీసీఎల్ లో అన్మాండ్ కార్మికులను ఆర్థికంగా గుర్తించినట్లు ఎస్పీడీసీఎల్ లో

గుర్తించాలని ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు మా న్యాయమైన కోరికలు నెరవేర్చకపోతే ఇప్పటికీ సమ్మ నోటీసు ఇచ్చినాము ఎన్పీడీసీఎల్ ధర్నా అనంతరము ఏ క్షణం ఐనా సమ్మెకు పోతామని తెలిపారు అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణా విద్యుతు జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ నాగుల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ, ఆర్టిజన్ కార్మికులకు కన్వక్షన్ చేయడం వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఆర్థిక భారం ఉండదని స్పష్టం చేశారు. విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క ఆర్థిక భారం పడినటువంటి సమస్యలు రాష్ట్రంలో ఏమి ఉన్న పరిష్కరిస్తామని తెలిపారు విద్యార్హతల ఆధారంగా ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అమలు చేస్తూ తక్షణమే స్వరన్ చేపట్టాలని డిమాండ్ చేశారు గతంలో వచ్చిన ఎన్ ఎంఆర్ విలేజ్ ఎలక్ట్రికల్ వర్కర్ వ్యవస్థ తీసుకు వచ్చివిద్యుత్ సంస్థలో ఎట్లా విలీనం చేసుకున్నారో తెలిపారు జిల్లా కన్వీనర్ మొత్కూరి కోటీ, తిప్పరపు రాజు మాట్లాడుతూ, ఎన్పీడీసీఎల్ పరిధిలో సుమారు 1600 మంది ఆన్లైన్ కార్మికులు అన్యాయ పరిస్థితుల్లో పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్పీడీసీఎల్లో అమలు చేస్తున్న విధానాన్ని అనుసరించి, ఎన్పీడీసీఎల్లో కూడా ఆన్మ్యాన్ కార్మికులను ఆర్టిజన్ గుర్తించాలని తెలిపారు అలాగే మీటర్ రీడర్స్ పీస్ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని తీవ్రంగా డిమాండ్ చేశారు. ప్రభుత్వం యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే, 4తారీఖున జెన్ కో గేట్ పాల్వంచ్ లో ధర్నా కార్యక్రమం చేసి మానిరసన తెలుపుతామన్నారు. అనంతరం ఏడో తేదీన ఎన్పీడీసీఎల్ కార్యాలయం వద్ద భారీ ధర్నా చేపట్టి, ఎనిమిదో తేది నుండి నిరవధిక సమ్మెలోకి దిగుతామని కఠిన హెచ్చరిక జారీ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఏ క్షణమైన సమ్మెకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని నాయకులు స్పష్టం చేశారు.విద్యుత్ ఆర్టిజన్ ఆన్ మ్యాన్ కార్మికుల ధర్నాకు సంఘీభావంగా ఐఎన్ టియుసి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కట్ల సదయ్య ప్రధాన కార్యదర్శి నిమ్మల మల్లేష్ తెలిపారు అనంతరం వంట వార్పు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ ధర్నాలో ఆర్టిజన్ అన్మాండ్ కార్మికులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

అంబేద్కర్ వాదాన్ని దశ దిశ చాటిన వ్యక్తి కట్టయ్య కట్టయ్య

ఏవైఎస్ రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య

చిట్యాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వాదాన్ని దశ దిశల చాటిన మహోన్నత వ్యక్తి బొమ్మల కట్టయ్య అని ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏ వై ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో బొమ్మల కట్టయ్య 82 వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కట్టయ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకుడు పుల్ల మల్లయ్య తో పాటు కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య లు హాజరై మాట్లాడారు. అంబేద్కర్ వాదాన్ని , సిద్ధాంతాలను దళితులు చేరవేసి న అభ్యుదయ వాది కట్టయ్య అని ఆయన సేవలను కొనియాడారు. పేద, మధ్యతరగతి, దళితుల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేసి న గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. టేకుమట్ల మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో అగ్రవర్ణాల ప్రజలు మాదిగ కులస్తులను గ్రామ బహిష్కరణ చేసిన విషయాన్ని తెలుసుకున్న కట్టయ్య గ్రామానికి చేరుకుని మాదిగల పట్ల నిలబడి నినదించినట్లు గుర్తు చేశారు. ఆయన జీవిత జీవిత కాలమంతా అంబేద్కర్ వాదాన్ని చాటారని స్పష్టం చేశారు. ఆయన ఆశయ సాధన కోసం మాదిగలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకుడు దెబ్బట రమేష్, అంబేద్కర్ సంఘం మండల ప్రచార కార్యదర్శి కటుకూరి రాజు, చిట్యాల, మొగుళ్లపల్లి మండలాల నాయకులు రాజు, సదానందం, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో ఘనంగా పాపన్న వర్ధంతి వేడుకలు

పాల్గొన్న సీఐ నరేష్ కుమార్ గౌడ్

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనలో పయనించాలని సీఐ నరేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ నరేష్ కుమార్ గౌడ్, తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ లు మాట్లాడుతూ బహుజనుల ఆత్మగౌరవం కోసం, పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని, అయన గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని అన్నారు. పీడిత జనుల కోసం, బహుజుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన పాపన్న గౌడ్ చేసిన సేవలు మనందరికి గర్వకారణమన్నారు. ప్రతి మండలకేంద్రంలో పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేసుకుని, ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడుక సుధాకర్ గౌడ్, జిల్లా నాయకులు కూనూరి సురేష్ గౌడ్, బుర్ర సునిత గౌడ్, పెరుమాండ్ల తిరుపతి గౌడ్, బుర్ర కుమారస్వామి గౌడ్, జగన్ గౌడ్, ముత్యాల రాజబాబు గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గైని ఎల్లా గౌడ్, నాగపూరి సమ్మయ్య గౌడ్, ఏరుకొండ గణపతి గౌడ్, విజేందర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, చుక్క బాలరాజు గౌడ్, కోల తిరుపతి గౌడ్, కోల శ్రీనివాస్ గౌడ్, గడ్డం శేఖర్ గౌడ్, వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు..

ప్రజల సంక్షేమం కోరుకునేదే కాంగ్రెస్ పార్టీ

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

భూపాలపల్లి పట్టణంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 3, 20, 21 వార్డ్ సభలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలు గురించి వివరించారు. స్థానిక వార్డుల అభివృద్ధిపై దృష్టిసారిస్తూ, భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి అప్‌గ్రేడేషన్‌కు కృషి చేస్తామని తెలిపారు. అలాగే గృహలక్ష్మి పథకం కింద ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, విద్యా రంగ అభివృద్ధిపై కీలక అంశాలను ప్రస్తావించారు. అలాగే భూపాలపల్లి నియోజకవర్గంలో రైతుల కోసం మక్క కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నామని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రజల సమస్యలను పరిష్కరించి సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలోట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్ ,మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు అరుణ్ రావు, రాజు నాయక్ ,శారద స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

వడదెబ్బతో కౌలు రైతు మృతి

భూపాలపల్లి టౌన్ (గణపురం), ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో వడదెబ్బతో కౌలు రైతు పెండ్యాల తిరుపతి (34) పొలంలోనే మృతి చెందాడు. బుధవారం పొలానికి వెళ్లిన ఆయన రాత్రి వరకు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. గురువారం ఉదయం తోటి రైతులు మృతదేహాన్ని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎండ తీవ్రత కారణంగానే వడదెబ్బ తగిలి మరణించి ఉంటారని భావిస్తున్నారు. పోలీసులు కౌలు రైతు మృతి పై విచారణ చేస్తున్నారు..

విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

ఏ డి ఈ ని కలిసిన వార్డు సభ్యుడు తౌటం నవీన్

చిట్యాల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో అపరిస్కృతంగా ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వార్డు సభ్యుడు తౌటం నవీన్ కోరారు. ఈ మేరకు సర్పంచ్ తౌటం లక్ష్మి ఆదేశాల మేరకు ఏ డి ఈ సుందర్ కుమార్ ను గురువారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్ర శివారు రాంనగర్ కాలనీ, వెంకట్రావుపల్లి(సి), క్వార్టర్స్ కాలనీ, గ్యాస్ గోడౌన్, హనుమాన్ టెంపుల్, మెయిన్ రోడ్డు లలో వినియోగదారుల, ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక లైన్ లు ఏర్పాటు చేయాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్ వైర్లను తొలగించాలని, అవసరమున్న చోట ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటుచేసి చుట్టూ కంచ వేయాలని ఏడిఈ కి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు. సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు.

బయ్యారంలో జోరుగా పేకాట..?

-రోడ్డున పడుతున్న కుటుంబాలు

-పట్టించుకొని సంబంధిత అధికారులు

బయ్యారం,ఏప్రిల్2,ప్రభాతవార్త:

బయ్యారం మండలకేంద్రంలో పేకాట జోరుగా సాగుతుంది. సరదాగా మొదలై.. ఆ తర్వాత బానిసై జేబులను గుల్లచేయడంతో పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. యువత పేకాటకు మొదట ఆకర్షితులై వ్యసనంగా మారుతున్నారు. మండల కేంద్ర శివారు ప్రాంతాల్లో పేకాటరాయుళ్లు గ్రామస్థులకు కనబడకుండా గ్రామ శివార్లను అడ్డాగా చేసుకుంటున్నారు. పాలవాగు పరివాహక ప్రాంతం, పొలాలు, గాజులబోడు తదితర

ప్రాంతాల్లో పేకాట ఆడుతున్నట్లు సమాచారం. ఉదయం నుండి సాయంత్రం వరకు పేకాట కొనసాగడంతో వేల రూపాయలు చేతులు మారుతున్నాయి. పేకాట నిర్వహకులు ఉదయం వేళల్లో రెక్కీ నిర్వహించి ఏ ప్రాంతంలో పెడితే పేకాట రాయుళ్లు వస్తారో అక్కడ అడ్డాలు ఏర్పాటు చేస్తున్నారు. పేకాట ఆడే స్థలానికి కొద్దిదూరంలో నిఘా ఉంచుతారు. ఆటలో డబ్బులు పోయిన వారికి మినీ ఫైనాన్షియర్లు డబ్బు అప్పుగా ఇస్తున్నారు. రూ.10వేలు ఇస్తే తర్వాత రూ.11వేలు ఇవ్వాల్సి ఉంటుందని ఒప్పందం చేసుకుంటున్నారని తెలుస్తుంది. మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యక్తులతో ఆట కొనసాగిస్తున్నట్లు సమాచారం. పేకాటతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. యువకులు అప్పుల బారిన పడుతున్నారు. పేకాట ఆడే వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి

గార్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త:

శ్రీ ఆంజనేయ స్వామి జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని తూర్పు ఆంజనేయస్వామి ఆలయం, అంబేద్కర్ నగర్‌లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం, మర్రిగూడెంలోని శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆంజనేయస్వామి జయంతిని ఘనంగా నిర్వహించారు. గురువారం పలు ఆలయాల్లో వేద మండితులు, అర్చకులు శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాలకు తమలపాకులతో తైలాభిషేకం చేసి హనుమాన్ కుంకుమలు అద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సాయిబాబా మందిరంలో ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి జక్కుల పాండురంగారావు భక్తజన మండలి ఆధ్వర్యంలో 108సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో వీరహనుమాన్ భక్తులు కంఠం వెంకన్న లక్ష్మి దంపతులు, లింగసాయి, నరేష్ కుటుంబ సభ్యులతో కలసి మహా అన్నదానం నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేశారు. ప్రముఖులు, భక్తులు,భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల భద్రతే పోలీస్‌ల లక్ష్యం

-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్2,ప్రభాతవార్త:

ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్‌శాఖ పనిచేస్తుందని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణం లోని షాదీఖానా వద్ద జరిగిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు పట్టణంలోని 21,22, 23,24,25,26,36 వార్డుల కౌన్సిలర్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అదేవిధంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగదారుల గురించి సమాచారం అందించాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రతి వార్డులు, కాలనీల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు, ప్రజా ప్రతి నిధుల సహకారంతో మన వార్డు - మన బాధ్యత అని మార్పు కనిపించేలా కృషిచేయాలని టౌన్ ఇన్‌స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి కోరారు.

పినిరెడ్డిగూడెంలో రేషన్‌షాప్‌ను ఏర్పాటు చేయాలి

గార్ల,ఏప్రిల్2,ప్రభాతవార్త:

మండల పరిధి పినిరెడ్డి గూడెం పంచాయతీలో నూతన రేషన్ షాప్‌ను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, చింత ఎల్లయ్య, గ్రామశాఖ కార్యదర్శి వంగూరి కొండయ్యలు డిమాండ్ చేశారు. పినిరెడ్డిగూడెం గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రజాపాలన గ్రామసభలో సర్పంచ్ కేలోతు వీరన్న, అధికారులు జి.లలిత, రాజ్యలక్ష్మి లకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మశాన వాటికలోను, పోచారం క్రాస్ రోడ్డు నుండి గ్రామం వరకు స్థంభాలు వేసి వీది లైట్లు ఏర్పాటు చేయాలని, వేసవిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని అవసరమైన చోట సీసీ రోడ్లు, డ్రైనేజిలు, విద్యుత్ స్థంభాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని ప్రధాన సెంటర్‌లలో ఉన్న సెంట్రల్ లైటింగ్ సిస్టం మరమత్తులకు గురికావడంతో ప్రధాన సెంటర్‌లో చీకట్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మరామత్తులు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి లలిత స్మశాన వాటికలో లైటింగ్ ఏర్పాటు చేసేందుకు తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు కొండయ్య, రమేష్, లక్ష్మారెడ్డి, కొండల్‌రావు, మంగిలాల్, సాయిలు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ వర్ధంతి

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్2,ప్రభాతవార్త:

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిని పురస్కరించు కొని గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్ హాజరై సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న చేసిన సేవలను కొనియాడారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ సమావేశంలో బిసి వెల్ఫేర్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస్, జిల్లా క్రీడల అధికారిణి జ్యోతి, వెంకటేశ్వర్లు, రవీందర్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

సర్ధార్ సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలి

-సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్

బయ్యారం,ఏప్రిల్2,ప్రభాతవార్త:

బహుజనుల ఆత్మగౌరవం కోసం పీడిత పక్షాల కోసం జీవితాంతం పోరాడిన మహా యెధుడు సర్ధార్‌సర్వాయి పాపన్న గొప్పతనాన్ని భావితరాలకు అందించాలని కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ అన్నారు. గురువారం గంధంపల్లి చౌరస్తాలో సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతిని పురస్కరించుకొని పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన పాపన్నగౌడ్ తెలంగాణలో పుట్టడం మనందరికి గర్వకారణ మన్నారు. చ్తినూరి భాస్కర్, రంగు సారయ్య, దుర్గారావు, రాందాస్, రాంబాబు, రామ్మూర్తి, బిక్షపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన గ్రామసభ

-సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్‌నాయక్

బయ్యారం,ఏప్రిల్2,ప్రభాతవార్త:

బయ్యారం మండలం సింగారం గ్రామంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక గ్రామ సభలో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం గ్రామస్థాయిలో కార్యక్రమాలు చేపడుతుందని సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్‌కార్డులు మంజూరు చేసినట్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతున్నట్లు, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌తఓ పాటు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నట్లు వివరించారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, నాసిరకం బియ్యం మాత్రమే అందించారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం అందిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గడ్డిమందుపై నిషేదం

చిన్నగూడూరు,ఏప్రిల్2,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చిన్నగూడూరు మండల వ్యవసాయ అధికారి భాస్కర్ గురువారం పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. 60రోజుల వరకు పారాక్వాట్ డైక్లోరైడ్ 24శాతం ఎస్ఎల్ గడ్డిమందును విక్రయించకూడదని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పారాక్వాట్ డైక్లోరైడ్ 75లీటర్ల మందుపై 60రోజుల వరకు స్టాప్‌సేల్ ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటనలో పెర్కొన్నారు.

పారాక్వాట్ గడ్డిమందు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

ఫర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయ అధికారి మహేందర్ నాయక్ ముమ్మర తనిఖీలు

ఇనుగుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ప్రమాదకరమైన పారాక్వాట్ గడ్డిమందు అమ్మకాలు, నిల్వలు, మరియు వినియోగంపై రాష్ట్ర ప్రభుత్వం రెండు నెలల (60 రోజులు) పాటు నిషేధం విధించిన నేపథ్యంలో ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ నాయక్ స్థానిక ఫర్టిలైజర్ దుకాణాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దుకాణాలలోని స్టాక్ బోర్డులు, రికార్డులు, గోదాములను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం డీలర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. పారాక్వాట్ గడ్డిమందు వాడకం వల్ల పర్యావరణానికి, మనుషుల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు పొంచి ఉందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం దీనిపై తాత్కాలిక నిషేధం విధించిందని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ ఏ ఫర్టిలైజర్ దుకాణదారుడైనా పారాక్వాట్ మందును విక్రయించినా, గుట్టుచప్పుడు కాకుండా నిల్వ ఉంచినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఏవో హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే దుకాణాల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి దుకాణదారుడు కచ్చితంగా స్టాక్ రిజిస్టర్లను నిర్వహించాలని సూచించారు. రైతులు కూడా ఈ విషయాన్ని గమనించి ఎట్టి పరిస్థితుల్లోనూ పారాక్వాట్ గడ్డిమందును కొనుగోలు చేయరాదని, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ప్రత్యామ్నాయ, సురక్షి తమైన మందులను మాత్రమే వ్యవసాయంలో వినియోగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఈ మందును అక్రమంగా విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకం

మున్సిపల్ చైర్మన్ తూనం శ్రవణ్ కుమార్

తొర్రూరు ఏప్రిల్ 02 ప్రభాతవార్త

చ రికాన్ని ఎదిరించి ప్రజల స్వేచ్ఛ కోసం బడుగు బలహీన వర్గాల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం స్ఫూర్తిదాయకమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు.డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో గురువారం పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో చత్రపతి శివాజీ మహారాజ్, పాపన్న మహారాజులు మాత్రమే మొగల్ పాలనకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారని, పేద ప్రజలకు అండగా నిలిచి దోపిడి పాలనకు వ్యతిరేకంగా భారతమాత ఉక్కు సంకెళ్లను తెంచడానికి ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేశారని అన్నారు. పాపన్న గౌడ్ తెలంగాణ ప్రాంతంలోని జనగామ జిల్లా కిలాసపూర్ గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టి చిన్నతనంలోనే పెత్తందారు, జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, పాపన్న గౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముద్దసాని సురేష్,తూర్పాటి రవి,పేర్ల జంపన్న,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ యూత్ జిల్లా నాయకులు రాజేష్ యాదవ్, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్ గౌడ్,జిఎస్పీఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్,కెఎస్ పిఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కుంభం మహేష్ కుమార్ గౌడ్,రావుల శోభన్ బాబు,కెఎంపిఎస్ అధ్యక్షుడు చీకటి రమేష్ గౌడ్, కోశాధికారి జలగం రామ్మూర్తి గౌడ్, యువజన సంఘం జిల్లా కార్యదర్శి పబ్బాల రాము గౌడ్,బిఆర్ఎస్ నాయకులు జై సింగ్ నాయక్,చకి లేల మణిరాజ్, శీలం లింగన్న గౌడ్, తూర్పాటి సతీష్,గౌడ సంఘం నాయకులు నిమ్మల వెంకన్న గౌడ్, బెల్లంకొండ దేవేందర్ గౌడ్, తాళ్లపల్లి బిక్షం గౌడ్, కొయ్యడ కుమారస్వామి గౌడ్,రాజ్ కుమార్ గౌడ్, ఎల్లా గౌడ్, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించాలి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

సంక్షేమ పథకాల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్

నరసింహుల పేట ఏప్రిల్2 ప్రభాతవార్త

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు గురువారం మండలంలోని పడమటి గూడెం పెద్దనాగారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచి ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని దీనిలో భాగంగా ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిజమైన నిరుపేదలకు అందించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించడంతోపాటు ఎవరైనా సంక్షేమ పథకాల్లో అవినీతి అక్రమాలకు పాలు పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నిరంతరం 24 గంటల ఉచిత విద్యుత్ పండిన పంటలకు గిట్టుబాటు ధర సన్నరకం పంటలకు కింటాకు 500 బోనస్ రైతు పంట పెట్టుబడి సాయం కోసం ఎకరానికి 6000 పంట పెట్టుబడి సాయం ప్రమాదవశాత్తు రైతు అకాలంగా మృతి చెందితే వారి కుటుంబానికి 5 లక్షల బీమా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 రూపాయల ఉచిత కరెంట్ 500 రూపాయల సబ్సిడీపై గ్యాస్ ఇలాంటి సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకమైన నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కేవలం గతంలో పాలించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలయాపన మాటలతో అవినీతి అక్రమాలతో పాలన కొనసాగించారు తప్ప ఏనాడు కూడా ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన దాఖలు లేవన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య రఘు తాసిల్దార్ రమేష్ బాబు ఎంపీడీవో రాధిక ఎంపీ ఓ యాకయ్య ఏవో వినయ్ కుమార్ విద్యుత్ శాఖ అధికారి పాండు నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిర్ర సతీష్ షేర్ రామకృష్ణ యాదగిరి రెడ్డి సంజీవరెడ్డిరఫీ వెంకట్ రెడ్డి వాసు వెంకన్న నరేష్ ప్రవీణ్ ఉపసర్పంచ్లు నవీన్ రమేష్ పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్ ఉపేందర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి

ఎస్సై సురేష్

నరసింహుల పేట ఏప్రిల్ 2 ప్రభాత వార్త

రోడ్డు నిబంధనలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై సురేష్ వాహనదారులకు సూచించారు. గురువారం మండలంలోని కౌసల్య దేవి పల్లి గ్రామంలో హెల్మెట్ సీట్ బెల్టు వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించి అనంతరం బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి ఒక్క వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతోపాటు రోడ్డు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు వార్త

విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండాలి

తొర్రూరు ఏప్రిల్ 02 ప్రభాతవార్త

పోటీ ప్రపంచంలో విద్యార్థినీ, విద్యార్థులు సెల్ ఫోన్ కు దూరంగా ఉండి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ అన్నారు.డివిజన్ కేంద్రంలోని వికాస్ పాఠశాలలో ప్రపంచ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా మొబైల్ ఫోన్ వద్దు పుస్తకాలు

ముద్దు అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పుస్తకాలు చదవడం వల్ల కలిగే ప్రయోజనాలను అలాగే సెల్ ఫోన్ ఉపయోగించడం వల్ల కలిగే నష్టాలను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలిపారు. పుస్తకాలను విద్యార్థుల ముందు ఉంచి పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్ఫోన్ వదిలి పుస్తకాలు పట్టడం వల్ల ఉజ్వలమైన భవిష్యత్తుతో పాటు సోషల్ మీడియాలో వచ్చే చెడు ప్రభావాలవైపు వెళ్లకుండా ఉంటారని,దానివల్ల జ్ఞానం పెరిగే అవకాశం ఉందన్నారు. సెల్ ఫోన్ వాడటం వల్ల కంటి చూపు మందగించడం, మెదడు యొక్క ఆలోచన శక్తి తగ్గిపోవడం జరుగుతుందన్నారు. పుస్తకాలు చదవడం వల్ల నాలెడ్జిని పెంచుకొని రాబోయే పోటీ ప్రపంచాన్ని ఎదుర్కోవచ్చని తెలిపారు. పాఠశాలలో ప్రత్యేకమైన లైబ్రరీని ఏర్పాటు చేసి విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కెవి రెడ్డి, శ్రీలత, ప్రిన్సిపాల్ వేణుమాధవ్, నాగరాజు, వైస్ ప్రిన్సిపల్ రాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు న్యాయ సేవలు అందించాలి

తొర్రూరు ఏప్రిల్ 02 ప్రభాతవార్త

ప్రజలకు న్యాయవాదులు న్యాయ సేవలు అందించాలని దళిత రత్న అవార్డు గ్రహీత, బేడ బుడగ జంగాల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తూర్పాటి పాండు అన్నారు. గురువారం నూతనంగా ఎన్నికైన బార్ అధ్యక్షులు వీరదాసు వెంకటరత్నం, ఉపాధ్యక్షుడు డి. నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి టి. సైదులు, సంయుక్త కార్యదర్శి పల్లవి, స్పోర్ట్స్ అండ్ కల్చర్ సెక్రటరీ ఎం. ఎల్లేష్, కోశాధికారి కృపావతి, సభ్యులను సత్కరించారు. ఈ సందర్భంగా తూర్పాటి పాండు మాట్లాడుతూ న్యాయవాదులు వివిధ కేసు టలలో ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరిగేందుకు కృషి చేయాలని కోరారు. నూతనంగా ఎన్నికైన బార్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

పంటకు గిట్టుబాటు ధర ఎక్కడ?

అప్పులు తీరక రైతుల ఆత్మహత్యలు

అమాయక రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు

కేసముద్రం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రైతులు కష్టపడి అప్పులు తెచ్చి పండించిన పంటను మార్కెట్లో అమ్ముదామంటే దానికి ఒక రేటు. అహర్నిశలు కష్టపడి రైతులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పంటలు పండించే క్రమంలో అకాల

వర్షాలతో పంటలు నీటిపాలై అప్పుల కొరలలో చిక్కుకుంటున్నారు. రైతు కష్టం ఎవరు పట్టించుకోక పోవడం వల్ల తాను పండించిన ధాన్యానికి మాత్రం ఎలాంటి హక్కులు లేకుండా పోయింది. మార్కెట్లలో అమ్మే సరుకులకు మాత్రం ఒక్కొక్క వస్తువుకు ఒక్కొక్క రేటు ఉంటున్న రైతు కష్టపడి తాను పండించిన పంటకు మాత్రం రేటు నిర్ణయించే హక్కు లేకుండా పోయింది. ఇక నష్టపరిహారాల విషయానికొస్తే గత వానకాలం మండలంలో అకాల వర్షాలతో నష్టపోయిన 2010 ఎకరాలకు ఎకరానికి పదివేల చొప్పున అందాల్సిన రూ. 3 కోట్ల నష్టపరిహారం రైతులకు ఇంతవరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంటలు చేతికి అందే సమయంలో అకాల వర్షాలతో నష్టపోయే పంటలకు భీమా సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత, నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. రైతుకు నష్టం జరిగితే ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదో అర్థం కాదు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అప్పుల పాలై ఎంతో మంది రైతులు ఆత్మహత్యల పాలవుతున్నారు. రైతు పండించిన పంటకు తప్పనిసరిగా ఒక నిబద్ధతతో కూడిన రేటు ఉండాలని రైతులు కోరుకుంటున్నారు. దీనికి తోడు కొనుగోలు కేంద్రాల వద్ద కూడా రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మొక్కజొన్న పంట కొనుగోలు కేంద్రం తీసుకువెళ్తే తేమశాతం పేరుతో కాంటాలు కాక, మళ్లీ ఒకవేళ ఆరబెడితే అకాల వర్షం భయంతో దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ఇది అదునుగా దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించిన అప్పులు తీరక రైతుల ఆత్మహత్యలు మాత్రం తప్పడం లేదు. ఇలాంటి పరిస్థితులలో రైతులకు ప్రభుత్వాలు పెద్దపీట వేయకుంటే భవిష్యత్తులో వ్యవసాయం చేసేవాడే కరువైతాడు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు రాక సమయానికి పెట్టుబడులు అందక దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నప్పటికీ తాను నమ్ముకున్న వ్యవసాయాన్ని మాత్రం ఆపడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు రైతులను కాపాడుకుంటూ గిట్టుబాటు ధరలు కల్పిస్తూ రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆదివాసీ కుటుంబానికి అండగా నిలిచిన ఏ టీ ఎఫ్

కొత్తగూడ ఏప్రిల్ 02 ప్రభాత వార్త :

మండలంలోని దుర్గారం గ్రామానికి చెందిన చిడం రమేష్ ఆదిలక్ష్మి దంపతుల కుమార్తె చిడం హాసిని ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించడం జరిగింది అందువలన ఆ బీద కుటుంబానికి చేదోడు వాదో డుగా ఉండడం కొరకు దశ దిన కర్మలకు గాను ఒక క్వింటా బియ్యం, 18 కి లోల మంచి నూనే పీపాను వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, ఏ టి యఫ్ జిల్లా కార్యదర్శి గట్టి సమ్మయ్య, టి జి తుడుందెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, మరియు వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య వున్నారు

వడ్డీ వ్యాపారి పై చర్యలు తీసుకోవాలి

గంగారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

గంగారం మండలంలోని దుబ్బగూడం గ్రామానికి చెందిన వ్యవసాయ ఎరువుల, వడ్డీ వ్యాపారి జనగాం రామారావు పై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు పుల్లన్న కోరారు. మారుమూల ఏజెన్సీ గిరిజన గుడాలలో ఆదివాసి ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని దుబ్బగూడం పరిసర గ్రామాల్లో ఆదివాసి రైతులు వ్యవసాయ నిమిత్తం తనని ఆశ్రయిస్తే అదిక వడ్డీల లతో గిరిజన ఆదివాసీ రైతులను మోసం చేయడం సరైంది కాదని ఆరోపించారు. ఎరువుల షాపు ఏర్పాటు చేసుకుని బిల్ రసీదు లేకుండా అధిక ధరలకు ఎరువులను రైతులకు ఇచ్చేవాడని తెలిపారు. రైతుల ధాన్యాన్ని అప్పు కింద తన ఇష్టమైన ధర కు కొనుగోలు చేసి రైతులను దగా చేయడం సరైంది కాదని తెలిపారు. ఇతని పై క్రిమినల్ కేసు నమోదు చేసి లైసెన్స్ రద్దు చేయాలనీ ఆదివాసీ ప్రజలపై మోపిన అధిక వడ్డీని రద్దు చేయాలనీ పుల్లన్న డిమాండ్ చేశారు.

వ్యాపారి పై క్రిమినల్ కేసులు పెట్టాలి

గంగారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

గంగారం మండలం దుబ్బగూడెం గ్రామం లో పెట్టుబడి దారుగా అవతారం ఎత్తి ఇష్టా రీతిగా అక్రమంగా అధిక వడ్డీ వ్యాపారం చేస్తూ ఆదివాసీ రైతుల అమాయకత్వం ను ఆసరా చేసుకొని భారీ ఎత్తున దోపిడీ చేస్తున్న వ్యాపారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. ఈ వ్యాపారి అనేకమంది రైతులను దోచుకొని అంతులేని బహుళ అంతస్థుల్ని నర్సంపేట, పస్రా ప్రాంతాలలో నిర్మించుకున్నాడని, అదే విధంగా రైతు ల భూములను సైతం లాక్కోవడం కోసం రైతులను తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. సదరు వ్యాపారి రామారావు పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

పిఎసిఎస్ ఆధ్వర్యంలో గూడూరులో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తూ పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ను, రైతు భరోసా సాయాన్ని అందిస్తున్నదని, రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నదని అన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఇదిలా ఉండగా అంతకుముందు మండలంలోని లక్ష్మీపురం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు మొక్కజొన్న విస్తృతంగా పండిస్తున్నారని, దానిని తగ్గించి ఇతర పంటలు పండించుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్, తహసిల్దార్ నాగ భవాని, ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో అబ్దుల్ మాలిక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టే వెంకన్న, బొల్లికొండ మధు, ఏఎంసి వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, బీరం శ్రీపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ చంటి స్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు పలు గ్రామాల సర్పంచులు ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్లు, మార్క్ ఫెడ్, పిఎసిఎస్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సీనియారిటీ ప్రాతిపదికన జనగణనకు నియమించాలి

గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న జనాభా గణన కార్యక్రమంలో

సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్ల నియామకాలు సీనియారిటీ ప్రాతిపదికన చేపట్టాలని టిపిటిఎఫ్ మండల శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సంఘ ప్రతినిధులు గురువారం తహసిల్ కార్యాలయంలో ఆర్ ఐ భరత్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగణన విధుల కేటాయింపులో గర్భిణీలుగా ఉన్న ఉపాధ్యాయినిలు, నూరు శాతం వైకల్యం ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఈక ఆదినారాయణ, నర్సింగరావు, శ్రీనివాస్, రాజశేఖర్, సమ్మయ్య, శ్రీలత, ఉమారాణి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం ..

మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్

గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గూడూరు గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలునాయక్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలుకు విశేషంగా కృషి చేస్తున్న ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పెన్షన్ల పంపిణీ, రైతు భరోసా, బోనస్ అందజేత, సన్న బియ్యం ఉచిత పంపిణీ వంటి సంక్షేమ పథకాలను విజయవంతంగా కొనసాగించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందని గృహం లేదని అన్నారు. వీటి గురించి ప్రజల్లోకి తీసుకు వెళ్లే లక్ష్యం తోటే ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కల సారధ్యంలో రాష్ట్రంలోప్రజా సంక్షేమ పాలన కొనసాగుతున్నదన్నారు. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం గురించి వివరించారు. గ్రామానికి కావలసిన అవసరాలు, సమస్యలను తెలుసుకొని పరిష్కరించాల్సిందిగా అధికారులను కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని, ప్రజలంతా ప్రజా ప్రభుత్వంలో భాగస్వాములై వారి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, ప్రజాసభలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగభవాని, ఎంపీడీవో సత్యనారాయణ, ఏవో అబ్దుల్ మాలిక్, ఏఎంసీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి, పంచాయితీ కార్యదర్శి అశోక్, పలువురు వార్డు సభ్యులు, వివిధ శాఖల స్థానిక అధికారులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా ప్రత్యేక అధికారులు, సర్పంచ్ ల ఆధ్వర్యంలో ప్రజాపాలనప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహించారు.

పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

ఘనపురం మండలం చెల్పూర్ జడ్పీ హై స్కూల్‌లో ఏర్పాటు చేసిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణపై పలు అంశాలను పరిశీలించారు. చీఫ్ సూపరింటెండెంట్ సతీష్‌ను కలెక్టర్ పరీక్షలకు హాజరైన విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో మొత్తం 227 మంది విద్యార్థులకు గాను ఒకరు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు. పరీక్షలు సజావుగా జరుగుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు ఎలాంటి

ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రంలో అస్వస్థతకు గురైన విద్యార్థిని కీర్తనను గమనించిన కలెక్టర్, వెంటనే స్పందించి ప్రభుత్వ వాహనంలో వ్యక్తిగత సిబ్బందిని వెంట పంపించి సమీప ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టారు. అనంతరం చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, అక్కడి సౌకర్యాలను సమీక్షి ంచారు. ఆరోగ్య కేంద్రంలో ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్ ఆపరేషన్ థియేటర్‌కు అవసరమైన ఫర్నిచర్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

పారాక్వాట్ గడ్డిమందు అమ్మకం నిషేదం

-మండల వ్యవసాయ అధికారి కే.రాజు

బయ్యారం, ఏప్రిల్2, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పారాక్వాట్ గడ్డిమందుపై నిషేదం విదించినట్లు బయ్యారం మండల వ్యవసాయ అధికారి కే.రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిషేదం 31మార్చి2026 నుండి అమల్లోకి వచ్చిందని, పారాక్వాట్ అధిక విషతత్వం కలిగిన రసాయనం కావున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రైతులు, వ్యవసాయ కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుందన్నారు. నిషేద కాలంలో విక్రయం, నిల్వ, వినియోగం పూర్తిగా నిషేదమని, డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఉల్లంఘనలకు చట్టపరమైన చర్యలు తీసుకఉంటామన్నారు. రైతులు సురక్షిత ప్రత్యమ్నాయ కలుపు నివారణ పద్ధతులను అనుసరించాలన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్

బయ్యారం, ఏప్రిల్2, ప్రభాతవార్త:

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ పరిధిలో గంధంపల్లి వెనిగళ్ల జగ్గయ్య ఫంక్షన్ హాలులో కొత్తపేట పంచాయతీ 9వ వార్డు సభ్యులు భూక్య శ్రీను కుమారుడు భూక్య వేణు, సాత్విక వివాహ వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సింగారం పంచాయతీ సర్పంచ్ సపావత్ సరస్వతిరాందాస్ నాయక్ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరహనుమాన్ విజయయాత్ర

మహబూబాబాద్ అగ్రికల్చర్, ఏప్రిల్3, ప్రభాతవార్త:

వీరహనుమాన్ జయంతిని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని కోర్టు సెంటర్‌లోని ముత్యాలమ్మ ఆలయం నుండి నెహ్రూసెంటర్ మీదుగా హన్మంతుని గడ్డ వద్ద ఉన్న హనుమాన్ ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. హన్మంతుడు సీతమ్మ జాడ కనుక్కొని విజయవంతంగా లంకాదహనం చేసి విజయంతో తిరిగి వచ్చిన సందర్భంగా వీర హనుమాన్ విజయ యాత్ర జరుపుకుంటారని తెలిపారు. అధ్యక్షులు కృష్ణమోహన్‌సింగ్, ప్రశాంత్, నరేష్, విశ్వ హిందు పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు మాడుగుల వెంకటేశ్వర్లు, ప్రభాకర్, దిలీప్, వెంకటేశ్వర్లు, మల్లీశ్వరి, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

ప్రభాతవార్త వాజేడు

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం అటహాసంగా గురువారం చేశారు. మండల కేంద్రంలోని పూర్తయిన నాలుగు ఇందిరమ్మ గృహాల గృహప్రవేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రతి పేదవాడి కల నిజం చేయడం కోసం ఇందిరమ్మ ఇళ్ళను ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో సుమారు 900 ఇళ్లను మంజూరు చేయగా వాజేడు నాగారం గ్రామపంచాయతీ పరిధిలో తొంబై ఇళ్లను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. దాదాపుగా 90 శాతం పనులు పూర్తి కావడానికి వచ్చాయని త్వరలోనే పూర్తిగా మిగతావి కూడా గృహప్రవేశం చేస్తారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల పక్షాన పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి అభివృద్ధి వైపు దూసుకెళ్తుందని అన్నారు. ఉచిత బస్సుతో రాష్ట్రంలోని మహిళలందరికీ ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. పేదవారికి సొంత ఇంటి కలను నెరవేర్చడంలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు , సబ్సిడీపై గ్యాస్ ను, గృహ వినియోగానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ని ఇస్తున్నట్లు ఆయన వాపోయారు. అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. నూతనంగా గృహప్రవేశం చేసిన ఇందిరమ్మ లబ్ధిదారుల దంపతులకు నూతన వస్త్రాలు ఎమ్మెల్యే బహుకరించారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకొని వచ్చి తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలబెడతామని అన్నారు. అనంతరం నాగారం గ్రామపంచాయతీలో 99 రోజుల ప్రణాళిక పై నిర్వహించిన సమావేశంలో హాజరయ్యారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చిన 90 రోజుల ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని అన్ని శాఖల అధికారులను కోరారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా విద్యుత్తు, విద్యా,వైద్యం అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని ఆయన ఆకాంక్షి ంచారు. అంతకుముందు జంగాలపల్లి లో విద్యుత్తు ట్రాన్స్ఫార్మాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీకాంత్, వ్యవసాయ అధికారి వాజిద్, మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు, ఎస్సై సతీష్,సర్పంచులు స్వరూప, కళ్యాణి, కాంగ్రెస్ నాయకులు కాకర్లపూడి విక్రాంత్ వర్మ, కళ్యాణ్ వర్మ, తల్లడి ఆదినారాయణ, దాట్ల వాసు, వత్సవాయి జగన్నాథరాజు, దాట్ల కాళీ కృష్ణ, ఖాజావలి, యూత్ అధ్యక్షుడు సర్వేశ్వరరావు, పాల్గొన్నారు.

విద్యార్థులు ఏఐ తో పోటీపడాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బిఏ విభాగానికి చెందిన మొదటి రెండవ సంవత్సరం విద్యార్థులు ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ నేటి ఆధునిక యుగములో విద్యార్థులు ఏఐతో పోటీ పడాలని తెలిపారు. విద్యార్థులు కాలేజీలో అనుభవాలు స్మృతులు నెమరు వేసుకోవాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ కుమార్‌లోద్, డాక్టర్ బిక్షపతి, సదానందం హరిశంకర్, దాస్, సుచరితపాల్, శంకర్, సంజీవ్, లక్ష్మీనారాయణ, శివకుమారి తమ సందేశాలలో విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు సులభమవుతాయని పేర్కొన్నారు. ఫైనల్ఇయర్ విద్యార్థులకు భవిష్యత్ ప్రయాణంలో విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. జూనియర్ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మత్తు పదార్థాలపై అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా హన్మకొండ జిల్లా నాగారం గ్రామంలో కాకతీయ విశ్వవిద్యాలయ బయో టెక్నాలజీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా కొనసాగుతోంది. గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ చాహత్ బజ్‌పాయ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామాభివృద్ధికోసం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ నాగారం గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడంలో వారి కృషి గొప్పదని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్కేయు ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాధిక తిప్పాణి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నిర్మూలన" పై అవగాహన ర్యాలీ పోస్టర్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పాఠశాల విద్యార్థులు, హసన్‌పర్తి సైబర్ క్రైమ్ ఎస్సైచరణ్, ప్రవీణ్, ఎస్సైరవి పోలీస్ సిబ్బందితో పాటు ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

దామెర ప్రకాష్‌కు సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డులో సీసీటీగా దామెర ప్రకాష్ పనిచేసి పదవి విరమణ పొందారు. యూనివర్సిటీ క్రీడాకార్యదర్శి ఆచార్య వెంకయ్య ఆధ్వర్యంలో పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించి స్పోర్ట్స్ బోర్డు సిబ్బందితో కలిసి ప్రకాష్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమానికి కేయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ డా.కుమార్, రవికుమార్, సూపరింటెండెంట్ భూపాల్, ప్రవీణ్, యుగేందర్, సునీల్ పాల్గొన్నారు.

జాదరావుపేటలో ఘనంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

జాదరవ్ పేట గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం సర్పంచ్ శ బండి సువర్ణ రమేష్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారిణి పూర్ణిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశాన్ని ప్రారంభిస్తూ ఏఓ పూర్ణిమ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మార్గదర్శకాలను, నియమావళిని చదివి వినిపించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందాలన్నదే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. గ్రామంలో ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల వివరాలను సభలో బహిరంగంగా వివరించారు. ప్రజల అవసరాలు, సమస్యల పరిష్కారానికి అవసరమైన వనరుల సమీకరణపై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చించారు.అనంతరం ఉప సర్పంచ్ కోట అశోక్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అత్యంత కీలకమైన రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ముఖ్యంగా స్మశాన వాటికకు వెళ్లే దారి సరిగా లేనందున, దానికి కావలసిన రోడ్డు నిర్మాణం కోసం వచ్చిన దరఖాస్తుల పై చర్చించి, త్వరితగతిన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వార్డు సభ్యులు పరంజ్యోతి, అమ్జాద్ పాషా, మంథని సురేష్, రేషన్ డీలర్ కటుకు సతీష్, వివిధ శాఖల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాటారం అభివృద్ధికి గ్రామసభలో కీలక అడుగు...!

బస్టాండ్, నియోజకవర్గం కోసం ఏకగ్రీవ తీర్మానాలు

కాటారం సర్పంచ్ పంతకాని సడవలి వెల్లడి

కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కలిసి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ప్రాంతీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్ ఏర్పాటు మరియు కాటారంను ప్రత్యేక నియోజకవర్గంగా ప్రకటించాలనే డిమాండ్లపై ఏకగ్రీవ తీర్మానాలు ఆమోదించినట్లు కాటారం సర్పంచ్ పంతకాని సడవలి తెలిపారు . ఆధునిక బస్టాండ్ ఏర్పాటుకాటారం మీదుగా నిత్యం వందలాది వాహనాలు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే, సరైన బస్టాండ్ సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు, కాటారం ప్రధాన కూడలిలో సకల సౌకర్యాలతో కూడిన నూతన బస్టాండ్‌ను నిర్మించాలని గ్రామసభలో తీర్మానం చేశారు. ప్రభుత్వానికి మరియు ఆర్టీసీ అధికారులకు ఈ తీర్మానాన్ని పంపాలని నిర్ణయించారు. కాటారం నియోజకవర్గం డిమాండ్ప్రస్తుతం కాటారం ప్రాంతం మంథని నియోజకవర్గ పరిధిలో ఉంది. అయితే భౌగోళిక విస్తీర్ణం, జనాభా మరియు పాలనా సౌలభ్యం దృష్ట్యా కాటారంను ప్రత్యేక అసెంబ్లీ నియోజకవర్గంగా గుర్తించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా కాటారంను కేంద్రంగా చేసుకుని కొత్త నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సభలో సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.సర్పంచ్ పంతకాని సడవలి గ్రామ అభివృద్ధికి ఈ రెండు అంశాలు అత్యంత కీలకం. బస్టాండ్ వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. అలాగే ప్రత్యేక నియోజకవర్గం అయితే ఈ ప్రాంతానికి అధిక నిధులు, రాజకీయ గుర్తింపు లభిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు మరియు భారీ సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

గుమ్మలపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గుమ్మలపల్లి గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ పశుపోషకులకు వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. గాలికుంటు వ్యాధి పికార్నో వైరస్ వల్ల సోకుతుందని, ప్రధానంగా ఓ , ఏ , ఏ ఎస్ ఐ ఏ 1 రకాల వల్ల ఇది వ్యాపిస్తుందని డాక్టర్ రమేష్ వివరించారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో మరణాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, పాలు దిగుబడి గణనీయంగా తగ్గుతుందని, పునరుత్పత్తి సామర్థం దెబ్బతింటుందని తెలిపారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో దీని తీవ్రత ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. పశువులకు 104 ఎఫ్ నుండి 106 ఎఫ్ వరకు జ్వరం రావడం, నోరు మరియు కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు ఏర్పడటం, నోటి నుండి చొంగ కారడం వంటివి ప్రధాన లక్షణాలని ఆయన తెలిపారు. 4 నెలల వయస్సు దాటిన దూడలకు, పెద్ద పశువులకు ఏడాదికి రెండుసార్లు (ప్రతి 6 నెలలకు ఒకసారి) తప్పనిసరిగా టీకాలు వేయించాలి.వ్యాధి సోకిన పశువుల పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రం చేసి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ రాయాలి.ప్రభుత్వ ఉచిత టీకాల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, పశువులకు చెవిపోగులు వేయించుకుని వివరాలను ఖిభారత్ పశుధన్ఖి (భారత్ పశుదాన్) యాప్‌లో నమోదు చేయించుకోవాలి. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ భక్తు శరత్ కుమార్ గారు పాల్గొని, రైతులను సమన్వయపరిచి పశువులకు టీకాలు వేయించడంలో చొరవ చూపారు. రైతులందరూ పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్‌తో పాటు డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానా బేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని 150 గేదెలకు, 55 ఆవులకు టీకాలు వేసినట్లు అధికారులు వెల్లడించారు.

చిదినేపల్లిలో ఘనంగా గ్రామసభ... 99 రోజుల ప్రజా పాలనపై అవగాహన...

కాటారం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

కాటారం మండలంలోని చిదిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారిగా ఏఈఓ రాజన్న హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 6 గ్యారంటీ పథకాలను ప్రతి కుటుంబానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సభలో శ్రీనివాస్ కాలనీ నివాసితులు తమ ప్రాంతంలో మిషన్ భగీరథ నీరు సరిగ్గా రావడం లేదని సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ, వెంటనే మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొర్రాళ్ళ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, వార్డు సభ్యులు రజిత, బౌతు అరుణ, కొడపాక స్వరూప, నగరపు రజినీకాంత్, బౌతు ప్రభాకర్ పాల్గొన్నారు. అలాగే మాజీ సర్పంచులు గొడిశాల రాజయ్య, అంతర్గం రాజమోళి, తాళ్లపల్లి సమ్మయ్యతో పాటు వివిధ శాఖల అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యుత్, ఆరోగ్య శాఖల సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

భూపాలపల్లి కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, అదనపు కలెక్టర్ , బీసీ వెల్ఫేర్ శాఖ అధికారులు, సంబంధిత ఉద్యోగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం సాధనకే దారి చూపాయని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని, ముఖ్యంగా బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు గౌడ్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య గౌడ్, బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఇందిరా జిల్లా ఫోర్స్ అధికారి రఘు గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, గౌడ సంఘం జిల్లా నాయకులు తిరుపతి గౌడ్, సమ్మయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

పక్షపాతం రాజకీయాలా? లేక అధికారుల అలసత్వమా?

మరిపెడ, ప్రభాత వార్త,ఏప్రిల్ 02

:ప్రజా సమస్యలకు వేదికగా ఉండాల్సిన వార్డు సభలు మరిపెడ మున్సిపాలిటీలో నిరాశను మిగిల్చుతున్నాయి. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో 10, 11, 12, 13 వార్డుల్లో జరిగిన సభల్లో కీలక అధికారుల గైర్హాజరు చర్చనీయాంశంగా మారింది.ముఖ్యంగా మున్సిపల్ మరియు విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు ఈ సమావేశాలకు హాజరు కాకపోవడం పట్ల స్థానిక ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలనే ఆశతో వచ్చిన ప్రజలు, వారిని కలుసుకునే అవకాశం లేకపోవడంతో నిరాశతో వెనుదిరగాల్సి వచ్చింది.ఈ నాలుగు వార్డుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు లేకపోవడం వల్లనే అధికారులు ఉద్దేశపూర్వకంగా దూరంగా ఉన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార యంత్రాంగం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని స్థానికులు తీవ్రంగా విమర్శిస్తున్నారు.ఈ సమావేశాల్లో కౌన్సిలర్లు బేబీ శ్రీ రవి, సత్యవతి యుగేందర్, గంట్ల గౌతం రెడ్డి, గంట్ల సుజాత మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రజల సమస్యలను వినిపించేందుకు ప్రయత్నించినప్పటికీ, సంబంధిత అధికారుల లేకపోవడం వల్ల సమస్యల పరిష్కారం సాధ్యపడలేదు.ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహించే ఇలాంటి కీలక సమావేశాల్లో అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై, ప్రజల సమస్యలకు తక్షణ స్పందన ఇవ్వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లక్ష్యాలు సాకారం కావాలంటే, అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు.

వార్డు సభలో సంక్షేమ గళం కాంగ్రెస్ అభివృద్ధి పనులకు గుర్తింపు

ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్

మరిపెడ, ఏప్రిల్ 2, ప్రభాత వార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం మరిపెడ పట్టణంలోని ఎస్సీ హాస్టల్ మరియు ఆడిటోరియంలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, పేదలకు గృహ నిర్మాణ సహాయం, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవల విస్తరణ వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించామని అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అనిల్ కుమార్, ఆర్డీవో గణేష్, తహశీల్దార్ కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ విజయానంద్, విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర, లైన్ ఇన్స్పెక్టర్ యాకుబ్, మున్సిపల్ చైర్పర్సన్ విసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ కాలం రవీందర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు రాము, సురేష్, నీలా లచ్చిరాం, కాంతమ్మ, కరణ్ సింగ్, తిరుపతి, రాములు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్ము యుగంధర్ రెడ్డి (టౌన్ అధ్యక్షుడు), తాజుద్దీన్, గందేశ్వరి అంబరీష్, పానుబోతు రామ్ లాల్, అల్వాల ఉపేందర్ ప్రజాపతి, షేక్ అష్జల్, గుండాగాని వెంకన్న, మహేందర్ సింగ్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమం చివరలో ప్రజల సమస్యలను వినిపించి, వాటి పరిష్కారానికి అధికారులు హామీ ఇచ్చారు. వార్డు సభ ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు, ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యే వేదికగా నిలిచింది.

అంగన్వాడి కేంద్రాలతో చిన్నారుల బంగారు భవిష్యత్తు ::

మంత్రి ధనసరి అనసూయ సీతక్క

గోవిందరావుపేట ప్రభాతవార్త.

అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల బంగారు భవిష్యత్తుకు ప్రజా ప్రభుత్వం బాటలు వేస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం మండలంలోని చల్వాయి గ్రామంలోని లక్నవరం క్రాస్ వద్ద ఉన్నా కిచెన్ షెడ్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ లతో కలిసి అంగన్వాడి టీచర్లకు 5జి స్మార్ట్ చరవాణిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ చిన్నారుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరును మెరుగుపరచడానికి, డిజిటలైజేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రభుత్వం నూతన స్మార్ట్ ఫోన్లను అందిస్తుందని స్పష్టం చేశారు. నూతన స్మార్ట్ చరవాణి ద్వారా అంగన్వాడి టీచర్లు గర్భిణీలు, బాలింతలు, 06 సంవత్సరాల పిల్లల వివరాలను నమోదు చేసి వారి వివరాలను డిజిటల్ రికార్డులో భద్రపరచడం జరుగుతుందని, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లలు మహిళలు రోజువారి హాజరు నమోదు చేయాలని, పిల్లల ఎత్తు, బరువు, పోషక ఆహారం పంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి డేటా అందించాలని అన్నారు. వీటి ద్వారా అంగన్వాడీ కేంద్రంలో పనితీరు ఒకే చోట నుంచి మానిటరింగ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ అక్కేశ్వర్ రావు, రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఝాన్సీ, స్థానిక సర్పంచ్ మేకల రాధా, డి డబ్ల్యు ఓ ప్రేమలత, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

సిపిఎం మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి

గోవిందరావుపేట, ప్రభాతవార్త.

ప్రణాళిక లేని ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని సిపిఎం పార్టీ గోవిందరావుపేట మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి అన్నారు. గురువారం పసర గ్రామపంచాయతీ ప్రజా పాలన గ్రామసభ రసవత్తరంగా కొనసాగింది. ఈ సభకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మల్లారెడ్డి హాజరై మాట్లాడుతూ పలు సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రభుత్వం అన్ని వర్గాల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. కోట మరియు శ్రీరామ్ పతి కాలువ క్రింద పంట పొలాలు ఎండిపోయాయని అన్నారు. రైతులకు సాగునీరు అందించడంలో నీటిపారుదల శాఖ ఏ ఈ నీ నిలదీశారు. అదేవిధంగా గత సంవత్సరం వడగండ్ల వానతో నష్టపోయిన పొలాలకు ఒక రూపాయి కూడా నష్టపరిహారం అందలేదని అన్నారు. ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వ విధానంపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల పాలనలో ఒక ఎకరాకు కూడా పట్టా రాలేదని భూభారతి అమలు చేయడంలో ప్రభుత్వ విధానం లోప బూయిష్టంగా ఉన్నదని విమర్శించారు. సదా బైనమాలపై నిలదీశారు. కొత్త దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరికి పెన్షన్ రాలేదని మండిపడ్డారు. గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత 45 రోజులకి వస్తుందని, గ్యాస్ సబ్సిడీ పడటం లేదని ప్రజలు ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్ పరిస్థితి ఘోరంగా ఉందని పేద బడుగు బలహీన వర్గాలు స్కూల్లలో చదువుతున్నారని స్కూలుకు రావటం లేదనే పేరుతో విద్యార్థులకు టిసి ఇచ్చి పంపించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు 25 ట్యాబులు వచ్చిన నేటి వరకు విద్యార్థులకు ఎందుకు అందించలేదని ప్రశ్నించారు. మూడో వార్డు సభ్యుడు మువ్వా రామారావు మాట్లాడుతూ రెండు మూడో వార్డులలో కరెంటు పోలు లేక ప్రజలు చీకట్లోనే మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ కాలనీలో కరెంటు వైర్లు కిందికి వేలాడబడి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి విద్యుత్ శాఖ అధికారులను ప్రశ్నించారు. ప్రజా పాలన నామ మాత్రమే అని ప్రజాపాలనతో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ప్రజల సమయాన్ని వృధా చేశారని పలువురు విమర్శించారు. గ్రామ సభకు అధికారుల హాజరు శాతం సరిగా లేదని సమాధానం దాటవేత ధోరణి ఉందని ప్రజలు విమర్శించారు.

మానవత్వం చాటుకున్న కలెక్టర్ రాహుల్ శర్మ

అస్వస్థతకు గురైన విద్యార్థినినీ ప్రభుత్వ వాహనం లో ఆసుపత్రికి తరలించిన జిల్లా కలెక్టర్ ..

భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ 02, ప్రభాతవార్త:

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం చెల్పూర్ జడ్పీ.ఎస్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పదవతరగతి పరీక్షల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించడానికి వెళ్లగా ఘనపురం మండలం గాంధీ నగర్ లోని మహాత్మా జ్యోతి భా పులే గురుకుల పాఠశాలలో చదువుతూ పదవతరగతి పరీక్షలు రాస్తున్న" కీర్తన" అనే విద్యార్థిని ఉదయం పరీక్షా కేంద్రానికి వచ్చినప్పటి నుండి అలసటగా ఉందని శ్వాస ఆడడం లేదని ఇబ్బందులు పడుతుండగా పరీక్ష కేంద్రం పరిశీలనకు వెళ్లిన జిల్లా కలెక్టర్ విషయం తెలుసుకొని వెంటనే ప్రభుత్వ వాహనంలో తన వ్యక్తిగత సిబ్బందిని వెంట పంపి స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి తిరిగి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అస్వస్థతకు గురైన విద్యార్థిని తో మాట్లాడి ధైర్యం చెప్పి తిరిగి పరీక్షా కేంద్రానికి ప్రభుత్వ వాహనంలోనే తరలించారు. జిల్లా కలెక్టర్ స్పందించిన విధానం పట్ల పలువురు జిల్లా కలెక్టర్ ను అభినందిస్తున్నారు..

అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే గ్రామ సభల లక్ష్యం

మంత్రి సీతక్క

గోవిందరావుపేట ప్రభాతవార్త.

అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించడమే గ్రామసభ లక్ష్యమని, అలాగే నిరంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుందని చల్వాయి గ్రామంలో మంత్రి సీతక్క అన్నారు. ప్రజల జీవితాలను స్పష్టమైన మార్పు తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, స్థానిక చట్టసభలే గ్రామ సభలని, గ్రామ సభ తీర్మానం ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలు చేయడం, సమస్యలను పరిష్కరించుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి గ్రామ సభలు దోహదపడతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గురువారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామం లో ప్రజాపాలన ... ప్రగతి ప్రణాళిక గ్రామ సభ కు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహిళ శిశు సంక్షేమ శాఖ సెక్రటరీ అనిత రామచంద్రన్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి హాజరు అయ్యారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రెండు సంవత్సరాల మూడు నెలలలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు సాధించిన విజయాలు ప్రగతి అంశాల వీడియో సందేశాలను గ్రామస్తులకు స్క్రీన్ ల ద్వారా ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాలలో సమస్యలను పరిష్కరించడానికి, గ్రామ అభివృద్ధి కోసం 99 రోజుల ప్రణాళిక ప్రగతిని కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గం ఏర్పడిన తరువాత గ్రామాలలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు జరగాల్సిన కార్యక్రమాలకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వాటి అమలు, ప్రజలకు కావాల్సిన ప్రయోజనాలు, తలెత్తిన సమస్యల పరిష్కారానికి గ్రామ సభల ద్వారా ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకొని తీర్మానాల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అర్హులైన వారు గ్రామసభల ద్వారా మళ్లీ దరఖాస్తు సమర్పించ వచ్చని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం అమలు చేయడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా 5 లక్షల నుంచి 10 లక్షల పెంపొందించడం జరిగిందని, పేదవారు కడుపునిండా భోజనం చేయాలనే ఉద్దేశం తో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తూ వ్యాపార రంగాలలో స్థిరమైన ఆర్థిక సాధించే విధంగా ప్రోత్సహించడం జరుగుతుంది పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత లో స్థానిక సర్పంచ్ అధికారుల ఆధ్వర్యంలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రన్ మాట్లాడుతూ చల్వాయి గ్రామంలో కొత్త రేషన్ కార్డులు అందించడం జరిగిందని, 73 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్య ఇస్తూ మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబడిందని, ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా10 వేల కోట్ల రూపాయల ఖర్చు మహిళ లకు ఆదా అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులను, సాధించిన ప్రగతిని వివరాలను ప్రజలకు తెలియజేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇందిరా మహిళా శక్తి ఐకెపి సెంటర్ల ద్వారా తోడ్పాటు అందించడం జరుగుతున్నాయని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు బీమా పథకాల అమలు చేస్తున్నామని తెలిపారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం రాబోయే కాలంలో పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఇందిరా బీమా పథకం అనే నూతన పథకాలను ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. అనంతరం తాడ్వాయి మండలానికి చెందిన 21 కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.తో కలిసి చెక్కులను పంపిణీ చేశారు. అంతకముందు చల్వాయి గ్రామంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం 10 లక్షల రూపాయల నిధులతో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, రాష్ట్ర పంచాయతీ రాజ్ డైరెక్టర్ భగవాన్ రెడ్డి, సర్పంచ్ మేకల రాధ, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి పి ఓ వెంకయ్య, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చిగురుమామిడి లో గ్రామ సభ విజయవంతం

చిగురుమామిడి, ప్రభాత వార్త :

గురువారం రోజున చిగురుమామిడి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణం లో జరిగిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభకు ఎంపీడీవో టి విజయ్ కుమార్ చిగురుమామిడి స్పెషల్ అధికారి సమక్షంలో సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ అధ్యక్షతన గ్రామ సభలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకాల గురించి రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్షి మ్మ ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్షి మ్మ, షాదీ ముబారక్. కొత్త రేషన్ కార్డులు, ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల బ్యాంకు లింకేజీ వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు పంపిణీ వంటి పథకాలు పొందుతున్న వారి నివేదికలు అధికారులు శాఖల వారీగా గ్రామ ప్రజల సమక్షంలో చదివి వినిపించడమైనది. అందులో భాగంగా మొట్టమొదలు తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించనైనది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని చదవడం జరిగింది. ఇట్టి గ్రామ సభలో ఉపసర్పంచ్ కాశ బోయిన విజయలక్షి మ్మ, వార్డు సభ్యులు, అన్నపూర్ణ, శివాంజనేయులు, అనిల్, హరీష్, అంజమ్మ, సమ్మయ్య, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యుత్ ఏఈ, అగ్రికల్చర్ ఏ ఈ ఓ, ఐకెపి సీసీ, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సీఏ లు, ఏఎన్ఎం. ఆశా కార్యకర్తలు, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని గ్రామసభను విజయవంతం చేయనైనది.

ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు అవగాహన

కాంగ్రెస్ పాలనపై ప్రజల హర్షం వ్యక్తం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక గ్రామ సభలను నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్, మండల వివిధ శాఖ అధికారులు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేసిన పథకాలపై రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు బీమా, చేయూత పెన్షన్లు, పావుల వడ్డీ రుణాలు, రేషన్ కార్డుల పంపిణీ, మహాలక్షి మ్మ పథకంలో ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రతిష్టాత్మక చేపట్టిన పథకాల అమల్లో పూర్తిగా పేద ప్రజలకు, అందుతున్నాయా లేదా అని గ్రామ సభల్లో లబ్దిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలు చాలా బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రజల సంక్షేమం గురించి పట్టించుకోలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించామని, గ్రామ ప్రజలందరూ సహకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. వెల్ది గ్రామంలో అభివృద్ధిలో రానున్న వేసవికాలం దృష్ట్యా త్రాగునీటి సమస్య లేకుండా ప్రత్యేక ప్రణాళికలు చేపట్టినట్లు గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు అన్నారు. ముంజంపల్లి గ్రామ సభలో డిప్యూటీ సీఈవో పవన్ కుమార్, ఎంపీడీవో వరలక్షి మ్మ, ఎంపీ ఓ సతీష్ రావు, సర్పంచ్ నందగిరి కనక లక్షీ మ్మ రవీంద్ర చారి పాల్గొని ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, ఇరిగేషన్ అధికారి మనోహర్, పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, జిపిఓ స్వాతి, మండల సర్పంచులు,వివిధ శాఖల అధికారులు, గ్రామాల వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమ సమగ్రాభివృద్ధి దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

- ప్రజలకు ప్రభుత్వానికీ అధికారులు అనుసందానంగా ఉండాలి!!

- తెలంగాణ రాష్ట్రములో విధ్య వైద్యరంగానికి పెద్దపీట!

- రైతులు పూర్వ వ్యవసాయ, మైభవాన్నీ తీసుకరావాలి!

సంగెం (ఏప్రిల్ 2 (ప్రభాతవార్త):

ప్రజా సంక్షేమ సమగ్రాభివృద్ధి చిశేగాతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వము, ముందడగు వేస్తుందని పర్కాల ని మోడిక వర్గ ఎమ్మేల్యే రేవూరీ ప్రకా రెడ్డి. తెల్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన, ప్రజాపాలన ప్రగలణ ప్రణాళిక, 99. రోజుల యాడ్న్ ప్లాన్ లో భాగంగా. సంగెం, మండల పరిదిలోని, గేవిచర్లు గ్రామములో స్థానికి గ్రామ సర్పంచ్. భాషిపాక, సిద్ధయ్య, అధ్వర్యములో రైతు వేదికలాగి నిర్వహించిన. గ్రామ సేవలో, ఎమ్మల్యే రేవూరి ప్రకార్ రెడ్డి. ముఖన అతిథులుగా పొల్గో న్నారు. ఈ సమా వేశంలో, ఆయాశాఖల అధికారులు. ప్రభత్వం కల్పించిన పిలు. అభి వృద్ధ పనుల నివేదికి లపై, మాట్లాడిన, వివరాలను, ఎమ్మేల్యే సానుకూలంగా విన్నారం, అనంతరము, ఎమ్మెల్యే, ప్రకానెడ్డి, మాట్లాడుతు. తెలంగాణ రాష్ట్రములో ప్రడా కాంగ్రెస్ ప్రిమ్ త్వము, వచ్చాక, మారు మూల గ్రామాల సైతము ప్రజా సంక్షేమము . సమగ్రాగ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందని యిడుగు, బలహీన, వర్గాలకు, కుగ్రామాల్లో నివసిస్తున్న అట్టడగు, నిరుపేద, కుటుంయాల్లో వెల్లులు, నింపాలనే థ వారి కళ్లల్లో ఆనందము, చూడలన్నదే తెలంగార కాంగ్రెస్ ప్రభుత్వము, కంకణం కట్టు కున్నదని. అమొక్క పట్టు దలతోనే. 6. గ్యారంటాల పథకాలను అమలు, చేస్తు, ఇంకా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా ప్రణాళికను రూపొంది స్తుందని ఆయన, అన్నారు. రాష్ట్ర ప్రభత్వము ప్రజల కోసము ప్రవేశ పడుతున్న. సంక్షేమ పథకాలను ప్రభల్వు అధికారులు, ప్రజలకు వివరించినపుడే, ప్రహాల్లో. వారు. మార్గ దర్శుకులుగా, గుర్తించబడతారని, అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు, ప్రభుత్వాలకులకు అనుసందానంగా, పనిచేసిన పుడే ప్రజలు సంక్షేమ ఫలాలు పొందుతారని, గ్రామలు పురోభివృద్ధి చెందుతాయని ఆయన వెల్లడించారు. రైతులు నేటీ రసాయనిక, వ్యవసాయంపై ఆదారపడకుండా నాలు, సంఘమ పూర్వ, వ్యవసాయ మైంభ వాన్ని అసుకరావలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణలో, విద్య, వైధన రంగాలను, యీలో వేతం చేయడానికి, మొదటి పొందన్యలును ఇస్తుందనీ ఎన్ని అడ్డుకులుఎదు రైనపేద వర్గాల కోసం. విధ్య, వైద్యారంగానికి . పెద్ద పేట వేస్తుందని పేద కుటుంభాల ఆరోగ్యమే, ధ్యేయంగా, మెరుగైన వైద్యము కోసము, కార్పోరేటు హాస్పిటల్ పోటుగా, ప్రభత్వ హాస్పిటల్ లొ అమునాలుమైన వైద్య పరికా రాలు. సమకూరుస్తున్నామని తెలంగాణ రాష్ట్రములోనే అతిపెద్ద. సూపర్ స్పెషాల్టీ, హస్పిటల్ను 6 నెలల్లోనే. ప్రారంభిస్తామని ఇందులో ఆరోగను కూడ అమల్లావుంటుందని. ఆరోగ్యవుని 5. లండీల నుండి 10,లక్షల వరకు. పెంచిందని ప్రతి కుటుంభములో కుటుంభ యాహమానికీ, 5, లడీల ప్రమాద్ ఇది వహా. ప్రభుత్యం అమలు చేసిందని ఇందులో, సాధరణ, మరకానికి, కూడ. మా వర్తిస్తుందని ఆయన తెల్పారు. నూతనంగా ప్రవేశ పెట్టిన, ఇందిరమ్ము.. కులటాంయి, జీవిలు సుమా, ఫ్రీఫ్రైమరీ నుండి ఉన్నలు, ఎడ్యుకేషన్. వరకు ప్రవేటు పాఠశాలలు కార్పోరేటు పాఠశాలల పోటగా ప్రియ తప్ పాఠశాలలను, మె పరుచుకోవాడానికీ, నిద్యార్జనీ, విద్యార్థులమీ, నార్య తమైన విధ్య యోగైన వసయలను కల్పిస్తుందని వారికి ఆరోగ్యకరమైన విష్టికేహరము. అల్పారు నిండి తో పాటు ఎజ్యుకోషన్ వరమే. మంచి శుచి కరమైన మన ము 80 దించాలన్నదే ప్రభుత్వ సంకల్పము అని అన్నారు తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం, చేపడుతున్న ప్రజాసంక్షేమ యిహత్తర కార్యక్రమములో ప్రహలాతో యీగస్వాములై తమ, సీమ స్వలను అధికారుల దృష్టికి. అను కరావలని, గ్రామ సీషలను, సద్వి ని యోగము చేసుతేవాలని క్రియన తెల్పారు. ఈరివార్యక్రమములో తహసిల్దార్, రాజ్ మ్కార్, ఎంపీఓ రవిందర్,అడిషినల్ కలెక్టర్ గళోష్, మండల వ్యవసాయధికారి? రామారెడ్డి జగదీష్ పగు పైద్యాధికారి రామేష్ రెడ్డి, ఏఈ ఆశ్విన్కుమార్, వ్యవసాయ మారెంట్ డైరెక్టర్. అచ్చునాగరాజు మండీల కాంశేజ్ పార్టీ అద్యక్షుడు సీహెచ్ మాదవరెడ్డి నాయుకులు. కందకట్టు నరహరి శ్రీనివాసాక్ష రమేశ్ తదిలుర నాయకులు పాల్గొన్నారు.

మద్దికుంట, ఊటూర్ లో పశు వైద్య శిబిరం..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని ఊటూరు, మద్దికుంట గ్రామములో ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమం పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బుర్ర శ్రీధర్,

వలిశెట్టి కళ్యాణి, ఉపసర్పంచ్ ముదిగంటి తిరుపతి రెడ్డి,చిల్ల శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచులు బుర్ర శ్రీధర్, కళ్యాణి కిషోర్ మాట్లాడుతూ పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండు గ్రామాలలో 514 పశువులకు టీకాలు వేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు డాక్టర్. అరవింద్ రెడ్డి,డాక్టర్ సుస్మిత, సిబ్బంది రఫుల్ల,విజయలక్షి మ్మ,మమత, పోచయ్య, కనకయ్య,కిరణ్,అనిత వెంకటయ్య,మల్లయ్య, కొమురమ్మ, మరియ, కుమార్, అరున్ సాగర్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాపాలన గ్రామ సభలు విజయవంతం

తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

తల్లాడ మండలంలో గురువారం నిర్వహించిన గ్రామసభలు విజయవం తమయ్యాయి. మండలంలోని 27 గ్రామపంచాయితీల్లో గ్రామ సభలు నిర్వహించగా తల్లాడలో ఎంపిడిఓ శ్రీధర్రాజు, తహశీల్దార్ టి. కరుణాక ర్రెడ్డిలు ప్రారంభించగా మల్లారంలో డిఎల్పిఓ విజయలక్ష్మి ప్రారంభించగా ఆయా గ్రామాల్లో సర్పంచ్ల అధ్యక్షతన గ్రామసభల్లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. తల్లాడలో గ్రామసభకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించారు. సర్పంచ్లు పెరిక నాగేశ్వరరావు, కటికి కిరణ్కుమార్, గుర్రం శ్రీనివాసరావు మర్స కట్ల ఇందిర, గొడ్ల ప్రభాకర్, దీవెల వెంకటేశ్వరరావు, ఎనిక కృష్ణవేణి గ్రామసభలు నిర్వహించగా ఎంపిఓ సురేష్బాబు, డాక్టర్ కె. ప్రత్యూష, ఎన్యుఎంవి కృష్ణారావు, హౌసింగ్ డీఓ, ఎఈ రాయల ప్రసాద్, ఎస్కె. సిద్దిఖ్ మియా తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

మండల పరిధిలోని పినపాక గ్రామపంచాయితీలో చేపడుతున్న పనులను డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పంచాయితీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మూడు దఫాలుగా నిధులు మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాపా సుధాకర్, మర్స కట్ల బాబూరావు, జక్కంపూడి కిషోర్, షేక్ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన జాయింట్ కలెక్టర్

తల్లాడ, ఏప్రిల్ 02, ప్రభాతవార్త

మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన తోట శ్రీనివాసరావు కుమార్తె డిఎస్ఓ చందన్కుమార్ కుమారుడు వివాహ వేడుకల్లో నూతన వధూవరులను జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, తహశీల్దార్ టి.కరుణాకరరెడ్డి, సివిల్ సప్లై ఆర్ఐ కిరణ్, మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, కొమ్మినేని వెంకటేశ్వర్లు, ఎండి. బహదూర్ తదితరులు హాజరై ఆశీర్వదించారు.

గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:

మండలంలోని కొడిసెలగూడెం గ్రామంలో కుంజా బాలరాజు లక్షి మ్మల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే జారె చేతులమీదుగా గృహప్రవేశం కార్యక్రమం నిర్వహి ంచి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ నియోజకవర్గ పరిశీలకులు జి రాము, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురుమూర్తి, ఉప సర్పంచ్ పెనుబల్లి కుమారి, దమ్మపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాక రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు వాడే వెంకటరావు, వార్డు సభ్యులు పెనుబల్లి లక్షి మ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుబల్లి వెంకటేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతమే లక్ష్యం.

కోదాడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

కోదాడ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండారు కవితా రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా కవితా రెడ్డిని అధిష్టానం నియమించిన సందర్భంగా నియోజకవర్గ బిజెపి పార్టీ నాయకులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులను అందరినీ కలుపుకొని సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే రోజుల్లో కోదాడలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోడీ పాలనలో భారత్ ప్రపంచ దేశాలకు మార్గదర్శిగా నిలుస్తోందని అన్నారు. తనకు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలుగా అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సాతులూరి హనుమంతరావు, యరగని కళావతి, రాధాకృష్ణ, గోదేశీ లక్ష్మణ్, సతీష్, బసవయ్య, వీరబాబు, శంకర్ నాయక్, నాగేశ్వరరావు, రవికుమార్,శంకర్, సురేష్, జల్ల జనార్ధన్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించుకోవాలి

తుర్కపల్లి ,ఏప్రిల్ 2 ప్రభాతవార్త

ఆవులకు, గేదెలకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలను ఇప్పించుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ పి. జానయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం కోనాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చాడ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జానయ్య మాట్లాడుతూ గ్రామంలో 185 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. గేదెలు ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా టీకాలు ఇప్పించుకోవాలని అన్నారు.వచ్చిన తర్వాత తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. టీకాలు వేయించని యెడల నోట్లో, కాళ్ల జెట్టలలో పుండ్లు ఏర్పడి జ్వరం వచ్చి మేతమెయ్యగా నీరసించి చనిపోయే ప్రమాదం ఉందని అన్నారు. పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. కాబట్టి రైతులు మూడు నెలల వయసు గల దూడల నుండి అన్ని పశువులకు, చూడు పశువులకు కూడా టీకాలు వేయించాలని అన్నారు.పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 17 మండలాల్లో 47 టీములుగా ఏర్పాటు చేసి జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని మార్చి 10 నుండి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అడ్డగూడూరు మండలంలో 1582, ఆలేరు మండలంలో 2978, ఆత్మకూర్ మండలంలో 2050, భువనగిరి మండలంలో 3693 ,బొమ్మలరామారం మండలంలో 2988 చౌటుప్పల్ మండలంలో 2865 ,గుండాల మండలంలో 1793, మోత్కూర్ మండలంలో 2725, మూటకొండూర్ మండలంలో 2574, నారాయణపురం మండలంలో 2951, పోచంపల్లి మండలంలో 3357 ,రాజాపేట మండలంలో 4521, రామన్నపేట మండలంలో 3389,తుర్కపల్లి మండలంలో 2813, వలిగొండ మండలంలో 4556 ,యాదగిరిగుట్ట మండలంలో 4003 ,మొత్తం 17 మండలాల్లో 52597 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. అనంతరం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా గ్రామసభలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ రామారావు ఎల్ఎస్ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు రాఘవేంద్ర, శంషాద్దీన్, గోపాలమిత్రలు హర్ష, మహేష్, రైతులు పాల్గొన్నారు

చిన్నమడూరు సర్పంచ్‌తోపాటు మరోవ్యక్తిపై కేసునమోదు

దేవరుప్పుల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

దేవరుప్పుల మండలంలోని చిన్నమడూరు వాగు నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలించారని గ్రామ సర్పంచ్ మైదం జోగేశ్వర్, కంకటి శ్రీనులపై కేసు నమోదు చేసినట్టు దేవరుప్పుల ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మార్చి 30న కంకటి శ్రీను గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లో ఇసుకను అక్రమంగా సర్పంచ్ జోగేశ్వర్ చెబితేనే తరలించినట్టు మండల తహసీల్దార్ ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. చట్టరీత్యాచర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వెల్లడించారు.

వార్డు అభివృద్ధే లక్ష్యంగా కృషిచేస్తాం

బచ్చన్నపేట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

వార్డు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని కోన్నె గ్రామం 7వ వార్డు ఉమ్మెత్తల మధుసూదన్ రెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్ రెడ్డి, సర్పంచ్ కోడూరి స్వర్ణలతశివకుమార్ సహకారంతో వార్డును అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టంచేశారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు అర్హులకు అందేలా కృషిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఆసరా పింఛన్లు, రేషన్ కార్డులు ఇప్పించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. 7వార్డులో సర్పంచ్ సహకారంతో ప్రతీవీధిలో వీధి లైట్లు ఏర్పాటు చేశామని, డ్రెయినేజీ సమస్య పరిష్కారంకోసం సొంతఖర్చుతో మరమ్మత్తు చేయడం జరిగిందన్నారు. హైమాక్స్ లైట్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడం జరిగిందని,7 వార్డులో ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ఎమ్మెల్యే, సర్పంచ్, తోటి వార్డు సభ్యుల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామసభలు మండల కేంద్రంలో ఆందోళ

నల్లబెల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలు మండలంలోని 29 గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచ్ ల అధ్యక్షతన గురువారం జరిగింది. ఆయా గ్రామాలకు వివిధ శాఖల అధికారులను ప్రత్యేక అధికారులకు గా నియమించిన ఉన్నతాధికారులు గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అర్జీల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడంతో కొన్ని గ్రామాలలో అర్జీల వెలువ కొనసాగగా మరికొన్ని గ్రామాలలో ఆందోళన కార్యక్రమాలు జరిగాయి. మండలంలోని కన్నరావుపేట గ్రామ సర్పంచ్ పల్నాటి మూర్తి గ్రామసభలో రాజకీయాలకు అతీతంగా పంచాయితీ నిధులను కేటాయించాల్సిన ప్రభుత్వం వాటిని అధికార పార్టీకి సంబంధించిన సర్పంచుల గ్రామాలలోనే విడుదల చేస్తూ మిగతా పార్టీలకు సంబంధించిన సర్పంచుల గ్రామాలలో నిధులు కేటాయించకుండా అధికార పార్టీ కొనసాగిస్తుందని ఆరోపిస్తూ ఫ్లాకార్డ్స్ నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కమిటీలకు సంబంధించిన విషయంలో. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేయకుండా కేవలం అధికార పార్టీకి సంబంధించిన నాయకులను సభ్యులుగా చేశారని ఆరోపిస్తూ కొంతమంది గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయాలంటే ఎన్నికల సమయంలో ఉండాలే తప్ప మిగతా సమయంలో పారదర్శకంగా ప్రభుత్వ కార్యక్రమాలు జరగాలని అన్ని గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. మండల కేంద్రంలో గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేయడంతో అధికార పార్టీ నాయకులకు విపక్ష పార్టీల నాయకులకు కాసేపు వాగ్వి వాదం జరిగింది.మండల ప్రత్యేక అధికారి జిల్లా మత్స్యశాఖ అధికారి పి శ్రీపతి. తోపాటు తాసిల్దార్ ముప్పుకృష్ణ వారిని శాంతింప చేయడంతో పాటు గ్రామ సభకు సంబంధించిన వివరాలను ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అర్జీలను సేకరించే కార్యక్రమాన్ని చేపట్టడంతో ఆందోళన సద్దుమణిగింది. మండలంలోని 29 గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు ఉపసర్పంచులు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పాపన్న జీవితం స్ఫూర్తిదాయకం

కొడకండ్ల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం నేటితరానికి స్ఫూర్తి దాయకమని, ఆయన ఆశయ సాధనకు బహుజనులందరు కలిసి కట్టుగా పోరాడుదామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతిని పురస్కరించుకొని కొడకండ్ల మండలకేంద్రంలోని సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహానికి ఆమె పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సర్వాయిపాపన్న అందరివాడని, ఆనాడే అగ్రవర్ణాలకు ఎదురొడ్డి వారిదోపిడిని అరికడుతూ పాపన్న ప్రజలకోసం పోరాటంచేసి రాజ్యాన్ని స్థాపించిన చరిత్రను ప్రజల్లోకి తీసుకుపోవాలని కోరారు. బహుజనులు మేల్కొని కలిసికట్టుగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం అధ్యక్షులు దేశగాని శ్రీశైలంగౌడ్, ఏఎంసీ డైరెక్టర్ దేశగాని నాగరాజు, వార్డ్ సభ్యులు కోటరాజు, అందే అరుణ్, దయానంద్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

నర్మెట, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

అర్హులైన వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందించాలని డిఆర్డిఏ పిడి వసంత అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్మెట మండలంలో గురువారం ఆయాగ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో సర్పంచి సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు గోపగోని శ్రీధర్ గౌడ్ ఆగాపేటలో సర్పంచ్ డాక్టర్ పగిడిపాటురాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ఆమె మాట్లాడారు. ఈసందర్భంగా పలుశాఖల అధికారులు తమ తమ నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసిల్దార్ కలకుంట్ల వెంకట రామానుజాచార్యులు, మండల వైద్యాధికారి సిద్ధార్థరెడ్డి, పశువైద్యాధికారి జితేందర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శృతి, ఏడిఈ సుధాకర్, కార్యదర్శి కందకట్ల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండలగూడెంలో గ్రామసభ.

రఘునాథపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సభను గ్రామసర్పంచ్ డ్యాగల రాజశేఖర్ అధ్యక్షతన కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ స్కూల్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి కేంద్ర నిర్వాహకులు, ఆరోగ్యశాఖ, మహిళా సంఘాలు, విద్యుత్‌శాఖ వారు శాఖల వారిగా వివరణలు ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు ఇందిరమ్మఇండ్లు, రైతుభరోసా పథకం, చేయూతపెన్షన్లు, గృహజ్యోతి, కళ్యాణ లక్ష్మీ, కొత్త రేషన్‌కార్డులు, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం, కొత్త పథకాలు ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి ఒక్కోశాఖ వారు వివరించడం జరిగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొమురయ్య, వార్డు సభ్యులు వనజ, లక్ష్మణ్, ఉపేందర్, చంద్రకళ, మధుసూదన్, లావణ్య, ప్రేమలత, గంగా, బాలరాజు హెచ్ఎం రాజ్‌పాల్ రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, వీఓల ఉమారాణి అండ్ నాగలక్ష్మీ సీఎలు ఉపేంద్ర సరిత, ఎఫ్ఏ మురళీధర్, జెఎల్ఎం నేతాజీ, ఏఎన్ఎం కల్పన, అంగన్వాడీ టీచర్లు శ్రీలత, ఆండాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కెజీబీవీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం సిఇసి కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ధర్మసాగర్, ఏప్రిల్ 2 (ప్రభాతవార్త):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో గల కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కె జి బి వి)లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సిఇసి(సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్) కోర్సులో 40 సీట్ల ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారి మాధవి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు.టి జి ఆర్ జె సి సెట్-2026 ప్రవేశ పరీక్ష ద్వారా ఈ అడ్మిషన్లు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. 2026 మార్చిలో పదో తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థినులు ఈ పరీక్షకు అర్హులని తెలిపారు. ప్రవేశ పరీక్ష మే 3, 2026న నిర్వహించబడుతుందని అర్హత గల విద్యార్థినులు హెచ్ టిటిపిఎస్://టిజిఆర్ జెసి.సిజిజి.జిఓవి.ఇన్ /టిజేఆర్ జె సి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ మార్చి 16 నుండి ఏప్రిల్ 15, 2026 వరకు కొనసాగుతుందని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ.200గా నిర్ణయించబడిందని ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా కేజీబీవీ మార్గదర్శకాల ప్రకారం విద్యార్థినుల ఎంపిక జరుగుతుందని తెలిపారు.అలాగే, కేజీబీవీలో రెగ్యులర్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు సిఎల్ఏటి (క్లాట్)కోర్సుకు ప్రత్యేక ఫ్యాకల్టీ ద్వారా శిక్షణ అందించబడుతుందని వెల్లడించారు.ఆసక్తి గల విద్యార్థినులు గడువు తేదీకి ముందే దరఖాస్తులు సమర్పించాలని ప్రత్యేక అధికారి మాధవి విజ్ఞప్తి చేశారు

హనుమకొండ రీజినల్ సైన్స్ సెంటర్ పునరుద్ధరణకు శ్రీకారం

కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

ఏప్రిల్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ సైన్స్ సెంటర్ అభివృద్ధికి సమగ్ర నివేదిక సిద్ధం చేయండి అని ప్రజాప్రతినిధులు, కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సైన్స్ సెంటర్‌కు పూర్వ వైభవం తీసుకురావడానికి స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మరియు హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ నేడు క్షేత్రస్థాయిలో పర్యటించారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని, సృజనాత్మకతను పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో సుమారు ..6 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ కేంద్రాన్ని 2015, అక్టోబర్ 21న ప్రారంభించారు. భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం, జీవవైవిధ్యం వంటి వివిధ అంశాలపై సుమారు 69 రకాల అద్భుతమైన ప్రదర్శన పరికరాలను ఇక్కడ ఏర్పాటు చేశారు. అయితే గత ప్రభుత్వాల సరైన నిర్వహణ లోపం, శాశ్వత సిబ్బంది లేకపోవడం మరియు నిధుల కొరత కారణంగా ఈ కేంద్రం తీవ్ర నిరక్ష్యాన్లికి గురై

మూలనపడింది. ప్రస్తుత ప్రభుత్వం ఈ కేంద్రాన్ని విద్యార్థులకు మరింత చేరువ చేయాలనే నిర్ణయించింది. ఇందులో భాగంగా పాత పరికరాలను రిపేర్ చేయడానికి, కేంద్రాన్ని పూర్తిగా ఆధునీకరించడానికి అవసరమైన నిధులపై పూర్తి స్థాయి నివేదిక తయారు చేయాలని కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నుండి అవసరమైన నిధులను మంజూరు చేయించి సైన్స్ పార్కుకు పూర్వ వైభవం తీసుకువస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

వార్డ్ సభకు హాజరైన ఎమ్మెల్యే నాయిని

ఏప్రిల్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డ్ సభలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 29వ డివిజన్ వార్డ్ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు హాజరయ్యారు. కార్యక్రమం రాష్ట్ర గీతంతో ప్రారంభమైంది. అనంతరం వార్డ్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై ఎమ్మెల్యే నాయిని ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. జి డబ్ల్యు ఎం సి పరిధిలో 99 రోజుల ప్రణాళిక ద్వారా చోటు చేసుకుంటున్న అభివృద్ధి, మార్పులను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ, గత పాలకుల అప్పులను సమర్థవంతంగా ఎదుర్కొంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం చేస్తోందని చెప్పారు.పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా వైఎస్ కాలం నుంచి నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రభుత్వాలు కృషి

చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి పథకం క్షేత్ర స్థాయిలో అమలు అయ్యేలా పర్యవేక్షణ జరుగుతోందని వివరించారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా దేశంలోనే ప్రత్యేకంగా సన్నబియ్యం పంపిణీ చేపట్టి, పాఠశాలల నుంచి కళాశాలల వరకు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని చెప్పారు.99 రోజుల ప్రణాళిక ద్వారా నగరంలో మౌలిక వసతులు, సేవల పరంగా గణనీయమైన మార్పులు వచ్చాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమం అనంతరం స్థానికంగా నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బుద్ధ జగన్, డివిజన్ అధ్యక్షులు పూర్ణ, నాయకులు విజయ్, శ్వేత, రోషన్ మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు

సర్వైకల్ క్యాన్సర్ నివారణకు హెచ్పీవీ వ్యాక్సిన్ అనివార్యం.

హనుమకొండ కలెక్టరేట్ (ప్రభాతవార్త)

బాలికల సర్వైకల్ క్యాన్సర్ ముందస్తు నివారణలో భాగంగా హెచ్ పీవీ వ్యాక్సిన్ అనివార్యమని హన్మకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య పేర్కొన్నారు.జిల్లాలోని పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రంతో పాటు, 24/7 వైద్య సేవలు అందించే జీ, ఎం, హెచ్ ఆత్మకూర్ శాయంపేట, అయినవోలు ,వంగర కమలాపూర్ , ధర్మసాగర్,ఆరోగ్య కేంద్రాలలో గురువారం నుండి హెచ్ పీవీ వ్యాక్సిన్ ఇచ్చే కార్యక్రమాన్నీ ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అప్పయ్య మాట్లాడుతూ 14 సంవత్సరముల నిండిన ప్రతి బాలికకు సర్వైకల్ క్యాన్సర్ ముందస్తు నివారణ కోసం హెచ్పీవీ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలని బాలికల తల్లిదండ్రులకు ఆయన సూచించారు. ఈ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని, వ్యాక్సిన్ కోసం వచ్చే బాలికలు తమ ఆధార్ కార్డును వెంట తీసుకు రావాలని ఆయన కోరారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వ్యాక్సినేషన్ ఇచ్చే వెసులుబాటును కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో కూడా వ్యాక్సినేషన్ ఇవ్వబడుతుందనీ అప్పయ్య స్పష్టం చేశారు

పర్యావరణాన్ని రక్షించండి చెట్టు

నరికివేతను అడ్డుకున్న ప్రకాష్

ఏప్రిల్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ పట్టణంలోని జె ఎస్ ఎం పాఠశాల లైన్లో ఉన్న ఒక ఇంటి యజమాని తన ఇంటికి అడ్డుగా ఉన్నదని ఇద్దరు వ్యక్తులతో చెట్టును నరికి వేయిస్తుండగా అటుగా వెళుతున్న పర్యావరణ ఉద్యమకారుడు ప్రకాష్ చెట్టు నరికివేతను అడ్డుకొని ఫారెస్ట్ అధికారులకు మరియు జి డబుల్ ఎంసీ అధికారులకు వాల్టా యాక్ట్ , ఫారెస్ట్ యాక్ట్, మరియు మున్సిపాలిటీ యాక్ట్ ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సింది గా ఫిర్యాదు చేశాడు. ఇప్పటికే నగరికరణ పేరిట ఉన్న చెట్లను నరికి వేస్తుండగా వ్యాపారస్తులు , కొంతమంది ఇంటి యజమానులు వారి ఇంటికి అడ్డంగా ఉన్నదని లేదా వ్యాపార సంస్థలకు అడ్డంగా ఉన్నదని చెట్లు కొట్టి వేస్తున్నారు. నగరికరణ వలన కాలుష్యం పెరుగుతుంది, ఇలా చెట్లు నరికి వేయడం వలన ఆక్సిజన్ శాతం తగ్గిపోయి కార్బన్ మోనాక్సైడ్ పెరుగుతుంది, తద్వారా శ్వాస పోష ఊపిరితిత్తుల వ్యాధులు మరియు క్యాన్సర్ వస్తుంది అని పర్యావరణ ఉద్యమకారుడు ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు

ప్రజా పాలన... ప్రగతి ప్రణాళిక

..ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వద్ద చేయి చాపే వారి తాట తీయండి.గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు ఇవ్వాలి..గ్రామ సభలో సర్పంచ్ పబ్బు సతీష్ వ్యాఖ్యలు..

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక యందు స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో బాబు సమక్షంలో, సర్పంచ్ పబ్బు సతీష్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగాకమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ గ్రామ సభలో వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వద్ద చేయి చాపే వారి తాట తీయాలని కోరారు. ఇందిరమ్మ, డబుల్ బెడ్ ఇండ్లకు రూంలంచాలు అడిగిన వారి ఆట కట్టించాలని సూచించారు. పార్టీల ప్రమేయం లేకుండా నిజమైన అర్హులకే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని పేర్కొన్నారు.కేంద్రం 15 ఫైనాన్స్ ద్వారా ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రూపాయి ఇవ్వలేదని సర్పంచ్ పబ్బు సతీష్ తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు నిలిపివేసిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం ఇచ్చిన 15 ఫైనాన్స్ నిధుల నుంచే గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాల చెల్లింపు దుర్మార్గమని వ్యాఖ్యానించారు.ప్రభుత్వ హాస్టల్స్, ప్రభుత్వ కార్యాలయాలకు గతంలో డిస్కో ద్వారా కొనుగోలు చేసే వస్త్రాలను ఓపెన్ టెండర్ పెట్టడం ద్వారా చేనేత పరిశ్రమ సంక్షోభంలోకి పోయి చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. చేనేత కార్మికులు ఉత్పత్తి చేసిన వస్త్రాలను ప్రభుత్వమే నేరుగా టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని కోరారు.ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు ఇవ్వాలని, 4 సంవత్సరాలుగా పెన్షన్ లేక దరఖాస్తులు పెట్టుకుని లబ్ధిదారులు కార్యాలయాల చుట్టు ప్రదక్షలు చేస్తున్నారని, వెంటనే ఆసరా పింఛన్లు, వికలాంగుల పెన్షన్లు మంజూరు చేయాలని సర్పంచ్ పబ్బు సతీష్ డిమాండ్ చేశారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని

ఏప్రిల్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల శ్రీనివాస్ తండ్రి పోగుల రంగయ్య, అలాగే పోగుల అశోక్ మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల పార్థివ దేహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖాన్ని పంచుకుంటూ ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల నిరసన

నడిగూడెం, మార్చి 25, ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నడిగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో పెన్షనర్ల హక్కులకు తీవ్రమైన విఘాతం కలిగించే వ్యాలిడేషన్ యాక్ట్ ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నడిగూడెం తహసిల్దార్ బి. రామకృష్ణారెడ్డి కి మెమోరాండం అందజేశారు .ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మండల పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు యం డి. ఖలీల్ అహ్మద్ వాల్యుయేషన్ యాక్ట్ ఏ విధంగా పెన్షనర్లను ఆందోళనకు గురిచేస్తుందో వివరించారు.తమ జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేసిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం గౌరవప్రదమైన జీవితం గడపడానికి పెన్షన్ ప్రధాన ఆధారం అన్నారు. అయితే ఇటీవలి పరిణామాలు దేశవ్యాప్తంగా పెన్షనర్లలో ఆందోళన కలిగిస్తున్నాయనీ, ముఖ్యంగా వాలిడేషన్ చట్టం ప్రవేశపెట్టడం, పెన్షన్ ప్రయోజనాలపై పరిమితులు విధించే ప్రయత్నాలు, పెన్షనర్ల మధ్య వర్గీకరణ వంటి అంశాలు పెన్షనర్లలో ఆందోళనకు కారణం అవుతున్నాయనీ, ఈ పరిస్థితుల్లో పెన్షనర్ల హక్కులను కాపాడుకోవడం అత్యవసరం అని ఆయన తెలిపారు.అఖిల భారత పెన్షనర్ల సమాఖ్య పిలుపు మేరకు మార్చి 25న 'బ్లాక్ డే'గా పాటించామని,ఈ నిరసన కార్యక్రమం దేశమంతటా పెన్షనర్ల ఐక్యతకు ప్రతీక

గా పేర్కొంటూ నడిగూడెం మండల పెన్షనర్లు నల్ల బ్యాడ్జ్‌లు ధరించి, తాసిల్దార్ కు వినతిపత్రాలు అందజేస్తూ, భారత ప్రధానమంత్రికి తమ ఆవేదనను పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో తెలియజేయడం జరిగిందన్నారు.పెండింగ్‌లో ఉన్న పెన్షనరీ ప్రయోజనాలను విడుదల చేసి, వేతన సవరణ అమలు చేయాలి అన్నారు. కరువు భత్యం బకాయిలను చెల్లించాలనీ ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి యల్ బాలాజీ, ఆర్థిక కార్యదర్శి యండి. ఇబ్రహీం, మండల కార్యవర్గ సభ్యులు అలుగువల్లి అప్పారెడ్డి, దున్న అంజయ్య, వేపూరి రాములు, తూము వెంకటేశ్వరరావు, పి విజయమ్మ, సీనియర్ పెన్షనర్లు యండి.జానిమియా, యం. వీరయ్య, జి రామయ్య, డి. వీరయ్య,జి సర్వమ్మ, డి పద్మ, డి మేరమ్మ, పి మంగమ్మ,జి జయమ్మ, జి ముత్యాలమ్మ, పాల్గొన్నారు.

అనాధాశ్రమంలో అన్నదానం

మునగాల, మార్చి 25, ప్రభాతవార్త :

మునగాల మండల కేంద్రానికి చెందిన బచ్చలకూర రాజీవ్ వీరమణి ల మొదటి కుమార్తె బచ్చలకూరి కనిష్క మొదటి పుట్టినరోజు సందర్భంగా బుధవారం కోదాడ పట్టణంలోని శనగల రాధాకృష్ణ మానసిక అనాధ ఆశ్రమంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కనిష్క తన తల్లిదండ్రులతో కలిసి కేక్ కట్ చేసి అనాధాశ్రమంలోని మానసిక వికలాంగులుగా ఉన్న అనాధలకు స్వీట్లు కేకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేడుకల్ని మానసిక వికలాంగులుగా ఉన్న అనాధాశ్రమంలోని అనాధల మధ్య జరుపుకోవడం తమకు ఆనందంగా ఉందని అన్నారు. సమాజానికి దూరంగా కుటుంబ బాధ్యతలు బంధుత్వాలు తెలియని అనాధలకు అన్నదానం ద్వారా తాము వారికి ఒక పూట కడుపు నింపడం తమకు ఎంతగానో మానసిక సంతృప్తిని అందించిందని తెలిపారు.

గ్రామ ప్రజలు ఉచిత వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, మార్చి 25, ప్రభాతవార్త

:గ్రామ ప్రజలు ఉచిత వైద్య సేవ సద్వినియోగం చేసుకోవాలని కుంచం ఇందిరా నరసయ్య అన్నారు.మండల పరిధిలోని నర్సింహులు గూడెం గ్రామం లో సర్పంచ్ కుంచం ఇందిర నరసయ్య సహకారంతో బుధవారం వినూత్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకే మెగా వైద్య శిబిరాలు అన్నారు.గ్రామం లో సుమారు ఐదు వందల మంది ప్రజలు ఆరోగ్య సేవలు వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ గుండె వైద్యులు డా.వరప్రసాద్ న్యూరో పిజిషియన్ డా.రిజ్వాన్ గ్యాస్ట్రో వైద్యులు డా.ఉదయ్ దీంతో వైద్యులు డా.ప్రవళిక మేనేజ్మెంట్ నల్లగట్టు నగేష్,ఉప సర్పంచ్ సీతారాములు, మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి ,మాజీ సర్పంచ్ సూర్యనారాయణ, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలి

నడిగూడెం, మార్చి 25, ప్రభాతవార్త

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నడిగూడెం మండల కేంద్రంలో, చుట్టుపక్కల గ్రామాల్లో బుధవారం అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ప్రజలకు ఎస్సై అజయ్ కుమార్ వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరగకుండా సురక్షి తంగా గమ్యస్థానం చేరుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ పట్టా దారులపై క్రిమినల్ కేసులు నమోదు

అనంతగిరి ప్రభాత వార్త

:ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదైయ్యాయి.వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామానికి చెందిన బుర్ర మట్టమ్మ భర్త చిన్న లింగయ్య వాయిలసింగవరం రెవెన్యూ గ్రామ శివారులోనీ గల సర్వే నెం.8/3/1 లో విస్తీర్ణం ఏ.434 గుంటల ప్రభుత్వ భూమినీ 2013/14 సంలో అక్రమంగా పట్టా పొందారు.అనంతరం అట్టి భూమిని వారి వారసులైన బుర్రా సైదులు తండ్రి వెంకటేశ్వర్లు,బుర్ర లింగరాజు తండ్రి వెంకటేశ్వర్లు,బుర్ర వెంకటేశ్వర్లు తండ్రి చిన్న లింగయ్య పేర్ల మీదుగా సొతి ద్వారా 10/07/2025న పట్టా మార్పిడి చేసుకున్నారు.ఇట్టి విషయంపై నమ్మదగిన సమాచారం మేరకు విచారణ చేపట్టగా 2013/14 సంలో బుర్రా మట్టమ్మ భర్త చిన్న లింగయ్య పేరున అక్రమంగా పట్టా నమోదు చేసినట్లు తెలిలందని, అట్టి విషయాన్ని తెలిసి కూడా దురుద్దేశముతో సంబందిత అధికారులకు తెలుపకుండా పట్టామార్పిడి చేసుకున్నారు.అప్పటి గ్రామ రెవెన్యూ అధికారితో కుమ్మక్కై వున్నటువంటి విస్తీర్ణముకంటే ఎక్కువగా నమోదు చేపించుకొన్నారు.ప్రభుతాన్ని మోసం చేసి రైతుబందు,రైతుబరోసా లబ్ది పొందుతున్నారు.ఈ మేరకు పట్టామార్పిడి చేపించుకొన్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.

సమస్యల పరిష్కారానికి కృషి

నడిగూడెం, మార్చి 25, ప్రభాతవార్త

:మండలంలోని చెన్నకేశవపురం గ్రామ పంచాయతీలో గ్రామసభ బుధవారం సర్పంచ్ గోసుల రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాభివృద్ధిలో యువకులు భాగస్వామ్యం కావాలని కోరారు. చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఏ వార్డులో ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకున్నారు. ఒక్కటొక్కటిగా పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటుకున్న విద్యార్థులు

నడిగూడెం, మార్చి 25, ప్రభాతవార్త

:ఐదవ తరగతిలో ప్రవేశానికి గురుకుల సెట్ పరీక్ష ఫలితాల్లో నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి పలు పాఠశాలల్లో సీట్లు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన తెలిపారు. సీట్లు సాధించిన విద్యార్థులను బుధవారం పాఠశాల ఆవరణలో అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీర కుమారి, మల్లిక, సాజిదా ,సప్న, నాగమణి పాల్గొన్నారు. సీట్లు పొందిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ మహేష్ ఉపాధ్యాయులు సైదులు, రాంబాబు అభినందించారు. అదేవిధంగా రామాపురం ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థులు గీతిక, మణి ప్రియ, అనూష, జస్వంత్ కూడా ఐదవ తరగతిలో ప్రవేశానికి సీట్లు సాధించారు. విద్యార్థులను ఉపాధ్యా యులు సాయి, నాగేశ్వరరావు అభినందించారు. ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు.

ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక

నడిగూడెం, మార్చి 25, ప్రభాతవార్త

:మండలంలోని వల్లాపురం గ్రామంలో బుధవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి విద్యుత్తు సమస్యలు ఏమైనా ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అవసరమున్న చోట కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు. దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్స్ స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేశగాని సరిత, విద్యుత్తు శాఖ అధికారులు పాల్గొన్నారు.

పెన్షనర్లకు పాలిట శాపంగా వ్యాలిడిషన్ చట్టం.

కోదాడ, మార్చి 25, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వ్యాలిడిషన్ చట్టం2025 దేశంలోని లక్షలాది మంది పెన్షనర్ల జీవితాల్లో అంధకారం నింపుతుందని తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా పెన్షనర్ల సంఘం పిలుపుమేరకు బుధవారం కోదాడలో ఈ చట్టానికి వ్యతిరేకంగా కోదాడ సంఘ కార్యాలయం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లి ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు.జనవరి 1, 2026 కంటే ముందు పదవీ విరమణ చేసిన వారికి డీఏ,పీఆర్సీ ప్రయోజనాలు ఉండవని చెప్పడం పెన్షనర్ల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ మేరకు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో సూర్యనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనెపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి రఘువర ప్రసాద్, ఆర్థిక కార్యదర్శి తమ్మనబోయిన వీరబాబు,అసోసియేట్ అధ్యక్షులు వి జానయ్య, ఉపాధ్యక్షులు గులాం ఎస్ దాని, భ్రమరాంబ, సంయుక్త కార్యదర్శి భూపాల్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ శంబయ్య, ఈసీ మెంబర్ బాలేమియా, మణిరం తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాలు అస్తవ్యస్తం

మునిసిపల్‌లో కలిసినా ప్రయోజనం శూన్యం
ప్రత్యేక నిధులు లేక అభివృద్ధికి ఆమాడ దూరం
ఉపాధి కోల్పోయిన ప్రజలుశానిటేషన్‌కు సరిపడా సిబ్బంది లేక అవస్థలు
(పరకాల ప్రభాతవార్త)

పరకాల మున్సిపాలిటీ విస్తరించినా అందుకు తగ్గట్టుగా వసతులు కల్పిండంలో పాలకులు, అధికారులు విఫలమవుతున్నారు.గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్న గ్రామాలు ప్రస్తుతం వార్డులుగా మారాయి. మునిసిపాలిటీలో కలిసి ఆరు సంవత్సరాలు కావస్తున్నా ఆగ్రామాలు మాత్రం ఇప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. ఈ క్రమంలోనే పరకాల మండలంలోని రాజీపేట, సీతారాంపురం గ్రామాలు మునిసిపల్‌లో కలిసి అభివృద్ధి కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్నాయి. విలీన గ్రామాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేయాల్సి ఉన్నప్పటికీ పరకాల మునిసిపల్‌కు ఆ దిశగా నిధులు సమకూర్చుకోలేక పోవడంతో ఆ గ్రామాలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అనే విధంగా ఉండిపోయాయి.

డ్రైనేజీతో పాటు అనేక సమస్యలు..

పరకాల పట్టణంలో డ్రైనేజీ ఉన్నప్పటికీ విలీన గ్రామాల్లో అండర్ డ్రైనేజీ లేక పోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతూ దర్శనమిస్తుంది. విద్యుత్, తదితర సమస్యలతో ఆ గ్రామాలు కొట్టుమిట్టాడుతున్నాయి. గతంలో ఆ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ఉండగా ప్రస్తుతం మునిసిపల్‌లో కలవడంతో ఉపాధి లేకుండా పోయింది.

శానిటేషన్ అస్తవ్యస్తం..

.మునిసిపాలిటీలో గ్రామాలు విలీనమైన సందర్భంగా మునిసిపల్‌లో సైతం అదే స్థాయిలో అధికారులు, సిబ్బంది నియామకం చేపట్టుకోవాల్సి ఉంటుంది. కానీ మునిసిపాలిటీలో ఆ దిశగా చర్యలు తీసుకోక పోవడంతో శానిటేషన్ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గ్రామానికి ఇద్దరు ముగ్గురు శానిటేషన్ సిబ్బందిని మాత్రమే కేటాయించడంతో ఇబ్బందులు పడుతున్నారు.

పన్నులు సరే.. సౌకర్యాలేవీ?

...గతంలో ఆ రెండు గ్రామాలు పంచాయతీల పరిధిలో ఉండగా కొంత నామినల్‌గా ఫీజులను చెల్లించి నిర్మాణాలు చేపట్టేవారు. ప్రస్తుతం విలీనగ్రామాల్లో పెద్ద పెద్ద భవననిర్మాణాలు ఎలాంటి అనుమతులు లేకుండానే కొనసాగుతూనే ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో కొందరు అధికారులు పనులను చేపట్టే సమయాల్లో అనుమతులు తీసుకోవాలని నిర్మాణదారులను అటకాయిస్తే, మీరు కల్పిస్తున్న సౌకర్యాలేంటని మున్సిపల్ సిబ్బందినే నిలదీస్తున్నారు. పంచాయతీల పరిధిలో ఉన్నప్పుడు రూ. 100300 వరకు ఇంటిపన్నులు ఉండగా ప్రస్తుతం రూ. 1000 మొదలుకుని 10వేల వరకు వస్తున్నాయని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామాల పరిధిలోని వార్డుల్లో అధ్వాన్నంగా రోడ్లు, అస్తవ్యస్త డ్రైనేజీలతో ప్రతిరోజూ ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల్లో అసహనం



వ్యక్తమవుతున్నది.అధికారులు, నాయకులు గ్రామాల అభివృద్ధిపై దృష్టిపెట్టడంలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

రాజ్యమేలుతున్న సమస్యలు

..మునిసిపాలిటీలో విలీనం కాకముందు గ్రామాలు ఎలా ఉన్నాయో ప్రస్తుతం కూడా అలాగే ఉన్నాయి. చెత్తా చెదారంతో నిండి అపరిశుభ్రత నెలకొంటోంది. విలీన పంచాయతీల కారణంగా మునిసిపాలిటీలో వార్డుల సంఖ్య పెరిగింది. అయితే అందుకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య పెంచకపోవడంతో పర్యవేక్షణ కరువైంది. గతంలో విలీన గ్రామాల్లో ఉన్న నీటి సరఫరా సిబ్బంది, కారోబార్లు, పారిశుధ్య సిబ్బందిని మునిసిపాలిటీలో విలీనం చేసినా ఇంకా సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఉంది. సీతారాంపురం గ్రామంలో కనీసం సీసీరోడ్లు లేక చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నాయి. దీంతో వాహనదారులు, పాదాచారులు వెళ్లె పరిస్థితి లేదు. అపరిశుభ్ర వాతావరణంతో దోమలు బెడద అధికమైంది. పూర్తిస్థాయిలో వీధిలైట్లు లేవు. పలు చోట్ల మురుగుకాల్వలల్లో చెత్తచేరి దుర్వాసన వెదజల్లుతున్నాయి.ఇప్పటికైనా నూతనంగా ఎన్నికైనా ప్రజాప్రతినిధులు విలీన గ్రామాలకు అధిక నిధులు కేటాయిస్తే పూర్తి స్థాయి రోడ్లతో పాటు వివిధ పనులు చేసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. అదే విధంగా భవిష్యత్తులో అయినా ప్రతి గ్రామంలో డ్రైనేజీ పనులు అయ్యే విధంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు

సమస్యల పరిష్కారం కోసమే వార్డు సభలు

పరకాల ఏప్రిల్ 2 (ప్రభాతవార్త

)ప్రజల సమస్యల పరిష్కారమే వార్డు సభల నిర్వహణ ముఖ్య ఉద్దేశ్యం అని పరకాల మున్సిపల్ కమిషనర్ అంజయ్య అన్నారు. గురువారం పరకాల పట్టణంలోని ఎఫ్ జె గార్డెన్ ఆవరణలో 16 వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్ ఆధ్వర్యంలోనిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఉన్నతికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు తదితర ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ఎందరో మంది ప్రజలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. వార్డు సభల ద్వారా వార్డులో గల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని వివరించారు.ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులన్నీ పట్టణంలో విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి పట్టణం పరిశుభ్రంగా మార్చామని వివరించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.శిరీలి 05

వైభవంగా ఆంజనేయస్వామి కళ్యాణం

పరకాల ఏప్రిల్ 2 (ప్రభాత వార్త)

పరకాల మండలం మల్లక్కపేట శివారులోని భక్తాంజనేయ స్వామి ఆలయంలో గురువారం ఆర్య కమిటీ చైర్మన్ అంబీర్ మహేందర్ ఆధ్వర్యంలో శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆలయ అర్చకులు కాటూరి జగన్నాథ శర్మ శాస్త్రోక్తంగా కన్నుల పండుగ గా, ఎంతో వైభవంగా స్వామి వారి కళ్యాణం నిర్వహించారు.తొలుత ఆలయంలో ఆంజనేయ స్వామికి హనుమాన్ దీక్షాపరులు సామూహికంగా అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం రామనామ స్మరణతో మార్మోగింది. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు , నాయకులు, భక్తులు,హనుమాన్ దీక్షపరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య బాధలు వర్ణనాతీతం బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి

పరకాల ఏప్రిల్ 2 (ప్రభాత వార్త)

జీవితాంతం పిల్లలను పోషించి వారిని ప్రయోజకులను చేసిన తల్లితండ్రులు వృద్ధాప్యంలో పడే బాధలు వర్ణనాతీతమని బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగస్తులైన సంతానం సైతం తల్లితండ్రులను తీవ్రంగా ఇబ్బందులు పెట్టడం బాధాకరమని అన్నారు. తల్లిదండ్రుల సంరక్షణ ఉద్యోగుల బాధ్యత బిల్లు ప్రకారంగా జీతంలో 15శాతం లేదా రూ. 10వేలకు మించకుండా పరిహారంగా కుమారుల నుంచి వసూలు చేసేదానికంటే కచ్చితంగా 15శాతం జీతం వసూలు చేసేలా మార్పులు చేయాలన్నారు. ఈ బిల్లును తీసుకువచ్చినందుకు సర్కారుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనాథాశ్రమాలు పెరిగితే సమాజంలో విలువలు దిగజారిపోతున్నట్లుగా భావించాలన్నారు. మరోవైపు తల్లితండ్రులు తమ బాధలను అధికారుల దృష్టికి తీసుకుపోతే వారి పిల్లలు సమస్య నుంచి తప్పించుకునేందుకు కోర్టులకు వెళ్తారని కానీ ఈ బిల్లు వల్ల తల్లితండ్రులకు భరోసా ఏర్పాడుతుందన్నారు.

శోభాయమానం.
. హనుమాన్ శోభాయాత్రలు

పరకాల ఏప్రిల్ 2 (ప్రభాతవార్త)

హనుమాన్ జయంతి వేడుకలను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఆంజనేయ స్వామి దేవాలయాలను పచ్చటి తోరణాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ విగ్రహాలు, చిత్రపటాలతో భక్తులు శోభాయాత్రలు చేపట్టారు. కాషాయం జెండాలతో బైక్ ర్యాలీలు తీశారు. జైశ్రీరాం.. జై హనుమాన్ అంటూ భక్తులు నినాదాలు చేశారు.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని పరకాల పట్టణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. యువకులు, హనుమాన్ భక్తులు కాషాయ జెండాలతో విజయయాత్రలో పాల్గొని జై శ్రీరామ్ అంటూ నినాదాలు, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీప్రసాద్ రావు పట్టణ అధ్యక్షుడు గాజులనిరంజన్,నాయకులు పాలకుర్తి తిరుపతి,భాస్కరచారి, మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. శోభాయాత్ర నేపథ్యంలో పట్టణంలో ఏర్పాటు చేసిన తోరణాలతో కాషాయపు శోభ సంతరించుకుంది. శోభాయాత్ర లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏసీపీ సతీష్ బాబు సూచనలకు అనుగుణంగా సీఐ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు

గ్రామ అభివృద్ధి నా బాధ్యత

నడికూడ,ఏప్రిల్ 02 (ప్రభత వార్త)

:మండల కేంద్రంలో కౌకొండ గ్రామంలో ప్రభుత్వ చేపట్టిన ప్రజా పాలన మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున కౌకొండ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఓదెల శ్రీలత భాస్కర్ గ ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు ఏర్పాటు చేశారు. ఈ గ్రామ సభకి స్పెషల్ ఆఫీసర్ రంజిత్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కరెంట్ ఏఈ సత్యనారాయణ పాల్గొన్నారు.ఇందులో భాగంగా ఉప సర్పంచ్ ముక్కెర రాజు. వార్డ్ మెంబర్స్ గ్రామ సభకి ముఖ్యఅతిథిగా ఎంపీడీఓ రామకృష్ణ ఆయన హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి సప్న ప్రియ,టిఏ సప్న గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మేకల రవి. గ్రామపంచాయతీ కారోబార్ శంకర్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు ఉన్నారు

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాయిని

ఏప్రిల్ 02(ప్రభాతవార్త)కాజీపేట్

మండల్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 47వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల.శ్రీనివాస్ తండ్రి పోగుల రంగయ్య, పోగుల.అశోక్ మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుల పార్థివ దేహాలకు ఎమ్మెల్యే, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

గ్రామసభల్లో సమస్యలపై ఘాటు చర్చ

– అధికారులను ప్రశ్నించిన ప్రజాప్రతినిధులు

ఆత్మకూర్, ప్రభాతవార్త, ఏప్రిల్ 2

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని 16 గ్రామపంచాయతీలలో గ్రామసభలు స్థానిక సర్పంచుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ గ్రామసభల్లో ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ సమస్యలపై చర్చించారు.ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో జరిగిన గ్రామసభలో వార్డు సభ్యుడు అర్షం మధుకర్ గ్రామస్థాయి అధికారులను నిలదీశారు. గ్రామంలోని మహిళా సంఘాలకు రుణాలు ఇప్పించే సమయంలో కొందరు మహిళా నేతలు కమిషన్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. దీనిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా గ్రామ పరిపాలన అధికారి గ్రామంలో ఉండకపోవడాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, గ్రామంలోనే కార్యాలయం ఏర్పాటు చేసి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు

మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన

ఏప్రిల్ 02(ప్రభాతవార్త)కాజీపేట్

మండల్ కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో కాజీపేట పట్టణ పరిధిలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 05 ఐదుగురిపై మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి అట్టి వాహనాలని సీజ్ చేశారు.కావున కాజీపేట పట్టప్రజలకు,తల్లితండ్రులకు, కాజీపేట ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి ఏమనగా వేసవి సెలవులు దృష్ట్యా మైనర్ లు అయినటువంటి మీ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదు. ఇచ్చిన యెడల వారిపై మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసి కౌన్సిలింగ్ చేసి కోర్ట్ లో హాజరు పరచబడును. వాహనం ఇచ్చినటువంటి తల్లితండ్రులపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు

ఏలూరు పీఠాధిపతి జయరావు పాలిమేర 34వ గురుపట్టాభిషేక దినోత్సవ వేడుకలు

ధర్మసాగర్ ఏప్రిల్ 2(ప్రభాతవార్త):

ఏలూరు పీఠాధిపతి డాక్టర్ జయరావు పొలిమేర 34వ గురు పట్టాభిషేక దినోత్సవ వేడుకలు తన తన స్వగ్రామం ధర్మసాగర్ లో పొలుమారి ప్రవీణ్ అధ్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బిషప్ జయరావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ జయరావు తండ్రికి దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని ఆయన ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఆదామ్స్ శాంతమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గంగారపు అజయ్ పొలుమారి చిరంజీవి పోలుమారి ప్రవుల్లకుమార్ పుట్ట ప్రశాంత్ బొడ్డు ప్రభు పోలుమారి రాజబాబు గంగారపు సుధాకర్ సిలువయ్య దిలీప్ పొలుమారి బలగం సభ్యులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

62వ డివిజన్ సోమిడి లో 99 రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం

ఏప్రిల్ 02(ప్రభాతవార్త)

కాజీపేట్ మండల్‌కాజీపేట సోమిడి 62వ డివిజన్‌లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో 99 రోజుల స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ సోమిడి కమ్యూనిటీ హాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం జక్కుల.రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో,ఈ సభ తెలంగాణ రాష్ట్ర గీతంతోప్రారంభమైంది.అనంతరం డివిజన్ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై జక్కుల రవీందర్ యాదవ్ ప్రత్యక్షంగా లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు,సమర్పించారు.దరఖాస్తులు స్వీకరించిపథకాలు,ఇందిరమ్మ ఇండ్లు,ఇండ్ల స్థలం లేనివారికి సహాయం,200 యూనిట్స్ ఉచిత కరెంట్, పెన్షన్ పథకాలు,రేషన్ కార్డులు,ఇతర సంక్షేమ పథకాలు,ఈకార్యక్రమంలో 62వ డివిజన్ సీనియర్ కాంగ్రెస్,నాయకులు,62వ డివిజన్ మహిళా,అధ్యక్షురాలు,కుమ్మరి.నీలా,ప్రభుత్వ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళలు ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామ సభలతో సమస్యల పరిష్కారం

ధర్మసాగర్ ఏప్రిల్ 2(ప్రభాతవార్త):

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పల్లెల్లో జరిగిన గ్రామసభలు సమస్యల పరిష్కారానికి వేదికగా ఉపయోగపడతాయని ముప్పారం గ్రామ సర్పంచ్, మహిళా సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుంటిపల్లి రేణుక అన్నారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో గురువారం జరిగిన గ్రామసభకు జనం పెద్ద ఎత్తున హాజరయ్యారు. పలు సమస్యలపై సర్పంచ్కి ప్రజలు వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని ప్రజలందరికీ వినిపించి ప్రభుత్వ పథకాల అమలుపై గ్రామసభలు చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచి రేణుక మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడలేని విధంగా విలేజ్ క్యాబినెట్ నిర్మాణం చేసి వార్డు సభ్యులకు పని విభజన చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం మా గ్రామంలో అమలయ్యే విధంగా ప్రయత్నిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణ లక్షి ్మ చెక్కులు, పెన్షన్లు సకాలంలో అందిస్తున్నమని చెప్పారు. ఒక తమ గ్రామానికి వందకు పైగా ఇల్లు రావడం సంతోషమన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్ గ్రామ కార్యదర్శి ఆకార సురేష్ తో పాటు ఇన్చార్జి అధికారులు వార్డు సభ్యులు పాల్గొన్నారు

ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందరికీ అందుబాటులో

ఆత్మకూరు ప్రభాతవార్త ఏప్రిల్ 02,

ఆత్మకూరు మండల వ్యాప్తంగా గురువారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభలు ఏర్పాటు చేశారు ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆత్మకూరు గ్రామసభకు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అధ్యక్షతన ఆర్డీవో డాక్టర్ కే. నారాయణ, ఎంపీడీవో ఎం .శ్రీనివాసరెడ్డి తో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి అదనపు కలెక్టర్ ఎన్. రవి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు గడపగడపకు చేరే విధంగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణలో ప్రభుత్వ స్కూల్లో పిల్లలకు తొలిముద్ద అంటే ఉదయం బ్రేక్ ఫాస్ట్ టిఫిన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహాలక్షి ్మ పథకం గృహ జ్యోతి పథకం , రైతు భరోసా పథకం, కళ్యాణ్ లక్షి ్మ ,షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ పథకాల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఇంటింటా ఇందిరమ్మ ఇన్సూరెన్స్ పథకం గురించి తెలియజేశారు ఇంటిపెద్ద మరణిస్తే 5 లక్షల రూపాయల ఉచిత బీమా కల్పిస్తున్నట్లు వివరించారు. వ్యవసాయంలో సేంద్రియ ఎరువులను పురుగుమందులు ఉపయోగించాలన్నారు. పంట మార్పిడి పాటించాలన్నారు. సేంద్రియ వ్యవసాయం గురించి వివరించారు. ఆయిల్ ఫామ్ తోటలు పెంచుకోవాలని దానికి కోతుల బెడద లేదని ఆయిల్ ఫామ్ వల్ల పొందే లాభాల గురించి తెలియజేశారు. పరకాల ఆర్డిఓ డాక్టర్ కే. నారాయణ మాట్లాడుతూ కల్యాణ లక్షి ్మ షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు వేగవంతంగా ఇస్తామని రైతు భరోసా అప్లికేషన్ ఎలా చేయాలో అని వివరించారు. ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు మాట్లాడుతూ గ్రామం పెద్ద గ్రామం ఐనందున ఇంద్రమ్మ ఇండ్లు ఎక్కువగా ఇవ్వాలని గృహలక్షి ్మ పథకం లబ్ధిదారులకు కూడా ఇందిరమ్మ పథకం వర్తింపజేయాలని ప్రాధాన్యత క్రమంలో అందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీడీవో ఎం. శ్రీనివాస్ రెడ్డి. ఆత్మకూరు ఉపసర్పంచ్ భాష బోయిన పైడి ,ఆత్మకూరు వార్డు సభ్యులు ,పంచాయతీ కార్యదర్శి ఎం .శ్వేత. తలుగుల సందీప్, రేవూరి జయపాల్ రెడ్డి, ఏఎన్ఎం సిహెచ్ .సునీత, ఆశాలు ,గ్రామపంచాయతీ సిబ్బంది ,ఎక్సైజ్ అధికారులు, మహిళా సంఘం వివోఏలు, విద్యుత్ ఉద్యోగులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా పట్టభద్రుల కార్యక్రమం వేడుకలు

ముఖ్య అతిథిగా డిజిఎం రిజ్వనాఇమ్రాన్

ఏప్రిల్ 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:హనుమకొండ నక్కలగుట్ట లో ఉన్న కార్పొరేట్కు సంస్థకు చెందిన నారాయణ స్కూల్ లొ ఘనంగా పట్టభద్రుల దినోత్సవ వేడుకలు జరిపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. అలేఖ్య ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నారాయణ విద్య సంస్థల వరంగల్ జోన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వనాఇమ్రాన్ హాజరుయారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మొదటగా ప్రాథమిక విద్య నుండి హైస్కూల్ విద్య కు ప్రమోట్ అయినా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల చదువుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మనో వికాసాన్ని, ఉల్లాసాన్ని పొందుతరనారు, సృజనత్మ పెరుగుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కృషి తల్లిదండ్రులకు తెలిసిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలొ ప్రిన్సిపల్ వి. అలేఖ్య, వైస్ప్రిన్సిపల్ అనూష, ఈ కిడ్జ్ వైస్ ప్రిన్సిపల్ కరుణ శ్రీ, కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యామల, శిరీష, సాఫ్ట్ స్కిల్స్ సిగ్మెంట్ లాక్పతి, సాయి చరణ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెనూను పగడ్బందీగా అమలు చేయాలి

త్రిపురారం,ఏప్రిల్ 2. ప్రభాతవార్త:.

సంక్షేమ వసతి గృహాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వ నిర్దేశించిన మె నూ ప్రకారం అల్పాహారం భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి వి.లీల అన్నారు. గురువారం మండలంలోని కంప సాగర్ ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి వంట గదిలో పరిసరాలను, వంటగది మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ అమలులో ఎలాంటి రాజీలేదని అమలు చేయకుంటే ఉపేక్షి ంచేది లేదన్నారు. పరిశుభ్రమైన వాతావరణంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని నాల ప్రిన్సిపల్ మల్లికంటి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రత్యేక అధికారి విజయలక్షి ్మ తదితరులున్నారు.

ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి ఎస్పీ శబరిస్..

కేసముద్రం ఏప్రిల్ 2 ప్రభాతవార్త.....

వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని మహబూబాబాద్ ఎస్పీ శబరీష్ అన్నారు. మండలంలోని వెంకటగిరి గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు కల్పిస్తూ బైక్ ర్యాలీ

నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అలాగే ప్రతి గ్రామంలో వాహనాలు నడిపే వాహనదారులకు తప్పనిసరిగా హెల్మెట్ ఉండేలా చూడాలని సర్పంచులు ఈ బాధ్యత తీసుకోవాలని అన్నారు అలాగే గంజాయి.మత్తు పానీయాలు. వినియోగించవద్దని యువత చెడుదారుల్లో వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని ప్రతి ఊరిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. డి.ఎస్.పి తిరుపతి సిఐ సత్యనారాయణ ఎస్ఐ క్రాంతి కిరణ్ నరేష్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు

హనుమాన్ స్వాముల బైక్ ర్యాలీ

గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

హనుమాన్ జయంతిని పురస్కరించుకొనివిశ్వహిందూ పరిషత్,

భజరంగదళ్ గూడూరు ప్రఖండ ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములు గురువారం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయం నుండి భజరంగ్ దళ్ జిల్లా కార్యదర్శి మెరుగు నరేష్, ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవహ పింగిలి శ్రీనివాస్ లు కాషాయ ధ్వజాన్ని ఊపి ప్రారంభించారు. హనుమాన్ స్వాములు జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా తమ బైక్ ర్యాలీని కొనసాగించారు. ఈ ర్యాలీలో బీరం శ్రీపాల్ రెడ్డి, మెరుగు మల్లయ్య, పర్వతోజు నరేష్ శాస్త్రి, వాంకుడోత్ రమేష్, నాగేళ్లి వంశీకృష్ణ, సంపత్, శేఖర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి

ఇనుగుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామానికి చెందిన యువకుడు పొన్నం సుధాకర్ (37) గురువారం నాడు గండెపోటుతో మరణించారు. ప్రైవేట్ గా ఉపాధి చేసుకుంటూ జీవనం సాగించే ఆ కుటుంబంలో యజమాని మృతితో తీవ్ర విషాదం నెలకొంది. వివరాల్లోకి వెళితే పొన్నం సుధాకర్ గత రెండు, మూడు రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారు. గురువారం ఇంటివద్దే నిద్రపోతున్న అతనికి నిద్రలోనే గండెపోటు రావడంతో అలాగే మంచంలో పడి ఉన్న విషయాన్ని వారి కుటుంబ సభ్యులు చూసి లేపడానికి ప్రయత్నం చేయగా ఎంతకీ లేవకపోయే సరికి స్తానిక వైద్యులను పిలిచి పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య ఉమ, తల్లి మదనమ్మ, కుమారుడు ఉన్నారు. తండ్రి లేని ఆ కుటుంబానికి పెద్ద దిక్కులా ఉన్న కొడుకు కూడా జీవం వదిలే సరికి కుటుంబమంతా కన్నీరు మున్నీరవుతున్నారు. ప్రభుత్వం మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రతి కార్యకర్త కు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది

హుజూర్ నగర్ రూరల్, ఏప్రిల్ 02 , ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టమొచ్చినా పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జీ ఒంటెద్దు నర్సింహా రెడ్డి అన్నారు . మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామానికి చెందిన మండల నాయకుడు మాడుగుల పరుశురామ్ సతీమణి మాడుగుల కుసుమ ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించారు . విషయం తెలుసున్న ఒంటెద్దు నరసింహారెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు . కుసుమ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు .

అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యం

ఇనుగుర్తి గ్రామ సభలో కలెక్టర్ స్నేహ శబరీష్

ఇనుగుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

గ్రామాభివృద్ధి జరగాలంటే అన్ని శాఖలు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. వివరాల్లోకి వెళితే.. ఇనుగుర్తి మండల కేంద్రం రైతు వేదికలో ఏర్పాటు చేసిన గ్రామసభకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరీష్ హాజరయ్యారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రతి సమస్య పరిష్కారానికి బలమైన వేదిక గ్రామసభ అని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధం, విద్య, వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని, అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు. గ్రామ సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలన్నారు. వాణిజ్య పంటల వైపు రైతులను ఆకర్షించాలని, ఆయిల్ ఫామ్, సాగు లాభదాయకంగా ఉందన్నారు, అంతర్ పంటల ద్వారా రైతులకు అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. నానో యూరియా పై ప్రత్యేక దృష్టి పెట్టి క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ మాట్లాడుతూ.. నూతన మంజలమైన ఇనుగుర్తికి సమీకృత కార్యాలయాల భవానాలు మంజూరు చేయాలని, ఇతర శాఖలలో పలు అభివృద్ధి పనులు జరిగేలా నిధుల మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. గ్రామాభివృద్ధికి అందరి సలహాలు, సూచనలను పార్టీలకతీతంగా తీసుకుంటామని, ఇనుగుర్తి గ్రామాన్ని ప్రగతి పథంలో నజిపించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని, గ్రామ ప్రజల మద్దతు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారథి, ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంఈవో రూపారాణి, పంచాయితీ కార్యదర్శి లక్ష్మీ కాంత్, దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, ఉపసర్పంచ్ సత్తూరి యాదగిరి, మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, గ్రామ నాయకులు చిన్నాల కట్టయ్య, దీకొండ వెంకన్న, బొబ్బిలి మహేందర్ రెడ్డి, పింగిళి శ్రీనివాస్, బేతమల్ల చంద్రయ్య, తమ్మడపల్లి యాదగిరి, వేముల శ్రీనివాస్, దుంపల సందీప్, ఎం.డీ రహీం, గాడుదుల రాజన్న, గోపందాస్ కృష్ణ, నద్దునూరి ప్రశాంత్, గంజి రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు, మండల ప్రత్యేక అధికారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేగం కన్నా ప్రాణం మిన్న..

హెల్మెట్ ధారణే జీవితానికి ర నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:

ఎస్సై కరుణాకర్

ఇనుగుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా పోలీసు శాఖ విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది. "వేగం కన్నా ప్రాణం ముఖ్యం.. మీరు ఇంటి నుంచి ఎంత సురక్షితంగా బయటకు వెళ్తారో, అంతే భద్రంగా తిరిగి మీ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే మా ప్రధాన లక్ష్యం" అని ఎస్సై కరుణాకర్ వాహనదారులకు పిలుపునిచ్చారు. గురువారం చిన్ననాగారం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు బైక్ ర్యాలీ నిర్వహించారు. యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున ఈ ర్యాలీలో పాల్గొని నినాదాలు చేశారు. సాధారణంగా అవగాహన సదస్సులు వినడానికే పరిమితం అవుతుంటారు. కానీ, ఎస్సై కరుణాకర్ చెప్పిన మాటలు ఓ గీత కార్మికుడిలో తక్షణ మార్పును తీసుకువచ్చాయి. ఎస్సై మాటలకు తీవ్రంగా ప్రభావితమైన మేడగోని శ్రీను అనే గీత కార్మికుడు.. ప్రమాదాల బారిన పడకుండా తన వృత్తిని సురక్షితంగా చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వెంటనే హెల్మెట్ ధరించి తాటి చెట్టు ఎక్కడానికి వెళ్లాడు. ఈ దృశ్యం అక్కడున్న వారందరినీ విశేషంగా ఆకట్టుకుంది. శ్రీను తీసుకున్న నిర్ణయం పట్ల పోలీసులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. భద్రత పట్ల అతను చూపిన శ్రద్ధ అందరికీ ఆదర్శంగా నిలిచిందని పలువురు ప్రశంసించారు.

అనంతరం ఎస్సై కరుణాకర్ మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని, అలాగే కారులో ప్రయాణించే వారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. క్షణికావేశంలో చేసే వేగం ప్రాణాల మీదకు తెస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనల అతిక్రమణపై ఇకనుంచి మరింత కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు. రోడ్డు భద్రతతో పాటు గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎస్సై గుర్తుచేశారు. యువతను నిర్వీర్యం చేస్తున్న గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల సరఫరా లేదా వినియోగం గురించి ఎలాంటి సమాచారం ఉన్నా.. వెంటనే పోలీసులకు అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెడుపాక సుజాత యాకయ్య, ఉప సర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, కాంగ్రెస్ జిల్లా నేత బైరు అశోక్ గౌడ్, స్థానిక నాయకులు బైరు శ్రీనివాస్, వోడపెల్లి సందీప్, వార్డు సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

రేషన్ షాపులలో అధికారుల ఆకస్మిక తనిఖీలు

మాయమైన 19.76 క్వింటాళ్ల రేషన్ బియ్యం!

తహసీల్దార్ ఆదేశాలతో రేషన్ షాపుల సీజ్

ఇనుగుర్తి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. మండలంలోని చిన్న ముప్పారం, ఇనుగుర్తి కేంద్రాల్లోని రేషన్ షాపులపై గురువారం సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మండల తహసీల్దార్ సుంకరి శ్రీనివాసులు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ దాడుల్లో పలు అక్రమాలు వెలుగుచూశాయి. చిన్న ముప్పారం గ్రామంలోని 3114004 నంబరు గల రేషన్ షాపును అధికారులు తనిఖీ చేయగా నిల్వల్లో భారీ వ్యత్యాసం బయటపడింది. రికార్డుల ప్రకారం షాపులో 58.26 క్వింటాళ్ల బియ్యం ఉండాల్సి ఉండగా, భౌతికంగా కేవలం 38.50 క్వింటాళ్ల బియ్యం మాత్రమే నిల్వ ఉన్నాయి. ఏకంగా 19.76 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉండటంతో అధికారులు విస్మయం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బియ్యాన్ని పక్కదారి పట్టించిన సదరు షాపు ఇన్చార్జి డీలర్ గబ్బెట సురేష్ పై కేసు నమోదు చేసినట్లు జిల్లా సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ (డీటీ) సత్యనారాయణ తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం ఉన్నతాధికారులకు సమగ్ర నివేదికను పంపినట్లు ఆయన వెల్లడించారు. ఇదిలా ఉండగా.. ఇనుగుర్తి మండల కేంద్రంలో డీలర్ గబ్బెట సురేష్ నిర్వహిస్తున్న మరో రెండు రేషన్ షాపుల (నంబర్లు: 3107018 మరియు 3107022) నిర్వహణలోనూ అవకతవకలు జరుగుతున్నట్లు గత కొంతకాలంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో స్పందించిన సివిల్ సప్లై అధికారులు ఆ షాపుల్లోనూ సోదాలు నిర్వహించారు. స్టాక్ రిజిస్టర్లను, ఆన్లైన్ ఈపోస్ యంత్రాలలోని స్టాక్ వివరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం ఆ రెండు రేషన్ షాపులకు అధికారులు సీల్ వేశారు. ఈ ఆకస్మిక తనిఖీలలో సివిల్ సప్లై డీటీ సత్యనారాయణతో పాటు రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్.కె. బషీర్, జీపీఓ యాకయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్..

తొర్రూరు ఏప్రిల్ 02 ప్రభాతవార్త

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని తొర్రూరు మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ అన్నారు.గురువారం ప్రజాపాలన పట్టణ ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలో 16 వార్డులలో వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభ కార్యక్రమాన్ని కమిషనర్ శ్యాంసుందర్ ఏర్పాటు చేశారు. ముందస్తుగా తెలంగాణ రాష్ట్ర గేయాన్ని ఆలపించారు.సీఎం రేవంత్ రెడ్డి

సందేశం చదివి ప్రతి ఒక్కరికి వివరించారు.తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో చైర్మన్, తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రవేశపెట్టి నటువంటి రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రజల వద్ద నుండి వివిధ ప్రభుత్వ పథకాలకు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సహకారంతో మున్సిపల్ ను అభివృద్ధి చేస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా సభలు వేదిక కావాలని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ సేవల విస్తరణ, రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, మహిళా సాధికారత వంటి పథకాలను ప్రభు త్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా మున్సిపల్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్లు, వార్డుల స్పెషల్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్.పి లు, వైద్య సిబ్బంది, అంగన్ వాడి టీచర్స్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

కౌసల్యాదేవిపల్లి సర్పంచ్ ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి

నర్సింహులపేట,ఏప్రిల్02 ప్రభాతవార్త:

యువత క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కౌసల్యదేవుపల్లి గ్రామ సర్పంచ్ ఎడ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మండలంలోని కౌసల్యదేవపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ రెండవ వార్డు సభ్యులు ఏర్పుల కళ్యాణి హరీష్ దంపతులు సర్పంచ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్టులను బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో క్రీడా పోటీలు మానసిక ఒత్తిడి తగ్గించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి చురుకైన జీవన శైలికి తోడ్పడు పడతాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొప్పుల శ్రీనివాసరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల పెద్ద శ్రీనివాస్ రెడ్డి,మాజీ వార్డు మెంబర్ ఏర్పుల రాజు,బత్తిని శ్రీను,దుబాషి వెంకన్న,అక్కినపల్లి వెంకన్న ఉన్నారు.

ఇక నుంచి ఇసుక ఆన్ లైన్ లోనే తహశీల్దార్ రమేష్ కుమార్

నర్సింహులపేట,ఏప్రిల్02 ప్రభాతవార్త:

అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేస్తూ ప్రభుత్వం ఇక నుంచి ఇసుక రవాణా కోసం ఆన్ లైన్ లోనే అనుమతి పొందాలని నర్సింహులపేట తహశీల్దార్ రమేష్ బాబు గురువారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ఈనెల మొదటి తేదీ నుంచి ఇసుక రవాణా కోసం మన ఇసుక వాహనం అనే పథకం ద్వారా ఆన్ లైన్ లో

నమోదు చేసుకోవాలని ఇందిరమ్మ లబ్ధిదారులకు రూ.612 ఇతర ఇళ్లకు రూ.1173 ప్రభుత్వ పనులకు రూ.1173 లను ఆసక్తి ఉన్నవారు చెల్లించి ఆన్లైన్ లేదా మొబైల్ యాప్ ద్వారా డబ్బులను చెల్లించి నమోదు చేసుకోవాలని సూచించారు.అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

అంగరంగ వైభవంగా నాగేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం...

తొర్రూరు ఏప్రిల్ 02 ప్రభాతవార్త

డివిజన్ కేంద్రంలోని పంచముఖ నాగేంద్ర స్వామి ఆలయ 20 వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం నాగేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు ఆలయ అర్చకులు ఓలేటి గీతా చార్యులు, యాదగిరి ఆచార్యులు, నరసింహమూర్తి శర్మ, ఆధ్వర్యంలో

ఉదయం పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. పంచ సూక్త పఠనంతో గో క్షి రాభిషేకం, పంచామృత అభిషేకం, అష్టోత్తర పూజ, మహా నివేదన, మంత్రపుష్పం కార్యక్రమాలను శాస్త్రీయంగా నిర్వహించారు. స్వామి వారిని నూతన వస్త్రాలతో పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం నిర్వహించిన అశ్వత్థ నారాయణ కళ్యాణోత్సవంలో స్వామివారికి యజ్ఞోపవీత ధారణ, మధుపర్కం మహా సంకల్పం మాంగల్య ధారణ మొదలగు కార్యక్రమాలను లోక కళ్యాణార్థం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో రాహుల్ హరిత దంపతులు స్వామివారికి నూతన వస్త్రా లను మాంగల్యాన్ని సమర్పించారు ఈ కళ్యాణోత్సవంలో మునిసిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్ కౌన్సిలర్ చకిలేలా అలివేణి .ఆలయ కమిటీ చైర్మన్ గోపారపు నాగేశ్వరరావు సభ్యులు కల్లూరి నాగేంద్ర చారి,నాగ శివప్రసాద్ నాగరాజు చకిలేలా మణిరాజ్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

హెల్మెంట్ పెట్టుకుంటే.. ఇంటి పన్ను సగమే

నర్సింహులపేట,ఏప్రిల్02 ప్రభాతవార్త:

ప్రతి ద్విచక్ర వాహనదారుడు తల రక్షణ కవచం ధరించి ప్రయాణం చేస్తే ఇంటి పన్ను కట్టే మొత్తంలో సగమే కట్టవచ్చునని జయపురం గ్రామ ఉపసర్పంచ్ చుక్క వేణు అన్నారు. గురువారం మండలంలోని జయపురం గ్రామంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు నర్సింహులపేట ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో గ్రామంలోకి వచ్చే ప్రతి ద్విచక్ర వాహన దారుడు హెల్మెట్ ధరించి గ్రామంలోకి ప్రవేశించాలని కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.వాహన ప్రమాదాలు,హెల్మెట్ ధరించడంతో ప్రయోజనాలు ఇతర అంశాలను వివరించారు.దీంతో స్ఫూర్తి పొందిన పంచాయతీ పాలకవర్గం గ్రామంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు ఇంటి పన్నులో సగమే కట్టవచ్చునని తీర్మానించారు.దీంతో గ్రామ ప్రజల హర్షం వ్యక్తం చేస్తూ కట్టే మొత్తంలో సగం ఇంటి పన్నుకు పోగా హెల్మెట్ ను కొనుగోలు చేసుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుధాకర్ నాయక్, గ్రామ పెద్దలు నెలకుర్తి అశోక్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి మద్ది వినోద్,జిపిఓ బిక్షపతి,ఆరోగ్య ఉప కేంద్ర వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కమిషన్ల మీద ఉన్న దృష్టి అభివృద్ధి మీద లేదు

ప్రజల కష్టసుఖాల్లో పాలు పంచుకోవాలి

రాజకీయాల్లో పూర్తి బాధ్యత అధికారులదే ఉండాలి

అప్పులు తీరుస్తూ.. పథకాలు ఇస్తున్నాం

డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్

నర్సింహులపేట,ఏప్రిల్ 02 ప్రభాతవార్త:

మండల అధికారులకు కమిషన్ల మీద ఉన్న దృష్టి అభివృద్ధి మీద లేదని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ మండల అధికారులపై తీవ్రంగా మండిపడుతూ అసంతృప్తి వ్యక్తం చేశారు.99 రోజుల ప్రజాపాలన లో భాగంగా ప్రభుత్వం అందించిన పథకాలు సంక్షేమ అభివృద్ధి గురించి గ్రామసభలు నిర్వహించి ప్రజలకు వివరించారు.గురువారం మం

డలంలోని పడమటిగూడెం, పెద్దనాగారం గ్రామాల్లో ఆయన పర్యటించారు.పెద్దనాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో మాట్లాడుతూ.. మండలంలోని అధికారులు అవినీతి మీద దృష్టి పెడుతున్నారని.. అభివృద్ధి మీద ధ్యాస లేదని మండిపడుతూ ప్రభుత్వం ఇచ్చిన బిల్లులలో కమిషన్లు అడుగుతుండడం సిగ్గుచేటని భాహాటంగానే విమర్శించి హెచ్చరించారు.మనం అవినీతితో సంపాదించిన డబ్బులు ఎవరి కోసం అని మన పిల్లలను సోమర్లను తయారు చేయడం కోసమే అని సక్రమంగా సంపాదించి మన పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలని కోరారు.పద్ధతి మార్చుకోవాలని రాజకీయాల్లో పూర్తి బాధ్యత అధికారులదే ఉండాలని సూచించారు. ప్రభుత్వం చేసిన ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రమేష్ బాబు,ఎంపీడీవో రాధిక, మండల పంచాయతీ అధికారి కిన్నర యాకయ్య,ప్రత్యేక అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

జనగణన విధులు పారదర్శకంగా కేటాయించాలి : టీ పీ టీ ఎఫ్

కొత్తగూడ ఏప్రిల్ 02 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణన 2027 కార్యక్రమంలో సూపర్వైజర్లు మరియు ఎన్యుమరేటర్లకు సీనియారిటీ ప్రాతిపదికన విధులు కేటాయించాలని అదేవిధంగా జనగణన విధుల కేటాయింపులో గర్భిణీ స్త్రీలు,100!! వైకల్యం ఉన్న ఉపాధ్యాయులను మినహాయించాలని కోరుతూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ రాజు వినతి పత్రాన నేజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లెల సాంబయ్య, కొత్తగూడ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు రమేష్, నర్సింగరావు మండల బాధ్యులు యాదగిరి, శంకర్లాల్ లు పాల్గొన్నారు.

నిషేధిత గడ్డి మందు అమ్మితే చర్యలు

గూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పారాక్వాట్ గడ్డిమందు పై నిషేధం విధించినందున డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ కోరారు. ఈ మేరకు గురువారం మండలంలోని డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేశారు. ఈ నిషేధం గత నెల 31 నుంచి అమలులోకి వచ్చిందని తెలిపారు.పారాక్వాట్ అధిక విషతత్వం కలిగిన రసాయనం కారణంగా రైతులు,వ్యవసాయ కార్మికుల ఆరోగ్య భద్రత దృష్ట్యా ఈ చర్యలు చేపట్టడం జరిగిందని,నిషేధ కాలంలో విక్రయం, నిల్వ, వినియోగం పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు.డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లు ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, రైతులు సురక్షిత ప్రత్యామ్నాయ కలుపు నివారణ పద్ధతులను అనుసరించాలని కోరారు.